

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

**Voice of the leader**

తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముల్పూరి సాయి కళ్యాణి పై తప్పుడు కేసు పెట్టిందే కాక, బెడ్ రూంలోకి చొరబడి ఆమెను ఏదో ఉగ్రవాదిలా అరెస్టు చేసిన విధానం దారుణం. ప్రభుత్వ దుర్మార్గాలను ప్రశ్నించిన మహిళలపై హత్యాయత్నం కేసు పెట్టి ప్రతాపం చూపడం సిగ్గుచేటు!

FIRST MULTIMEDIA E-PAPER IN ANDHRA PRADESH

# ఈ సవాళ్లకు జవాబు ఏది?



**సెల్ఫీ ఛాలెంజ్‌లు, బహిరంగ చర్చ సవాళ్లతో వేడెక్కిన రాజకీయం**

**అన్నింటా దూకుడు ప్రదర్శిస్తున్న టిడిపి శ్రేణులు**

**జవాబు చెప్పలేక ఆత్మరక్షణలో వైసీపీ**

**పోలీసుల సహకారంతో టిడిపి దూకుడును అడ్డుకునే యత్నం**



తెలుగుదేశం పార్టీ నాయకులు విసిరే సవాళ్లు వైసీపీకి వెన్నులో వణుకు పుట్టిస్తున్నాయి. పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ప్రారంభించిన సెల్ఫీ ఛాలెంజ్ లు రాష్ట్రవ్యాప్తంగా కార్యకర్తల్లో నూతనోత్తేజం నింపాయి. పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు నుంచి గ్రామ స్థాయి కార్యకర్త వరకు టిడిపి హయాంలో జరిగిన అభివృద్ధి పనులను చూపుతూ విసురుతున్న సెల్ఫీ ఛాలెంజ్ లు తో అధికార పార్టీ ఉక్కిరిబిక్కిరి అవుతోంది. అదే సమయంలో వివిధ నియోజకవర్గాలలో వైసీపీ నాయకులు చేస్తున్న అవినీతి, అక్రమాల పై ఎమ్మెల్యే లు, నియోజకవర్గ ఇంచార్జి లు దృష్టి సారించారు. వాటిపై చర్చించి నిరూపించేందుకు సిద్ధంగా ఉన్నామని పేర్కొంటూ బహిరంగ చర్చకు రావాలని సవాళ్లు విసరసాగారు. వాటిపై వైసీపీ నాయకులు సరికొత్త నాటకానికి తెరదీసారు. తాముకూడ చర్చకు సిద్ధమని బింకం ప్రదర్శిస్తూ, మరోవైపు పోలీసులను ఉపయోగించి దానిని భగ్నం చేసే ప్రయత్నాలు చేస్తున్నారు. పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్రలో భాగంగా ఉమ్మడి చిత్తూరు, అనంతపురం జిల్లాలలోని పలు నియోజకవర్గాలలో అక్కడి మంత్రులు, ఎమ్మెల్యే ల అవినీతి పై చర్చకు రావలసిందిగా సవాల్ విసిరారు. అదే క్రమంలో బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ

V లో

# పారిశ్రామిక వేత్తలుగా బీసీ యువత

**ప్రోత్సాహం అందిస్తామని నారా లోకేష్ హామీ**

- బీసీలకు శాశ్వత కుల ధృవీకరణ పత్రాలు
- ప్రతి నియోజకవర్గంలో బీసీ భవన్‌ల నిర్మాణం
- దామాషా ప్రకారం ఉపకులాలకు నిధుల కేటాయింపు
- కుమ్మరి కులస్తులకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ
- బీసీ సంఘాల ప్రతినిధులతో ముఖాముఖిలో లోకేష్ హామీ



టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే బీసీ యువకులకు ఉద్యోగాలు తేవడం మాత్రమే కాకుండా బిసి యువత ను పారిశ్రామిక వేత్తలుగా మారుస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ హామీ ఇచ్చారు. యువగళం పాదయాత్రలో భాగంగా సోమవారం శింగనమల నియోజకవర్గం సలకంచెరువు గ్రామంలో బీసీ సామాజికవర్గ ప్రతినిధులతో లోకేష్ ముఖాముఖి నిర్వహించారు. బీసీ సంఘాల ప్రతినిధులు పలు సమస్యలను లోకేష్ దృష్టికి తీసుకువచ్చారు. వాటిపై లోకేష్ సానుకూలంగా స్పందిస్తూ టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే బిసిలకు శాశ్వత కుల ధృవీకరణ పత్రాలు అందజేస్తామని చెప్పారు. బిసిలు ప్రతి ఆరు నెలలకోసారి బిసిలమని రుజువు చేసుకోవడానికి కుల ధృవీకరణ పత్రాలు తీసుకోవాల్సిన దుస్థితి ఉంది.మొబైల్ లో ఒక్క బటన్ నొక్కగానే ప్రభుత్వమే

V లో



# వైసీపీకి విద్యుత్ 'షాక్'

**విద్యుత్ చార్జీల పెంపుపై కదం తొక్కిన టిడిపి శ్రేణులు**

**విద్యుత్ ఉప కేంద్రాల ఎదుట ధర్నాలు**

**అన్ని నియోజకవర్గాల్లో విజయవంతం**

రాష్ట్రంలో ప్రభుత్వం పదే పదే విద్యుత్ ఛార్జీలు పెంచడాన్ని నిరసిస్తూ టీడీపీ రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలను చేపట్టింది. రాష్ట్రంలో ఉన్న నియోజకవర్గ, మండల కేంద్రాలలో ఉన్న 133 కేవీ, 32 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ల టీడీపీ పెద్దఎత్తున నిరసనలు చేపట్టింది. 159 నియోజకవర్గాలలో నిరసన కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా

V లో




# లోకేష్ పలకరింపుతో పులకించిన కష్టజీవులు

**మండుటెండలో గొర్రెల పెంపకం దారులతో ముచ్చటించిన లోకేష్**



మండుటెండలు, ఎడారిని తలపించే రాయలసీమ భూములు. అయినా తప్పని బడుగు జీవుల బతుకు పయనం. కొండ గుట్టల్లో గొర్రెలు మేపుతూ జీవనం. ఈ సమయంలో అనుకోని అతిథిలా వచ్చి, నారా లోకేష్ గొర్రెల పెంపకం దారులను పలకరించారు. సమస్య సుడిగుండం లాంటి మండుటెండలో ఉన్న పెంపకందారులకు లోకేష్ భరోసా చల్లని నీటి చెలమలా కనిపించింది. శింగనమల నియోజక వర్గం, సోడనంపల్లి క్రాస్ వద్ద నుంచి యువనేత నారా లోకేష్

V లో



విద్యుత్ స్థితిగతులపై శ్వేతపత్రం విడుదల చేయాలి: కన్నా 10

యువగళంకు రక్షణ కల్పించండి: డిజిపికి వర్ల రామయ్య లేఖ VI



కల్యాణిని వెంటనే విడుదల చేయాలి: అనిత 10

చైతన్యరథం

# యువనేతకు అడుగడుగునా నీరాజనాలు

**66వరోజు విజయవంతంగా సాగిన యువగళం - శింగనమల నియోజకవర్గంలో ముగిసిన పాదయాత్ర - నేటినుంచి తాడిపత్రి నియోజకవర్గంలో యువగళం**



యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 66వరోజు శింగనమల నియోజకవర్గంలో ఉత్సాహంగా సాగింది. సోడనంపల్లి క్రాస్ లోని విడిది కేంద్రం నుండి సోమవారం పాదయాత్ర ప్రారంభమైంది. సోడనంపల్లి శివార్లలో గొర్రెల పెంపకందారులను కలిసి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పెద్దమట్లగొంది వద్ద యువనేతకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. గ్రామంలో మహిళలు హారతులిచ్చి



నీరాజనాలు పలికారు. సలకంచెరువు గ్రామం ప్రారంభంలో కార్యకర్తలు, నాయకులు స్వాగతం పలికారు. పాదయాత్ర దారిలో ఎస్సీ కాలనీలో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రోడ్లపై పారుతున్నమురుగునీటిని పరిశీలించి, అధికారంలోకి రాగానే డ్రైనేజీ సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం సలకంచెరువు వద్ద జేసీలతో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో వారి సాధకబాధకాలు విన్నారు.



అనంతరం సలకంచెరువు నుంచి పాదయాత్ర కొనసాగించారు. కొరివిపల్లిలో యువనేత స్థానికులతో ముచ్చటించారు. ఉల్లికల్లు గ్రామంలో లోకేష్ కు స్థానికులు స్వాగతం పలికారు. తర్వాత ఉల్లికుంటపల్లిలోని విడిది కేంద్రానికి పాదయాత్ర చేరుకుంది. మంగళవారం ఉదయం పాదయాత్ర తాడిపత్రి నియోజకవర్గంలో ప్రవేశించనుంది.

**యువనేత ఎదుట వ్యక్తమైన సమస్యలు:**

**ఈ ప్రభుత్వంలో కాంట్రాక్టులు చేస్తే ఆత్మహత్యలు చేసుకోవాల్సిందే!**

**-మురళి, కాంట్రాక్టర్, అనంతపురం**

నీరు-చెట్టు పథకం కింద శింగనమల నియోజకవర్గంలో గత ప్రభుత్వంలో రూ.80లక్షలరూపాయల పనులు చేశాను. అనంతపురంలో సిసి రోడ్ల పనులకు సంబంధించి మరో రూ.20లక్షల రావాల్సి ఉంది. నాలుగేళ్లుగా మొత్తం కోటి రూపాయలను ప్రభుత్వం పెండింగ్ పెట్టింది. బిల్లులు అడిగితే రకరకాలు సాకులు చెబుతున్నారు. బిల్లుల కోసం కోర్టుల చుట్టూ తిరగాల్సి



వస్తోంది. ఒకవైపు చేసిన అప్పులకు వడ్డీలు కట్టలేక, బిల్లులురాక నరకయాతన అనుభవిస్తున్నాం. ఈ ప్రభుత్వంలో పనులు చేయాలంటే కాంట్రాక్టర్లు భయపడే పరిస్థితి నెలకొంది. ఒకవేళ ఎవరైనా చిన్న కాంట్రాక్టర్లు పనులుచేసినా ఆత్మహత్యలు చేసుకోవాల్సిందే. టిడిపి ప్రభుత్వం వచ్చాక భరోసా కల్పిస్తేనే మళ్లీ కాంట్రాక్ట్ పనులు చేయగలం.



**ఎమ్మెల్యే వస్తే నిలదీసి తీరుతాం!**

**-ప్రసాద్, దళిత రైతు, తరిమెళ్ల**

నేను తరిమెళ్ల గ్రామానికి చెందిన దళిత రైతును. 3ఎకరాల్లో చీనీ చెట్లు, రెండెకరాల్లో వరిపంట వేశాను. వైసిపి ప్రభుత్వం వచ్చాక ఇప్పటివరకు రూపాయి సాయం అందలేదు. ఎన్నికల సమయంలో ఎమ్మెల్యే పద్మావతి అదిచేస్తాం, ఇదిచేస్తామని ఏవేవో కబుర్లు చెప్పి ఓట్లు వేయించుకొంది. గెలిచాక గత నాలుగేళ్లుగా మా ఊరికి ముఖం చూపించలేదు. అధికారంలోకి వచ్చినప్పటి వారు







దోచుకోవడమే సరిపోయింది. ఊరి బాగోగులు పట్టించుకున్న పాపాన పోలేదు. ఒక్కరూపాయి పని చేయలేదు. ఎమ్మెల్యే ఊళ్లోకి వస్తే నిలదీసి తీరుతాం. ఎవరు అడ్డుపడినా వదిలిపెట్టేది లేదు. దేనికైనా సిద్ధంగా ఉన్నాం.

**రూ.2లక్షల నష్టం వస్తే 2వేలు ఇచ్చారు!**

**-బయ్యన్న, రైతు, సలకంచెరువు**

నేను 6ఎకరాల్లో శనగపంట వేస్తున్నాను. మూడేళ్లుగా వరుస నష్టాలు చవిచూస్తున్నాను. గత ఏడాది భారీవర్షాల



కారణంగా పంట పాడైపోయి 2లక్షల రూపాయల నష్టం వస్తే రూ.2వేల పరిహారం ఇచ్చారు. 2వేలు ఏమూలలకు వస్తాయి? వ్యవసాయంపై అవగాహనలేని గుడ్డి ప్రభుత్వం అధికారంలో ఉంది. పొలం ఖాళీగా పెడితే ఊళ్లోవాళ్లు ఎగతాళి చేస్తారని పరువు కోసం వ్యవసాయం చేస్తున్నాం. నిన్న బజారుకు వెళ్లి 30 డ్రిప్ పైపులు తెస్తే రూ.24వేలు అయ్యాయి. ఇంట్లో ఏవైనా మరమ్మతు పనులు చేయాలంటే ట్రాక్టర్ ఇసుక రూ.8వేలు పెట్టి కొనాల్సి వస్తోంది. ఎలా బతకాలో కూడా అర్థం కావడం లేదు.





చైతన్యరథం

# "యువనేత నారా లోకేష్‌ను కలిసిన చాగల్లు రిజర్వాయర్ బాధితులు"

వైసీపీ ప్రభుత్వం మోసంతో ముగ్గురు ఆత్మహత్య చేసుకున్నారని ఆవేదన - అధికారంలోకి వచ్చిన సంవత్సరంలోపే న్యాయం చేస్తామని లోకేష్ భరోసా







నారా లోకేష్ ని కలిసిన ఉల్లికంటిపల్లి గ్రామస్తులు తాము ఎదుర్కొంటున్న సమస్యలపై వినతిపత్రం అందజేత చాగల్లు రిజర్వాయర్ కారణంగా నిర్వాసితులైన ఉల్లికుంటపల్లి వాసులు యువనేత నారా లోకేష్ ను కలిసి సమస్యలను విన్నవించారు. చాగల్లు రిజర్వాయర్ ను 1.5టీఎంసీ కెపాసిటీతో నిర్మించారు. ఉల్లికంటిపల్లి గ్రామం 1టీఎంసీ వస్తే మునిగిపోతోంది. 2017లో రిజర్వాయర్ బ్యాక్ వాటర్ వచ్చి ఉల్లికుంటపల్లి గ్రామం మునిగిపోవడంతో ఆ గ్రామాన్ని ఖాళీ చేయించి వారికి పునరావాసం కల్పిస్తామని టీడీపీ పాలనలో హామీ ఇచ్చారు. అప్పట్లో పునరావాస కాలనీ ఏర్పాటుచేసి 159 కుటుంబాలకు ఇళ్లస్థలాలు ఇచ్చారు. కాలనీలో రోడ్లు, డ్రైనేజి, విద్యుత్ సౌకర్యం కల్పించారు. పరిహారం మొత్తం పూర్తిస్థాయిలో ఇచ్చేలోపు ప్రభుత్వం మారిపోయింది. 2019ఎన్నికల సమయంలో ప్రస్తుత ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి ఉల్లికంటిపల్లి గ్రామస్తులకు అధికారంలోకి వచ్చిన నెలలోపు పరిహారం ఇప్పిస్తామని చెప్పారు. నాలుగేళ్లు గడిచినా ఒక్కసారి కూడా బాధితుల మొఖం చూడలేదు. దీంతో మొత్తం 159 కుటుంబాలు పరిహారం పూర్తిస్థాయిలో అందక ఆర్థిక ఇబ్బందులతో నలిగిపోతున్నారు. టీడీపీ పాలనలో ఇళ్ల స్థలాలు ఇచ్చారు. ఇళ్లు నిర్మించుకునేందుకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీలో భాగంగా మొత్తం రూ.10.5లక్షలు ఇవ్వాల్సి ఉంది. 70కుటుంబాలు అప్పులు చేసి ఇళ్లు కట్టుకున్నారు. కానీ నేడు వడ్డీలు కట్టలేక, అప్పులు తీర్చలేని పరిస్థితుల్లో మానసిక ఒత్తిడికి లోనై ముగ్గురు ఆత్మహత్య చేసుకున్నారు. చనిపోయిన కుటుంబాలను అధికారపార్టీ నుండి కనీసం ఒక్కరు కూడా పరామర్శించడానికి



వెళ్లలేదు. ఒక్క రూపాయి కూడా పరిహారం ఇవ్వలేదు. ఇళ్లు నిర్మించుకున్న వారు అప్పుల్లో కూరుకుపోయారు. ఇళ్లు కట్టుకోలేని వాళ్లు జీవనోపాధి కోసం వేరే గ్రామాలకు వలసలు వెళ్లిపోయారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక మా ప్రాంతంలో ఒక్క అభివృద్ధి కార్యక్రమం లేదు. కొన్ని కుటుంబాలకు స్థలాలు ఇవ్వాల్సి ఉంది. స్థలం సరిపోక ఇవ్వలేదు.159కుటుంబాలు నివసించే ప్రాంతంలో పాఠశాల లేదు. పక్కగ్రామం సింగనకుంటపల్లి గ్రామానికి 3కిలోమీటర్లు కాలినడకన పిల్లలు వెళ్లాల్సివస్తోంది. ప్రస్తుతం మాకు ప్రధానంగా ఆర్ అండ్ ఆర్, పునరావాసం, సిమెంట్ రోడ్లు, శ్మశానం, పాఠశాల కావాలి. మా ఇళ్లు ఖాళీ చేయించే నాటికి 18ఏళ్లు నిండిన వారందరికీ ప్లాట్లు ఇస్తామని హామీ ఇచ్చారు. నేటికీ ఈ హామీ నెరవేరలేదు.







యువనేత నారా లోకేష్ స్పందిస్తూ..

ఉల్లికంటిపల్లి గ్రామాన్ని ఆదుకునే బాధ్యతను తెలుగుదేశంపార్టీ పూర్తిగా తీసుకుంటుంది. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉండగా మేం ఇచ్చిన ప్రతి హామీని తూచా తప్పకుండా మేం అధికారంలోకి వచ్చిన సంవత్సరంలోపే అమలు చేస్తాం. ఉల్లికంటిపల్లి చాగల్లు రిజర్వాయర్ పునరావాస కాలనీ ప్రజలకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి ప్రకారం రావాల్సిన పరిహారం చెల్లిస్తాం. మౌలిక సదుపాయాలు కల్పిస్తాం. సిమెంట్ రోడ్లు, శ్మశానవాటికకు స్థలం, పాఠశాలకు కావాల్సిన అన్ని ఏర్పాట్లు యుద్ధప్రాతిపదికన ఏర్పాటు చేస్తాం. గత ప్రభుత్వంలో నిర్వాసిత కుటుంబాలకు ఇళ్ల స్థలాలు ఇచ్చిన సమయంలో స్థలం సరిపోక ఎవరికైనా ఇళ్ల స్థలాలు ఇవ్వకుండా ఉంటే వారిని గుర్తించి, వారి వివరాలు తీసుకుని వారికి కూడా న్యాయం చేస్తాం. ఆత్మహత్య చేసుకున్న కుటుంబాలకు తెలుగుదేశంపార్టీ అండగా నిలుస్తుంది.



చైతన్యరథం

# శింగనమలలో విజయవంతంగా సాగుతున్న పాదయాత్ర






(III తరువాయి)

దిగుబడి బాగా వచ్చినా రేటు లేదు. రూ.40 ఉండాల్సిన కేజీ ధర..రూ.20లకు పడిపోయింది. కూలీ ఒక్కొక్కరికి రూ.250 ఇవ్వాలి. నకిలీ విత్తనాలను అరికట్టి..నాణ్యమైన విత్తనాలు మార్కెట్లోకి తేవాలి. నకిలీ విత్తనాలతో గతంలో నష్టపోయా. బెండకు మార్కెట్ సదుపాయం కల్పిస్తే మేలు జరుగుతుంది.

**నా క్వారీలు అక్రమంగా లాక్కున్నారు**

**-టీవీఎస్ అప్పారావు, దేవగిరి,రాయదుర్గం నియోజకవర్గం.**

నాకు ఆరు హెక్టర్లలో రాళ్ల క్వారీలు ఉన్నాయి. నా క్వారీలపై ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి రూ.40 కోట్లు ఫైన్లు వేయించారు. నా క్వారీలను ఎమ్మెల్యే లాక్కుని నాలుగేళ్లుగా ఆయనే నిర్వహించుకుంటున్నారు. ఈ నాలుగేళ్లలో సుమారు రూ.7 కోట్ల దాకా అక్రమంగా



సంపాదించుకున్నారు. నా క్వారీల కోసం న్యాయ పోరాటం చేస్తున్నాం.. కోర్టులో ఉన్నా క్వారీలు తవ్వుతున్నారు.

**జగన్ అసమర్థ పాలనతో రాష్ట్రం 30 ఏళ్లు వెనక్కి**

**కలసికట్టుగా ఏపీని అభివృద్ధి చేసుకుందాం**

**- టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్**

**-వర్కింగ్ ప్రొఫెషనల్స్ తో యువనేత లోకేష్ భేటీ**

ప్రొఫెషనల్స్ సత్తా ఏంటో ఇటీవల జరిగిన గ్రాడ్యుయేట్స్



30ఏళ్లు వెనక్కిపోయిందని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. కలసికట్టుగా అందరం ఏపీని అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. యువగళం పాదయాత్రలో భాగంగా అనంతపురంజిల్లా, శింగనమల నియోజకవర్గం, జంబులదిన్నె విడిదికేంద్రంలో ఆదివారం వివిధ రంగాల ప్రొఫెషనల్స్ తో యువనేత నారా లోకేష్ ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ..."దుర్మార్గపు పాలన అంతమే లక్ష్యంగా తీర్పిచ్చారు. ఏపీ విభజన సమయంలో ఆంధ్రప్రదేశ్ ప్రజల్ని కట్టుబట్టల్తో రోడ్డు మీద పడేశారు. కానీ కర్నాటక, తమిళనాడు రాష్ట్రాలకు ధీటుగా ఏపీకి చంద్రబాబు పెట్టుబడులు తెచ్చారు. అభివృద్ధి వికేంద్రీకరణ చేసి చూపించింది చంద్రబాబే. రాయలసీమకు ఆటోమొబైల్, ఎలక్ట్రానిక్స్ సంస్థలు తీసుకొచ్చాం. విశాఖకు ఐటీ కంపెనీలు తెచ్చాం. ఉభయ గోదావరి జిల్లాలో ఆక్వాని ప్రోత్సహించాం. కియా పరిశ్రమ వల్ల అనంతపురం జిల్లా ప్రజల తలసరి ఆదాయం రూ.30వేలకు పెరిగింది. అద్భుతమైన రాజధాని నిర్మాణాన్ని పరుగులుపెట్టించాము. కానీ ఇవేవీ మేం గతంలో ప్రచారం చేసుకోలేదు. జగన్మోహన్ రెడ్డి అమలుకు సాధ్యం కాని హామీలిచ్చి ప్రజల్ని మోసం చేసి అధికారంలోకి వచ్చారు. ఐటీ ఎగుమతుల్లో ఏపీ వెనుకంజలో ఉందని పార్లమెంటు సాక్షిగా రుజువైంది. ఏపీకి పూర్వవైభవాన్ని తెచ్చి రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాల్సి ఉంది. గత పాలనలో రాష్ట్రాభివృద్ధిలో ప్రొఫెషనల్స్ కీలకపాత్ర పోషించారు. రానున్న కాలంలో మీ సహాయ, సహకారాలు అందించండి. రాష్ట్రానికి పెట్టుబడులు తెచ్చేందుకు మీ వంతు కృషిని మీరు చేయాలని కోరుతున్నా. మేం అధికారంలోకి వచ్చాక పరిశ్రమలను ప్రోత్సహిస్తాం. మీరు పనిచేసే రంగాలను మన రాష్ట్రానికి వచ్చేలా మీరు వారిపై ఒత్తిడి తెచ్చి మన రాష్ట్రానికి తీసుకురావాలి. అన్ని రంగాల్లో ఏపీ నంబర్ వన్



కావాలనేదే మా లక్ష్యం. దానికోసం మేం పనిచేస్తాం. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ను ప్రోత్సహించి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడపడమే మా లక్ష్యం. మీరు కూడా సహాయ,సహకారాలు అందించాలని కోరుతున్నా" అని పేర్కొన్నారు.

**ప్రొఫెషనల్స్ వ్యక్తంచేసిన అభిప్రాయాలు:**

**భాస్కర్ :** నేను స్టార్టప్ ప్రారంభించాలనుకుంటున్నాను. మీరు అధికారంలోకి వచ్చాక ప్రోత్సాహం అందించండి.



**మణికంఠ :** అనంతపురంకు ఐటి తీసుకువస్తామని గతంలో హామీ ఇచ్చిన మేరకు అభివృద్ధి చేయండి.

**హిమబిందు, డాక్టర్ :** ఆరోగ్యశ్రీ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లు జారీలో ఆలస్యం జరుగుతోంది. కోవిడ్ సమయంలో డాక్టర్ల సేవలను వినియోగించుకున్నారు. వారికి ప్రోత్సాహకాలు ఇస్తామన్నారు. ఇవ్వకుండా ఇంటికి పంపారు. మమ్మల్ని మీరే ఆదుకోవాలి.

**శ్రీకాంత్, గూగుల్ ఉద్యోగి :** మన రాష్ట్రంలోని కంపెనీలు ఇతర రాష్ట్రాలకు వెళ్లిపోయాయి. మళ్లీ ఆ కంపెనీలు మన రాష్ట్రానికి వస్తే ప్రోత్సహించాలి.

**అరుణ్ వర్ధన్ రెడ్డి, ఇంజినీర్ :** ఏపీలో రీసెర్చ్ అండ్ డెవలప్ మెంట్ సెంటర్లు లేవు. మీరు అధికారంలోకి వచ్చాక వాటిని మీరు తీసుకురావాలి.

**ప్రకాష్, ముంబయి :** నేను ముంబయిలో ఉద్యోగం చేస్తున్నాను. 18గంటలు ప్రయాణం చేసి మీ వద్దకు





వచ్చాను. నాలాంటి వాళ్లు వచ్చే కాలంలో మన ప్రాంతంలోనే ఉద్యోగాలు చేసుకునే అవకాశాలు తేవాలి. మాలాంటి వాళ్లకు మీరు ఇచ్చే భరోసా ఇవ్వాలి.

**రాజేష్, కళ్యాణదుర్గం, బెంగళూరులో ఐటీ ఉద్యోగి :** జగన్మోహన్ రెడ్డి కూల్చివేతలు, బెదిరింపు ధోరణి వల్ల రాష్ట్రం నుండి అనేక పరిశ్రమలు, కంపెనీలు పక్క రాష్ట్రాలకు పారిపోయాయి. వాటిని ఏపీకి తీసుకురండి. ఆ కంపెనీలకు, ప్రస్తుతం ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న రాష్ట్ర యువతకు భరోసా ఇవ్వండి.

**శ్రీధర్ బాబు, ఐటీ ట్రైనర్, గుంతకల్లు :** ఇతర కోర్సులు



చదువుకున్న వాళ్లు సాఫ్ట్ వేర్ రంగం వైపు వెళ్లేందుకు కోచింగ్ తీసుకుంటున్నారు. దీనికి గల కారణం వేరే రంగాల్లో ఉద్యోగాలు లేవు. అందుకే ఇటు వస్తున్నామని చెబుతున్నారు. ఉద్యోగాలకు అవసరమైన కోర్సులు ఇంటర్ నుండే చేర్చాలి.

**భాస్కర్, రిటైర్డ్ ప్రిన్సిపల్ :** మీరు కేజీ టు పీజీ సిలబస్ మారుస్తామని చెబుతున్నారు. ఈ సిలబస్ ను పిల్లలకు బోధించాల్సింది టీచర్లే. టీచర్లకు నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలి. టీచర్లకు సీపీఎస్ రద్దు చేసి, ఓపీఎస్ ను అమలు చేయాలి.







# పారిశ్రామిక వేత్తలుగా బీసీ యువత











(మొదటిపేజి తరువాయి)

మీ ఇంటికి శాశ్వత బిసి కుల ధృవీకరణ పత్రాలు అందజేసే ఏర్పాటు చేస్తామని తెలిపారు. బిసి పిల్లలు ఉన్నత చదువులు చదవకూడదు అనే ఉద్దేశంతో జగన్ అన్ని పథకాలు రద్దు చేశాడని విమర్శించారు. టిడిపి హయాంలో బీసీ స్టడీ సర్కిల్స్, పీజీ ఫీజు రీయింబర్స్మెంట్, విదేశీ విద్య పథకాలు తెచ్చామన్నారు. టిడిపి హయంలోనే బిసి కాలనీలను అభివృద్ధి చేసాం. వైసిపి ప్రభుత్వం బిసి కాలనీలను పట్టించుకోలేదు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే మెరుగైన మౌలిక వసతులు, ప్రతి ఇంటికి తాగునీటి కుళాయి అందిస్తాం. బీసీ భవనాలు కూడా ప్రతి నియోజకవర్గంలో నిర్మిస్తామని లోకేష్ హామీ ఇచ్చారు. సీడ్ కార్పొరేషన్ ద్వారా గాండ్ల కులస్థులకు సబ్సిడీ లో గింజలు అందిస్తాం. గానుగ ఆడుకోవడానికి సహాయం చేస్తామని చెప్పారు. జగన్ పాలనలో రజకులకి తీవ్ర అన్యాయం జరిగిందని విమర్శించారు. టిడిపి హయాంలో దోబి ఘాట్స్ నిర్మించాం, రజకులకి వాషింగ్ మెషిన్, ఐరెన్ బాక్సులు ఇచ్చామని వివరించారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే వాషింగ్ మెషిన్ తో పాటు 500 యూనిట్ల ఉచిత విద్యుత్, ఐరెన్ బాక్సులు, ఐరెన్ చేసుకునే బండ్లు ఇస్తామని చెప్పారు. బోయ లను ఆదుకుంది టిడిపి. వైసిపి పాలనలో బోయలకి అన్యాయం జరిగింది. గతంలోనే మేము తీర్మానం చేసాం. నాలుగేళ్లు పడుకొని జగన్ ఇప్పుడు మళ్లీ తీర్మానం అంటూ కొత్త డ్రామా మొదలు పెట్టారు. మీరు ఏ వృత్తి ఎంచుకున్నా టిడిపి ప్రభుత్వం వచ్చిన వెంటనే సబ్సిడీ రుణాలు అందిస్తాం. స్వయం ఉపాధికి సాయం అందిస్తామని వెల్లడించారు. బీసీ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్వహణను జగన్ ప్రభుత్వం గాలికి వదిలేశారు. అందుకే ప్రతి రోజూ ఫుడ్ పాయిజన్ వార్తలు వింటున్నాం. టిడిపి హయాంలో పౌష్టిక ఆహారం పిల్లలకి అందించాం. మెరుగైన వసతులు కల్పించాం. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే బీసీ సంక్షేమ హాస్టల్స్ లో మెరుగైన వసతులు కల్పిస్తాం అని వివరించారు. వైసిపి పాలనలో మట్టి మాఫియా రెచ్చిపోతుందని లోకేష్ ఆరోపించారు. అనంతపురం కి కియా లాంటి అనేక పెద్ద పరిశ్రమలు తీసుకొచ్చింది టిడిపి. కానీ ప్రజలు పాలిచ్చే ఆవు వద్దని తన్నే దున్నపోతుని తెచ్చుకున్నారని విమర్శించారు. కుమ్మరి కులస్తులను ఆదుకుంటాం. మారుతున్న కాలానికి తగ్గట్టుగా నైపుణ్య అభివృద్ధి కార్యక్రమంపై దృష్టి పెడతాం. మట్టి, బట్టి కోసం భూములు కేటాయిస్తామని చెప్పారు.

**బీసీలకు అన్యాయం**

వైసీపీ ప్రభుత్వం బీసీలకు తీవ్ర అన్యాయం తలపెట్టిందని లోకేష్ విమర్శించారు. టిడిపి హయాంలో బీసీ సంక్షేమానికి కట్టుబడి వున్నదని చెప్పారు. టిడిపి హయాంలో బిసిలను రాజకీయంగా, ఆర్థికంగా ప్రోత్సహించామన్నారు. టిడిపి హయాంలో 34 శాతం ఉన్న రిజర్వేషన్లను జగన్ 10 శాతం తగ్గించి బిసిలు కోలుకోలేని దెబ్బ కొట్టారని పేర్కొన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే దామాషా ప్రకారం ఉపకులాలకు నిధులు, రుణాలు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. పాదయాత్ర లో పాల్గొన్న 16మంది బీసీ సోదరులపై శింగనమల ఎమ్మెల్యే భర్త అక్రమ కేసులు పెట్టించారని ఆరోపించారు. రాష్ట్ర వ్యాప్తంగా 26 వేల మంది బిసిల పై కేసులు పెట్టారన్నారు. అందుకే బిసి రక్షణ చట్టం తీసుకొస్తాం. న్యాయ పోరాటానికి అయ్యే ఖర్చు కూడా ప్రభుత్వమే భరిస్తుందని హామీ ఇచ్చారు.

# లోకేష్ పలకరింపుతో పులకించిన కష్టజీవులు



(మొదటిపేజి తరువాయి)

66వ రోజు పాదయాత్ర ప్రారంభించారు. కొద్ది దూరం వెళ్లాక దారికి దూరంగా కనిపించిన గొర్రెల పెంపకందారుల వద్దకి వెళ్లిన నారా లోకేష్ వాళ్ల జీవన స్థితిగతులు, ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

**మమ్మల్ని ఆదుకోండి...**

సోదనంపల్లికి చెందిన శ్రీను మాట్లాడుతూ లోకేష్ వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. మా తాతకు టీడీపీ ప్రభుత్వం 18గొర్రెలు సబ్సిడీపై ఇచ్చింది.ప్రస్తుతం అవి 100కు పెరిగాయి. నేను చిన్నప్పటి నుండి గొర్రెల పెంపకం వృత్తిలో ఉన్నాను. మా తాత, మా తండ్రి, నేను గొర్రెల పెంపకాన్నే జీవనోపాధిగా చేసుకుని బతుకుతున్నామని చెప్పారు. మాకు టిడిపి ప్రభుత్వంలో గొర్రెలు సబ్సిడీపై ఇచ్చేవారన్నారు. ప్రభుత్వ పశువుల ఆసుపత్రుల్లో గొర్రెలకు ఉచిత వైద్యం అందేది. సమయానికి మందులు అందేవని చెప్పారు. గొర్రెలకు ఇన్సూరెన్స్ కూడా ఇచ్చేవారన్నారు. కానీ నేడు ఇవేవీ మాకు అందడం లేదని చెప్పారు. మాకు సొసైటీలు ఉన్నాయి. వాటిలో ఒక్క పైసా కూడా నిధులు లేవని చెబుతున్నారన్నారు. మీరు అధికారంలోకి వచ్చాక మాకు సబ్సిడీపై గొర్రెలను ఇచ్చి ఆదుకోవాలని, గొర్రెలను మేపేందుకు మాకు భూములు కేటాయించాలని, ఇంటివద్ద గొర్రెలకి ఆహారంగా ఇచ్చే పొట్టును అందించాలని, గొర్రెలకు ఇన్సూరెన్స్ కల్పించాలని, ఉచిత వైద్య సదుపాయం అందుబాటులోకి తీసుకురావాలని, గొర్రెల పెంపకం దారులకు భీమా పథకం అమలు చెయ్యాలని విజ్ఞప్తి చేశారు. వారి సమస్యలపై నారా లోకేష్ స్పందిస్తూ, మీలాంటి కష్టజీవులని కలుసుకుని, మీ సమస్యల్ని తెలుసుకునేందుకే పాదయాత్ర చేస్తున్నట్టు తెలిపారు. గొర్రెల పెంపకందారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు గతంలో నా దృష్టికి వచ్చాయని చెప్పారు. అధికారంలోకి వచ్చిన వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటా మన్నారు. కార్పొరేషన్ల ద్వారా సబ్సిడీపై గొర్రెల యూనిట్లను అందించే ఏర్పాటు చేస్తామని చెప్పారు. సొంతంగా గొర్రెలు కొనుక్కోవాలనుకునే వారికి సబ్సిడీ రుణాలు అందిస్తామన్నారు. వేసవికాలంలో జీవాలకు తాగునీటిని ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. చంద్రన్న బీమా పథకాన్ని గొర్రెల కాపరులకు వర్తింపజేస్తామన్నారు. జగన్ రద్దు చేసిన పథకాలన్నీ టిడిపి అధికారంలోకి వచ్చాక పునరుద్ధరిస్తామని లోకేష్ హామీ ఇచ్చారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

# ఈ సవాళ్లకు జవాబు ఏది?

(మొదటిపేజి తరువాయి)

సంక్షేమం పైనా బహిరంగ చర్చకు ఆహ్వానించినా వైసీపీ నేతలు ఎవరూ అందుకు సాహసించలేదు. పుట్టపర్తి లో పల్లె రఘునాథరెడ్డి, తాడిపత్రి లో జేసీ ప్రభాకరరెడ్డి లు విసిరిన సవాళ్లు ఉద్రిక్తతలకు దారితీసాయి. పోలీసు యంత్రాంగాన్ని ఉపయోగించి వారిని చర్చలకు వెళ్లనీయకుండా అడ్డుకున్నారు. పుట్టపర్తి లో అయితే పోలీసులతో వైసీపీ శ్రేణులు కలిసి పోయి పల్లె రఘునాథరెడ్డి పై దౌర్జన్యానికి పాల్పడ్డాయి. రఘునాథరెడ్డి వాహనాన్ని ధ్వంసం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా పలు నియోజకవర్గాలలో ఇదేవిధమైన సంఘటనలు చోటుచేసుకున్నాయి. తాజాగా పల్నాడు జిల్లా పెదకూరపాడు నియోజకవర్గం అమరావతి లో టిడిపి నాయకులను పోలీసులు అడ్డుకున్నారు. పెదకూరపాడు నియోజకవర్గ టిడిపి ఇంచార్జి కొమ్మాలపాటి శ్రీధర్, అక్కడి ఎమ్మెల్యే అవినీతిని బహిరంగంగా నిరూపిస్తానని సవాల్ విసిరినప్పటి నుంచే పోలీసులు తీవ్ర ఆంక్షలు విధించారు. అమరావతి లోకి ఎవరినీ ప్రవేశించ నీయకుండా జల్లెడ పట్టారు. అయినప్పటికీ కొమ్మాలపాటి వారి కళ్లుగప్పి అమరావతి చేరుకోగలిగారు. అయితే కొమ్మాలపాటి ని పోలీసులు బలవంతంగా అదుపులోకి తీసుకున్నారు. కొమ్మాలపాటి అరెస్ట్ ను టిడిపి శ్రేణులు తీవ్రస్థాయిలో ప్రతిఘటించాయి. మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి పట్ల పోలీసులు అమానుషంగా వ్యవహరించారని కార్యకర్తలు చెబుతున్నారు. కొమ్మాలపాటి చొక్కా సైతం చిరిగిపోయింది. ఒక బస్సులో కొమ్మాలపాటిని తీసుకెళ్లారు. ఈ సందర్భంగా టిడిపి శ్రేణులు ఆ వాహనానికి అడ్డుపడ్డాయి. వారందరినీ పక్కకు నెట్టివేసి కొమ్మాలపాటిని దాదాపు 7 గంటలపాటు వివిధ పోలీస్ స్టేషన్ లకు తిప్పి అనంతరం గుంటూరులోని ఆయన గృహం వద్ద విడిచి వెళ్లారు. ఈ సంఘటన టిడిపి శ్రేణులను దిగ్భ్రమకు గురిచేసింది. ఒకవైపు సెల్ఫీ ఛాలెంజ్ కు, మరోవైపు బహిరంగ చర్చలకు సవాళ్లు నేపథ్యంలో వైసీపీ నాయకులు ఆత్మరక్షణలో పడ్డారు. టిడిపి నాయకులు విసిరే సవాళ్లకు వైసీపీ లో జవాబు చెప్పే వారే లేకుండా పోయారు. దానిని కప్పిపుచ్చుకునేందుకు పోలీసుల సహాయంతో టిడిపి నాయకులపై అధికార పార్టీ నాయకులు దౌర్జన్యానికి పాల్పడుతున్నారు. చేసింది చెప్పుకునేందుకు మచ్చుకి ఒక్కటి కూడా అభివృద్ధి కార్యక్రమం లేకపోవటం, అవినీతి, అక్రమాల విషయంలో సమర్థించుకునే అవకాశం లేకపోవటంతో వైసీపీ నాయకులు సవాళ్ళపై స్పందించలేని దయనీయ స్థితిలో ఉన్నారన్న వాదన వినిపిస్తోంది.

# వైసీపీకి విద్యుత్ 'షాక్'

(మొదటిపేజి తరువాయి)

నేతలు మాట్లాడుతూ జగన్ దోపిడీ వల్లే విద్యుత్ ఛార్జీలు పెరుగుతున్నాయి ఏడు సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలపై రూ.17,093 కోట్ల భారం మోపారు. అప్పులు తెచ్చి వినియోగదారులపై రూ.57,188 కోట్లు భారం మోపినా విద్యుత్ సేవలు పెరగకపోగా కోతలు పెరిగాయి. జెన్ కో, సీజీయస్‌లో యూనిట్ విద్యుత్ రూ.5కే వస్తున్నా యూనిట్‌కు రూ.9 పెట్టి బహిరంగ మార్కెట్‌లో కొనే అవసరం ఏంటి? బహిరంగ కొనుగోళ్లకు రూ.12,200 కోట్లు ఖర్చు చేసి రూ.6 వేల కోట్లు కమీషన్ దండుకున్నారు. మోటార్లకు మీటర్లు పెట్టి రైతుల మెడకు ఉరితాడు బిగిస్తున్నారని అన్నారు.

చైతన్యరథం

# తెలుగుమహిళ నాయకురాలు మూల్పూరు కల్యాణి అరెస్ట్

- గన్నవరం ఘటన నేపథ్యంలో తప్పుడు కేసు నమోదు
- అరెస్ట్ సమయంలో పోలీసుల అనుచిత ప్రవర్తన
- అరెస్ట్ ను ఖండించిన చంద్రబాబు, లోకేష్, అచ్చెన్నాయుడు



తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మూల్పూరి కల్యాణిని సోమవారం పోలీసులు అరెస్ట్ చేశారు. హనుమాన్ జంక్షన్ లోని కల్యాణి గృహంలో ఆమెను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. గన్నవరంలో ఫిబ్రవరి 20న టీడిపి, వైసీపీ మధ్య జరిగిన గొడవలకు సంబంధించి నమోదైన రెండు కేసుల్లో కల్యాణి నిందితురాలిగా వున్నారు.కల్యాణి దాఖలు చేసుకున్న ముందస్తు బెయిల్ పిటీషన్ పై విచారణ కొనసాగుతుంది. అప్పట్నుంచి కల్యాణి అజ్ఞాతంలో వున్నారు. హనుమాన్ జంక్షన్ లోని తన నివాసంలో ఉన్నట్లు సమాచారం రావడంతో సోమవారం తెల్లవారుజామునే పోలీసులు కల్యాణి ఇంటిని ముట్టడించి, అదుపులోకి తీసుకున్నారు. అదుపులోకి తీసుకునే సమయంలో పోలీసులు వ్యవహరించిన తీరుపై కల్యాణి కుటుంబ సభ్యుల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కల్యాణి అరెస్ట్ ను టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు లు ఖండించారు.

# యువగళంకు రక్షణ కల్పించండి

## డీజీపీకి వర్ల రామయ్య లేఖ



నారా లోకేశ్ పాదయాత్ర సజావుగా సాగేటట్లు రక్షణ ఏర్పాట్లు చేయమని డీ.జీ.పీ కి టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య లేఖ రాసారు. 66 రోజులుగా వేలాదిమంది అభిమానులతో సాగుతున్న లోకేశ్ పాదయాత్రను విచ్ఛిన్నం చేయాలని కొన్ని శక్తులు కుట్ర పన్నుతున్నా యని లేఖలో ప్రస్తావించిన వర్ల . అనంత పురం జిల్లాలో ఉవ్వెత్తున సాగుతున్న పాదయాత్ర చూసి కొంతమంది వైసీపీ పెద్దలకు కన్ను కుట్టింది. తన సామ్రాజ్యంలో అడుగుపెడితే పాదయాత్రను భగ్నం చేస్తానని తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి బీరాలు పలుకుతున్నారు. అరాచకం, దౌర్జన్యాలకు పేరుగాంచిన పెద్దిరెడ్డి పాదయాత్రను భగ్నం చేస్తానని బీరాలు పలకటం క్షంతవ్యం కాదు. డీజీపీ వెంటనే తాడిపత్రి ఎమ్మెల్యేపై చట్టపరమైన చర్యలు తీసుకొని నారా లోకేశ్ పాదయాత్రకు ఆటంకాలు లేకుండా తగిన రక్షణ చర్యలు చేయాలని కోరిన వర్ల రామయ్య, తాడిపత్రి డీఎస్పీ చైతన్య ఎట్టిపరిస్థితుల్లోనూ నారా లోకేశ్ పాదయాత్రను తాడిపత్రిలో జరగనివ్వనని ఎమ్మెల్యేకు హామీ ఇవ్వటం పోలీస్ అధికారిగా దుర్మార్గపు చర్య తగని పని . పాదయాత్రకు ఏ ఆటంకం జరిగినా ప్రభుత్వం, ముఖ్యంగా పోలీసు శాఖ పూర్తి బాధ్యత వహించాలని లేఖలో కోరారు.

# వచ్చే ఎన్నికల్లో విజయం టీడీపీదే: కింజరాపు అచ్చెన్నాయుడు

## నియోజకవర్గ పరిశీలకులు కార్యకర్తలు, నేతలతో సమన్వయంతో కలిసికట్టుగా పనిచేయాలి





నియోజకవర్గ పరిశీలకులు కార్యకర్తలు, నేతలతో సమన్వయంతో కలిసికట్టుగా పనిచేసి వచ్చే ఎన్నికల్లో పార్టీ గెలుపుకు పాటుపడాలని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. మంగళగిరిలోని ఎన్టీఆర్ భవన్ టీడీపీ కేంద్ర కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ పరిశీలకుల సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భం గా అచ్చెన్నాయుడు మాట్లాడుతూ... నియోజవకవర్గాల్లో పార్టీని బలోపేతంచేయడంపై నియోజకవర్గ పరిశీలకులు ప్రధానదృష్టిపెట్టాలి. ఇదేంఖర్మ-మనరాష్ట్రానికి కార్యక్రమంతో పాటు ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల నిర్వహణపై, కుటుంబసాధికార సారథుల పని తీరుపై పరిశీలకులు దృష్టిపెట్టాలి.కుటుంబ సాధికార సారథుల పని కేవలం 20శాతం మాత్రమే పూర్తైంది. మిగిలిన 80శాతాన్ని వీలైనంతత్వరగా పూర్తిచేయాలి. 2024 ఎన్నికల్లో విజయంసాధించాలంటే అన్ని నియోజకవర్గాల్లో ఓటర్ వెరిఫికేషన్ ప్రక్రియను వేగవంతంచేయాలి.సార్వత్రిక ఎన్నికలు ఎప్పుడు జరిగినా ఎదుర్కోవడానికి టీడీపీ సర్వసన్నద్ధంగా ఉంది. ఆ సంకేతమే ప్రజల్లోకి బలంగా వెళ్లేలా పరిశీలకులు, రాష్ట్రస్థాయి నేతలు పనిచేయాలి. రాష్ట్రంలో జరుగుతున్న రాక్షసపాలనను అంతమొందించాలంటే పార్టీనేతలు, కార్యకర్తలు సమన్వయంతో. కలిసికట్టుగా పనిచేయాలి. లోకేశ్ యువగళం పాదయాత్రతో ప్రజలకు బాగాదగ్గరయ్యారు. ముఖ్యంగా రైతులు, యువత, విద్యార్థులు, మహిళల సమస్యలపై నిత్యం ప్రజలతో మమేకమవుతున్నారు.యువగళం పాదయాత్రకు ప్రజలనుంచి అనూహ్యస్పందన వస్తోంది. దాన్నికూడా జనంలోకి తీసుకెళ్లేలా నేతలు, కార్యకర్తలు, నియోజకవర్గ పరిశీలకులు సమన్వయంతో పనిచేయాలని అచ్చెన్నాయుడు సూచించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య, నక్కా ఆనందబాబు, మాజీ మంత్రులు బండారు సత్యనారాయణ, కె.ఎస్ జవహర్, ప్రత్తిపాటి పుల్లారావు, పీతల సుజాత, ఎమ్మెల్సీ పర్చూరి అశోక్ బాబు, టీడీపీ సీనియర్ నేత ధూళిపాళ్ల నరేంద్రకుమార్, డా. అప్పల నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# గృహసారధులు, కన్వీనర్ల వ్యవస్థను రద్దు చేయాలి

## వై.వి.బి. రాజేంద్రప్రసాద్ డిమాండ్



ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ సర్పంచులకు సమాంతరంగా పోటీగా పెట్టిన గృహసారధులను, కన్వీనర్లను రద్దు చేయాలని రాజేంద్రప్రసాద్ డిమాండ్ చేశారు.

విజయవాడ బందర్ రోడ్, బాలోత్సవ భవన్లో జరిగిన ఉమ్మడి కృష్ణాజిల్లా సర్పంచుల సదస్సు కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని రాష్ట్రంలోని సర్పంచుల సమస్యలపై ప్రసంగించారు. సర్పంచ్ల డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని, లేకపోతే ఉద్యమాలు ఉధృతం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని వై.వి.బి. రాజేంద్రప్రసాద్, శ్రీమతి వానపల్లి లక్ష్మీ ముత్యాలరావులు హెచ్చరించారు. ఈ సదస్సులో వారు మాట్లాడుతూ గ్రామ పంచా యతీల సర్పంచుల ఆధీనంలోకి గ్రామ సచివాలయాలను వాలంటీర్లను తీసుకురావాలి. గృహసారదులను, సచివాలయ కన్వీనర్ల రాజకీయ పార్టీ వ్యవస్థను రద్దు చేయాలి. ప్రస్తుతం వారు గ్రామపంచాయతీలకు, సర్పంచులకు సమాంతర పోటీ వ్యవస్థగా పనిచేస్తున్నారు. ఇది రాజ్యాంగ విరుద్ధం. 73, 74 వ రాజ్యాంగ సవరణ చట్టంలోని ఆర్టికల్ 243 జి, 11 వ షెడ్యూల్లో గ్రామ పంచాయతీలకు ఇచ్చిన 29 అంశాలు, శాఖల ప్రకారం గ్రామ సచివాలయాలు, సచివాలయ సెక్రటరీలు, గ్రామ వాలంటీర్లు సర్పంచ్ల ఆధీనంలోనే పనిచేయాలి. రాజ్యాంగబద్ధంగా ఎన్నికైన సర్పంచుల కంటే తాత్కాలిక ఉద్యోగులైన వాలంటీర్లకి ఎక్కువ అధికారం ఉండటం, గృహసారథులు, కన్వీనర్ల పేరిట రాజకీయ పార్టీల నాయకులు పెత్తనం చేయడం సిగ్గుచేటన్నారు.

# మైనారిటీలకు తీరని ద్రోహం చేసిన జగన్

## మౌలానా ముస్తాక్ అహ్మద్, సయ్యద్ రఫి

మైనారిటీల దోస్త్ చంద్రబాబునాయుడుఅయితే, మైనారిటీలకు తీరని ద్రోహంచేసి, వారి దృష్టి లో దుష్మన్ గా నిలిచిపోయింది జగన్మోహన్ రెడ్డి అని, అలాంటి వ్యక్తిని వెనకేసుకొస్తూ, టీడీపీని, చంద్రబాబుని వైసీపీలోని కొందరు మైనారిటీలు తప్పుపట్టడం సరైందికాదని, మైనారిటీలతో ఓట్లు వేయించుకొని, వారిని గాలికి "వదిలేసిన వ్యక్తి ముమ్మాటికీ జగనేనని టీడీపీ మైనారిటీ సెల్ అధ్యక్షులు మౌలానా ముస్తాక్ అహ్మద్ స్పష్టంచేశారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో ఆయన టీడీపీ అధికారప్రతినిధి సయ్యద్ రఫీతో కలిసి విలేకరులతో మాట్లాడారు. 4ఏళ్లలో ముస్లిం మైనారిటీల సంక్షేమానికి జగన్ రూపాయి అయినా ఖర్చుచేశాడా? చంద్రబాబు రూ.25కోట్లతో కడపలో హజ్ హౌస్ నిర్మాణం ప్రారంభించి, 95శాతంపూర్తిచేస్తే, డిప్యూటీసీఎంగా ఉన్న అంజాద్ బాషా, జగన్మోహన్ రెడ్డి మిగిలిన5శాతం పూర్తిచేయలేక పోయారు." మైనారిటీలకు ప్రత్యేకంగా సబ్ ప్లాన్ అమలుచేస్తామని, దుల్హన్ పథకం కింద రూ.లక్ష ఇస్తా మని, ఇస్లామిక్ బ్యాంక్ ఏర్పాటుచేస్తామని ఇలా జగన్ మైనారిటీలకు లెక్కలేనన్ని హామీలు ఇచ్చాడు. తానిచ్చినహామీల్లో ఒక్కదాన్నికూడా ముఖ్యమంత్రి అమలుచేయలేదు. టీడీపీ ఇ ఫ్తార్ విందు ఇస్తుంటే, దానిపై పెడార్థాలు తీయడం వైసీపీలోని మైనారిటీనేతలకే చెల్లింది. రాష్ట్రప్రజలు ఇప్పటికే జగన్మోహన్ రెడ్డిని, వైసీపీప్రభుత్వాన్ని ఈసడించుకుంటున్నారు. 4ఏళ్ల పాలనలో జగన్ ఒక్కరూపాయి అయినా మైనారిటీలకోసం ఖర్చుచేశాడా? జగన్ కు కావాల్సింది మైనారిటీలఓట్లు మాత్రమే, మైనారిటీలుకాదు. వారి అభివృద్ధి, సంక్షేమం ఏవీ ఆయన కు అవసరంలేదు. డిప్యూటీ సీఎం అంజాద్ బాషా కడపలో హజ్ హౌస్ నిర్మాణాన్ని ఎందుకు పూర్తిచేయించలేకపోయారు? చంద్రబాబుగారి హయాంలో రూ.25కోట్లుకేటాయించి 95శాతం హజ్ హౌస్ నిర్మాణం పూర్తిచేశారు. మిగిలిన 5శాతం పూర్తిచేయడానికి జగన్మోహన్ రెడ్డికి, అంజాద్ బాషాకు మనసురాలేదు. సీఎం సొంతజిల్లాలో హజ్ హౌస్ నిర్మాణాన్ని పూర్తిచేయలే కపోవడం వైసీపీప్రభుత్వానికి సిగ్గుచేటుకాదా? విజయవాడలో రూ.40కోట్లతో టీడీపీ ప్రభుత్వంలో ప్రారంభమైన హజ్ హౌస్ నిర్మాణాన్నికూడా జగన్ గాలికివదిలేశారు. కర్నూలుజిల్లాలో అబ్దుల్ హక్ యూనివర్శిటీనిర్మాణపనుల్నికూడా జగన్, అతనిప్రభుత్వం విస్మరించింది. అలానే రాష్ట్రవ్యాప్తంగా చంద్రబాబు హయాంలో జరిగిన షాదీఖానాలనిర్మాణం, ఖబరిస్తాన్ లచుట్టూ ప్రహరీ నిర్మాణం, మసీదులకు మరమ్మతులకు నిధుల కేటాయింపు వంటి అనేక మంచిపనుల్ని జగన్ అధికారంలోకి రాగానే నిలిపివేశాడు. రాష్ట్రంలో నిర్మిస్తామ న్న ఉర్దూ అకాడమీని జగన్ ఎక్కడ నిర్మించాడు? ప్రతి పేదకుటుంబం చంద్రబాబుని గుర్తుంచుకుంటుంది. ఆయన ఇచ్చిన రంజాన్ తోఫా వల్లే పేదముస్లింలు సంతోషంగా పండుగచేసుకున్నారు. రంజాన్ తోఫాతో ముస్లింలకు ఉపయోగం లేదని అంజాద్ బాషా అనడం ఇస్లాంను అవమానించడమే. ప్రతిపేద ముస్లింకుటుంబం చంద్రబాబుని గుర్తుంచుకుంటుంది. ఎందుకంటే ఆయన ప్రతి ముస్లింకుటుంబం సంతోషంగా పండుగచేసుకోవాలనే సదుద్దేశంతో రంజాన్ తోఫా ఇచ్చారు. జగన్ ముఖ్యమంత్రి కాగానే దాన్ని ఆపేశాడు. పేదముస్లింలు సంతోషంగా ఉండటం ఇష్టంలేక నే జగన్ ఆపనిచేశాడు. జగన్ చేసిన పనినిసమర్థిస్తూ డిప్యూటీసీఎం అంజాద్ బాషా రంజాన్ తోఫాతో ఎవరికీ ఎలాంటిఉపయోగం లేదంటూ సిగ్గులేకుండా మాట్లాడుతున్నాడు. పేద ముస్లింలను ఆదుకోవాలనే సదుద్దేశంతోనే ఫిత్రా ఇస్తుంటాం. ఇస్లాంలో చెప్పిన ఫిత్రాకు కొనసాగింపుగానే చంద్రబాబు గారు పేదముస్లింకుటుంబాలకు రంజాన్ తోఫా ఇచ్చారు. అది గుర్తించకుండా తోఫాతో ముస్లింలకు ఉపయోగంలేదని మాట్లాడటం నీచాతినీచం. వైసీపీలోని ముస్లింమైనారిటీ నేతలు జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పదవులు అనుభవిస్తూ, ముస్లిం సమాజానికి జరుగుతున్న అన్యాయంపై నోరెత్తకుండా మూగజీవాల్లా బతుకుతున్నారు. మైనారిటీలకు దేశంలో రాజకీయ గుర్తింపు లభించింది తెలుగుదేశంవల్లే. జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పదవులు ఏవీ ముస్లింసమాజానికి ఎందుకు కొరగాకుండా పోయాయి. పదువులు తీసుకున్న ముస్లింనేతలు నోళ్లుకట్టేసుకొని, జగన్మోహన్ రెడ్డి ముందు మూగజీవాల్లా బతుకుతున్నారు. ముస్లిం కుటుంబాలపై దారుణాలకు తెగబడుతుంటే, పదవులు అనుభవిస్తూ ముస్లింనేతలు నోరెత్తకుండా చోద్యంచూస్తున్నారు. దాచేపల్లిలో ముస్లింబాలికపై ఒక దుర్మార్గు డు అఘాయిత్యానికి పాల్పడితే, బాలిక కుటుంబాన్ని తనవద్దకు పిలిపించి, ఏం కావాలో చెప్పండి చేస్తాను అని చంద్రబాబు ముఖ్యమంత్రిహోదాలో హామీ ఇచ్చారు. బాలిక కుటుంబానికి న్యాయంచేయడానికి చంద్రబాబు కఠినంగా వ్యవహరించడంతో దురాగతానికి పాల్పడిన వ్యక్తి భయంతో ఉరేసుకొని చనిపోయాడు. ముస్లింబాలిక మిస్బా క్లాస్ ఫస్ట్ వస్తోందన్న అక్క సుతో సదరుబాలికకు టీసీ ఇప్పించేలా పాఠశాలయాజమాన్యాన్ని బెదిరించిన వైసీపీనేత సునీల్ నిర్వాకంతో అభంశుభంతెలియని పసిపాప ప్రాణాలు కోల్పోయింది. అంత దారుణం జరిగితే సునీల్ ను వైసీపీనుంచి కనీసం సస్పెండ్ కూడాచేయలేదు. మిస్బా కుటుంబానికి జగన్ ప్రభుత్వం ఎలాంటిన్యాయంచేయలేదు. జరిగిన దారుణంపై జగన్ ప్రభుత్వంలో కనీసం పోలీస్ ఎఫ్ఐర్ కూడా నమోదుకాలేదు. వక్ఫ్ బోర్డ్ స్థలాన్నికాపాడాడన్న అక్కసుతో నరసారావుపేటలో 72ఏళ్ల షేక్ ఇబ్రహీంను దారుణంగా హతమార్చారని విమర్శించారు.

# టీడీపీ నాయకురాలు కల్యాణిపై పోలీసుల జులుం అమానవీయం

## మహిళల్ని అగౌరవపరచడం అన్యాయం - మాజీ మంత్రి పీతల సుజాత



మహిళల ఓట్లతో అధికారంలోకి వచ్చిన వైసీపీ.. మహిళలపైనే అఘాయిత్యాలు, అత్యాచారాలు, దాడులు, నేరాలు, ఘోరాలు చేస్తోందని మాజీ మంత్రి పీతల సుజాత ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ... వైసీపీ వచ్చాక మహిళలకు రక్షణ లేకుండా పోయిందని అన్నారు. నాడు పాదయాత్రలో జగన్.. తాను చిన్న పిల్లలకు మేనమామనన్నారు. అక్క చెల్లెమ్మలకు తల నిమిరారు. కల్లబొల్లి కబుర్లు చెప్పారు. ఓట్లతో అధికారంలోకి వచ్చాక మహిళలకు రక్షణ లేకుండా చేశారు. మహిళలు పట్టపగలే తిరగలేని పరిస్థితిని తెచ్చారు. చట్ట ప్రకారం మహిళలకు ప్రత్యేక చట్టాలున్నాయి. ఆ చట్టాలను ఎక్కడా అమలు కానివ్వడంలేదు. టీడీపీ నేత కల్యాణిపట్ల మహిళా పోలీసులు సిగ్గుతో తలదించుకునేలా వ్యవహరించారు. గన్నవరం లో జరిగిన గొడవలకు సంఘీభావం తెలిపారన్న సాకు చూపి కల్యాణిని అక్రమంగా, అన్యాయంగా అరెస్టు చేయడం అమానుష చర్య. కల్యాణి హత్యలు చేసిందా?, దోపిడీ చేసిందా? మహిళా టీడీపీ నాయకురాలు కల్యాణిని ఇంత దారుణంగా ఇంట్లో దొరబడి బట్టలు మార్చుకొని వస్తానన్నా సమయం ఇవ్వకుండా అరెస్టు చేశారు. ఎంత రిక్వెస్ట్ చేసుకున్నా ప్రయోజనం లేకుండాపోయింది. నైట్ డ్రెస్ లో ఉన్న మహిళపై ఇంత దారుణంగా వ్యవహరిస్తారా? ఎంత సిగ్గుచేటు. ప్రభుత్వం వైసీపీది కాబట్టి పోలీసులు మహిళల ఆత్మగౌరవం దెబ్బతినేలా వ్యవహరిస్తున్నారు. మహిళా కానిస్టేబుళ్లకు మానవత్వం లేదు. మహిళలను స్టేషన్ కు లాక్కొని రావాలని ఎక్కడా లేదు. అధికార మదంతో సైకో పనులు చేస్తున్నారు. మహిళా పోలీసులకు మినిమమ్ కామెన్ సెన్ లేదు. గన్నవరంలో సంఘీభావం తెలపడానికి వెళ్లారని ఆమెపై అక్రమ కేసు బనాయించారు. ఆమె స్టేషన్ కు రావడానికి సహకరిస్తానని చెప్పినా మహిళా పోలీసులు వినలేదు. హత్యలు, నేరాలు, ఘోరాలు చేస్తున్నవారిని వదిలేసి.. ఇంకా వారిని కాపాడుతున్నారు. తాడేపల్లిలో గంజాయి బ్యాచ్ కు ఓ మహిళ బలైంది. ఇంతవరకు ఆమెకు న్యాయం జరగలేదు. ఆగస్టు 15న నడి రోడ్డున కత్తితో ఓ మహిళను నరికారు. ఆమెకు న్యాయం లేదు. రాష్ట్రంలో రాజారెడ్డి రాజ్యాంగాన్ని జగన్ అమలు చేస్తున్నారు. మహిళలపై దారుణాలు పెట్రేగిపోతున్నాయి. పోలీసులు కళ్లు మూసుకొని వారి ప్రమోషన్ ల కోసం, పై అధికారుల మెప్పు పొందడానికి పూనుకున్నారు. ఇలాంటి పనులు చేయడంవల్ల వారు ప్రజల నుండి ఛీత్కారానికి గురవుతారు. వివేకానందరెడ్డి కుమార్తె సునీత తన తండ్రిని చంపిన హంతకులకు శిక్ష వేయించి తనకు న్యాయం చేయాలని అడిగితే నెట్టేశారు. కేసు తారుమారు చేస్తారని ఆమె కేసును తెలంగాణ కోర్టుకు మార్చుకున్నారు. జగనన్న వదిలిన బాణం అని చెప్పుకునే షర్మిలాను పంపించేశారు. వైసీపీకి గౌరవ అధ్యక్షురాలిగా వున్న జగన్ తల్లి విజయమ్మను గెంటేశారు. ఈ విషయాలన్నీ ప్రజలు గమనిస్తున్నారు. కుటుంబ సభ్యుల్నే అవమానపరచిన వ్యక్తి ప్రజల్ని ఏం గౌరవిస్తారు. జగన్ భార్య ఒక్కటే మహిళ కాదు. అందరి భార్యలు మహిళలే అని జగన్ గ్రహించాలి. మహిళలకు న్యాయం చేయండి. తప్పు చేస్తే శిక్షించండి అంతేగానీ వారి ఆత్మగౌరవాన్ని కించపరచొద్దు. మహిళలపై జులుం ప్రదర్శించొద్దు. కేబినెట్ మహిళా మంత్రులు రాష్ట్ర మహిళల్ని కించపరిచేలా మాట్లాడుతున్నారు. దిశ చట్టానికి సెంట్రల్ లో చట్టబద్ధత లేదు. అయినా ఉరి శిక్ష వేశామని అబద్దాలు, అసత్యాలు. చెబుతున్నారు. మహిళా మంత్రులే తల్లుల పెంపకం సరిగా లేదనడం అన్యాయం. తల్లులను తప్పు పట్టే విధంగా మాట్లాడారు. నేరస్థులను కఠినంగా శిక్షించాల్సిందిపోయి నేరస్థులకు చట్టాలు చుట్టాలయ్యాయి. మహిళలకు రక్షణ లేకుండా పోయింది. నిందితులకు శిక్షించడంలేదు. ప్రతిపక్ష నేతలపై అక్రమ కేసులు బనాయిస్తున్నారు. మహిళలపై అత్యాచారాలు చేసిన వారిని శిక్షించాలని కోరుతుంటే మాపై అక్రమ కేసులు పెడుతున్నారు. అన్యాయంగా అరెస్టులు చేస్తున్నారు. మీ ఆటలు ఎక్కువ కాలం సాగవు. పోలీసులను అడ్డం పెట్టుకొని లాఠీలు ప్రదర్శించాలని చూస్తున్నారు. మహిళల్ని అగౌరవపరచడం అన్యాయం. ఎవర్ని కించపర్చాలని చూస్తున్నారో వారే ఓటు అనే ఆయుధంతో మీకు రిటర్న్ గిఫ్ట్ ఇచ్చి మిమ్మల్ని ఇంటికి పంపిస్తారు. ఇప్పటికైనా వైసీపీ నాయకుల పనితీరు మారాలి. మహిళలకు న్యాయం చేయాలి. ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష నాయకుల అణగదొక్కాలనే ఆలోచనలను విరమించుకోవాలని మాజీ మంత్రి పీతల సుజాత వైసీపీ నాయకులకు సూచించారు.

# మచిలీపట్నంలో చంద్రబాబు పర్యటనను విజయవంతం చేయండి : కొల్లు రవీంద్ర



ఈ నెల 12వ తేదీన మచిలీపట్నంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పర్యటనను విజయవంతం చేయాలని మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు కొల్లు రవీంద్ర పిలుపునిచ్చారు. సోమవారం అవనిగడ్డ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన అవనిగడ్డ నియోజకవర్గ సర్వసభ్య సమావేశంలో కొల్లు రవీంద్ర పాల్గొని, చంద్రబాబు నాయుడు పర్యటనపై పార్టీ నాయకులతో చర్చించారు. అనంతరం అవనిగడ్డ నియోజకవర్గ ప్రజలు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొని చంద్రబాబు పర్యటనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కొల్లు రవీంద్ర మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ఇంటింటికి స్టిక్కర్లు వేయిస్తూ "జగనన్న మా భవిష్యత్తు" అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని, "ఒక్కసారి బెయిల్ రద్దు అయితే జగన్ భవిష్యత్తు ఏమిటో" ఆయన ఆలోచించుకోవాలన్నారు. నేడు రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలను, అన్ని రంగాల వారికి జగన్ రెడ్డి మోసం చేశాడని అన్నారు. పట్టిసీమ ద్వారా కృష్ణాడెల్టా ని సస్యశ్యామలం చేసిన నారా చంద్రబాబు నాయుడు కృష్ణాజిల్లా లో మూడు రోజుల పాటు పర్యటించనున్నారని, అవనిగడ్డ నియోజకవర్గ ప్రజలందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని, చంద్రబాబు పర్యటనను విజయవంతం చేయాలని కోరారు. ఈ నెల 12 వ తేదీ బుధవారం మధ్యాహ్నం 3 గంటల ప్రాంతంలో మచిలీపట్నం లోని మూడు స్తంభాల సెంటర్ వద్దకు చంద్రబాబు చేరుకుంటారని, అక్కడినుండి కోనేరుసెంటర్ మీదుగా హిందు కాలేజి మైదానంలో ఏర్పాటుచేసిన సభలో ఆయన మాట్లాడతారని రవీంద్ర తెలిపారు.

## విద్యుత్ ఛార్జిల పెంపుపై తాడికొండలో నిరసన

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు శ్రీ నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర అధ్యక్షులు అచ్చెం నాయుడు, తాడికొండ నియోజకవర్గ ఇంచార్జ్ తెనాలి శ్రావణ్ కుమార్ ఆదేశాల మేరకు తాడికొండ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తలశిల ప్రసన్న ఆధ్వర్యంలో పెంచిన విద్యుత్ ఛార్జీలపై 220/132/33 కెవి సబ్ స్టేషన్ తాడికొండ అడ్డరోడ్డు వద్ద, నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి గుంటూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి గుంటుపల్లి మధు, గుంటూరు పార్లమెంట్ మహిళా కార్యా దర్శి షేక్ రిజ్వనా,రాష్ట్ర ఐటీడీపి కార్యనిర్వాహక కార్యదర్శి ధనేకుల మల్లి, తాడికొండ నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు చిగురుపాటి అంనూప్, తాడికొండ నియోజకవర్గ ఐటీడీపి అధ్యక్షులు నెల్లూరు రాజశేఖర్ మండలం లోని వివిధ హెూదాల్లో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్త లు పాల్గొన్నారు.



విద్యుత్ ఛార్జీల పెంపును నిరసిస్తూ వేమూరులో మాజీ మంత్రి నక్కా ఆనంద బాబు ఆధ్వర్యంలో విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద నిరసన కార్యక్రమం.

# విద్యుత్ ఛార్జీల పెంపుపై నిరసన



నిడమానూరు విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద



అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండల కేంద్రంలో



తోట్లవల్లూరు విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద



కైకలూరు నియోజకవర్గంలో



పూతలపట్టులో విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద



ఎమ్మిగనూరు నియోజకవర్గం లో

సేవలు నామమాత్రమైనప్పుడు చార్జీలు భారీగా పెంచడం ఎందుకో ప్రజలకు అర్థంకావడం లేదు. దీనికి కారణం జగన్ అసమర్థ పాలన. కోట్లు అప్పుల బాదుడు రాష్ట్ర ప్రజలపై మోపింది ఈ చేతగాని ప్రభుత్వం.

\- కోండ్రు మురళీమోహన్, మాజీ మంత్రి



# అసమర్థత పాలన వల్లే రాష్ట్రంలో విద్యుత్ చార్జీలు పెంపు : కిడారి శ్రావణ్ కుమార్




అరకు నియోజకవర్గం హుకుంపేట మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు విద్యుత్ చార్జీల పెంపుపై నిరసనగా విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద టిడిపి మండల అధ్యక్షులు కొర్ర తులసిరావు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమంలో టిడిపి అరకు నియోజకవర్గ ఇంచార్జి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం వచ్చిన నాలుగేళ్లలో 8 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజల నడ్డి విరిచారని గడిచిన నాలుగేళ్లలో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎనిమిది సార్లు విద్యుత్ చార్జీలను పెంచి సామాన్య పేద ప్రజల నడ్డి విరిచారని గిరిజన ప్రాంతంలో రెండు వందల యూనిట్ విద్యుత్ ఛార్జి ఉచితంగా ప్రజలకు ఇవ్వాలని అదేవిధం గా రాష్ట్రంలో పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గిం చాలని వైసీపీ ప్రభుత్వ అసమర్థతను ప్రజల్లో ఎండగడ తామని గిరిజన ప్రాంతంలో రెండు పవర్ ప్రాజెక్ట్ లు ఉందని గిరిజనులకు ఉచిత విద్యుత్ సరఫరా చేయాలనీ తక్షణమే విద్యుత్ చార్జీలు తగించాలని లేని పక్షాన రాష్ట్ర ంలో విద్యుత్ పోరాటానికి సిద్ధపడాతమని ప్రభుత్వా న్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కొర్ర తులసిరావు,మండల ప్రధాన కార్యదర్శుశి శిర్గం సూర్యకాంతం, టీడీపీ సీనియర్ నాయకులు శెట్టి లక్ష్మణుడు,రాష్ట్ర ఎస్టీ సెల్ ఆర్గనైజషన్ సెక్రటరీ సాగర సుబ్బారావు, బాకూరు సర్పంచ్ బాకూరు వెంకట రమణరాజు, అండీభ సర్పంచ్ తామర్ల సత్యనారాయణ, అరకు పార్లమెంట్ మహిళ ప్రధాన కార్యదర్శి సాగర సత్యవతి, స్థానిక ఎంపీటీసీ కొమ్మ రమ,అడ్డుమాండ ఎంపీటీసీ శెట్టి మహేష్,తాడిపుట్టు సర్పంచ్ సొమెలి సత్యవతి, మండల తెలుగు యువత అధ్యక్షులు పాల్టాసింగి కామేశ్వరరావు, మాజీ సర్పంచులు శతక బొంజిబాబు, కొర్ర వాసుదేవారావు,పెల్లమల రామలింగం, వార్డు మెంబెర్స్ వెంకట్,కొర్ర నాగబాబు,లక్ష్మణ్,టీడీపీ నాయకులు సొమెలి లక్ష్మయ్య, సమారెడ్డి కొండలరావు,వెంకట్, అప్పలకొండ,మురళి త్రినాద్ తదితరులు టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎండాడ సబ్‌స్టేషన్ వద్ద పెరిగిన విద్యుత్ చార్జీలకు నిరసన



జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు భీమిలి నియోజకవర్గం ఇంచార్జ్ కోరాడ రాజబాబు ఆదేశం మేరకు పెరిగిన విద్యుత్ ధరలు తగ్గించాలని నిరసనగా ఎనిమిదవ డివిజన్ ఎండాడ సబ్‌స్టేషన్ వద్ద ప్రభుత్వానికి వ్యతిరేకంగా డివిజన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శెట్టిపల్లి గోపి ఆధ్వర్యంలో నిరసన తెలియజేయడమైనది. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బోడెపుడి దొరబాబు డివిజన్ ఉపాధ్యక్షుడు సార్ పల్లి శ్రీనివాసు మాజీ అధ్యక్షుడు అక్కరబోయిన రాంబాబు నియోజవర్గ టిఎన్టియుసి ఉపాధ్యక్షులు ఉప్పులూరి గోవిందరావు చిన్న గోపి జీ.సీ సెల్ అధ్యక్షుడు పరమేశ్వరరావు తెలుగు యువత అధ్యక్షుడు ఒమ్మి బాబురావు డివిజన్ అధికార ప్రతినిధి శెట్టిపల్లి సన్యాసిరావు నియోజకవర్గం ఉపాధ్యక్షులు తెలుగు యువత నాయకులు బెల్లాన శ్రీనివాసు సారిపల్లి శ్రీను డబ్బాడ వెంకటరమణ.తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొని పెరిగిన అన్ని నిత్యవసర ధరలు డీజిల్ పెట్రోల్ ధరలు కరెంటు రేట్లు తగ్గించాలని డిమాండ్ చేస్తూ నిరసన కార్యక్రమం చేపట్టడమైనది

## పెంచిన విద్యుత్ చార్జీలకు నిరసనగా ధర్నా



పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని 85వ వార్డు అగనంపూడి ఆర్ఇసిఎస్ ఆఫీసు వద్ద 85వ వార్డు అధ్యక్షులు కర్రి దశేంద్ర ఆధ్వర్యంలో ధర్నా చేయడం జరిగింది. ఈ సందర్భంగా వార్డు అధ్యక్షులు దశేంద్ర మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 2019 తర్వాత ఎనిమిది సార్లు విద్యుత్ చార్జీలు పెంచడం జరిగిందని, దీనివలన ప్రజలపై ఆర్థిక భారాన్ని మోపుతున్నారని. పెంచిన విద్యార్థుల వెంటనే తగ్గించకపోతే ప్రజల నుండి తీవ్ర ఉద్యమం ఎదుర్కోవాల్సి ఉంటదని తెలియజేశారు. వార్డు ఇన్చార్జ్ గంతకోరు అప్పారావు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డికి పరిపాలన చేతకాక ప్రజలపై అధిక రేట్లు పెంచేసి దోసుకుంటున్నారని మరి ఉద్యోగులకు జీతాలు మాత్రం పెరగడం లేదని. అగనంపూడి ప్రాంతంలో అందరూ భూములు కోల్పోయి పేదవాళ్ళు ఎక్కువ మంది ఉన్నారని వారిపై మరల విద్యుత్ ఛార్జీలు పెంచి అధిక భారాన్ని మోపడం వలన ప్రజల అయోమయంలో ఉన్నారని ఇంకా ఈ ప్రభుత్వానికి పరిపాలించే హక్కు లేదని వెంటనే ప్రభుత్వం గద్ద దిగాలని డిమాండ్ చేశారు.

## వినూత్న రీతిలో మెడకు ఉరితాళ్ళు బిగించుకుని నిరసన



పార్వతీపురం మన్యం జిల్లా కురుపాం మండల కేంద్రంలో పెంచిన విద్యుత్ చార్జీలకు నిరసనగా టిడిపి కురుపాం నియోజకవర్గ ఇన్చార్జి జగదీశ్వరి ఆధ్వర్యంలో స్థానిక టిడిపి కార్యాలయం నుండి విద్యుత్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి వినూత్న రీతిలో మెడకు ఉరుతాలు బిగించుకొని విద్యుత్ కార్యాలయం వద్ద టీడీపీ శ్రేణులు ఆందోళన వ్యక్తం చేశారు. జగదీశ్వరి మాట్లాడుతూ పొలాలకు స్మార్ట్ మీటర్లు బిగించడం అంటే రైతులకు బిగించినట్టే అలాగే విద్యుత్ చార్జీలు భారీగా ఇది ఏడవ సారి పెంచడం అని దీన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నేతలు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## విద్యుత్ చార్జీలతో బాదుడే బాదుడు



ఏపిలో విద్యుత్ ఛార్జీల పెంపును నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలకు టిడిపి పిలుపు మేరకు శృంగవరపుకోట నియోజకవర్గం పోతనపల్లి గ్రామంలో ఉన్న విద్యుత్ సబ్ స్టేషన్ల వద్ద శృంగవరపుకోట యువనేత శ్రీ గొంప క్రిష్ణ, తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు ఆధ్వర్యంలో నిరసనలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ ఛార్జీలు బాదుడే బాదుడు వలన రాష్ట్రంలోని నిరుపేద , రోజువారీ కూలీలు, సామాన్యులు సైతం చాలా ఇబ్బంది పడుతున్నారు అని తెలియజేస్తూ నిరసన చేపట్టారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

## పెరిగిన విద్యుత్ ధరలకు వ్యతిరేకంగా నిరసన

పెంచిన విద్యుత్ ధరలకు వ్యతిరేకంగా 89.90.91.92 వార్డుల బుచ్చిరాజుపాలెం 132/33 కె వి విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద నిరసన వ్యక్తం చేయడం జలిగింది. ఈ కార్యక్రమంలో 89 వ వార్డు కార్పొరేటర్ దాడి వెంకట రమేష్ 90 అవార్డు కార్పొరేటర్ బొమ్మిడి రమణ. 91వ వార్డు కార్పొరేటర్ కాండేట్ నరవ అనూష పార్లమెంటరీ వైస్ ప్రెసిడెంట్ పొలిమేర సీతారాం వార్డుల ప్రెసిడెంట్లు సెక్రటరీలు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



గోదావరి

చైతన్యరథం

https://www.telugudesam.org/



జగన్ సర్కార్ వివిధ డిస్కములకు చెల్లించవలసిన బకాయిలు 34,776 వేల కోట్ల రూపాయలు ఉన్నాయి. పరిపాలన చేతకాని జగన్ అసమర్థత వల్ల ప్రజలు విద్యుత్ భారాన్ని మోయవలసి వచ్చింది. ప్రజలు కష్టాలు పోవాలంటే తిరిగి చంద్రబాబు సీఎం కావాలి.

– ముద్దరబోయిన వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే

## తుని సబ్ స్టేషన్ వద్ద విద్యుత్ చార్జీలు తగ్గించాలంటూ ధర్నా, బైక్ ర్యాలీ : యనమల కృష్ణుడు



తుని నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు యనమల కృష్ణుడి ఆధ్వర్యంలో తుని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి తుని సబ్ స్టేషన్ వరుకు బైక్ ర్యాలీగా పెరిగిన కరెంటు చార్జీలు వెంటనే తగ్గించాలని ధర్నా చేసి, సైకో పోవాలి - సైకిల్ రావాలి, మాకొద్దు జగన్ - మా దరిద్రం నువ్వే జగన్, పెరిగిన విద్యుత్ చార్జీలు వెంటనే తగ్గించాలి జగన్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కృష్ణుడి మాట్లాడుతూ ఈ నెలలో యూనిట్ 40 పైసలు పెంచారు. తెలుగుదేశం పార్టీ హయాంలో విద్యుత్ చార్జీలు పెంచకుండానే చంద్రబాబు 2014లో ఉన్న 9529 మెగావాట్ల సామర్థ్యాన్ని 2019 నాటికి 19,080 మెగావాట్లకు పెంచి మిగుల విద్యుత్తు జగన్ చేతిలో పెట్టారు. గడిచిన నాలుగేళ్లలో జగన్ రెడ్డి అదనపు సామర్థ్యం పెంచలేదు. పైగా విద్యుత్ కోతలు రాష్ట్రంలో భారీగా పెరిగాయి. ఒకవైపు విద్యుత్ సేవలు తగ్గిపోయాయి. 7 సార్లు విద్యుత్ చార్జీలు పెంచి రూ 17,093 కోట్లు భారాలు మోపారు. ఇదికాక మరో రూ 37,500 కోట్లు పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా అప్పులు తెచ్చి, మొత్తం రూ 57,188 కోట్లు భారాలు విద్యుత్ వినియోగదారులపై మోపారు. రూ. 57 వేల కోట్లు భారాల మోపిన జగన్ రెడ్డిని ఎందుకు నమ్మాలి. స్మార్ట్ మీటర్లు ఏర్పాటుకు తెలంగాణతో పాటు దేశంలో 10 రాష్ట్రాలకు పైగా వ్యతిరేకిస్తున్నవి. మరి జగన్ రెడ్డి మోటారుకు మీటర్లు పెట్టి రైతు మెడకు ఎందుకు ఉరి బిగిస్తున్నాడన్నారు.



జీలుగుమిల్లి మండల టీడిపి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు పెరిగిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ సబ్ స్టేషన్ వద్ద బైఠాయించి నిరసన తెలియజేసిన అనంతరం అధికారులకు వినతిపత్రం అందజేయటం జరిగింది.

## పెంచిన విద్యుత్ చార్జీలపై నిరసన తెలిపిన తెలుగు తమ్ముళ్లు



అంబేద్కర్ కోనసీమ జిల్లా, పి. గన్నవరం నియోజకవర్గం, అయినవిల్లి మండలంలో ఆ పార్టీ అధ్యక్షులు చిట్టూరి శ్రీనివాస్ అధ్యక్షతన పెంచిన విద్యుత్ చార్జీలపై నిరసన కార్యక్రమం చేసారు. ఈ సైకో జగన్ ప్రభుత్వంలో సామాన్య ప్రజలు బతకడం కష్టంగా మారిందని, ఈ ప్రభుత్వం ఏర్పడిన ఈ నాలుగు సంవత్సరాలలో కరెంట్ చార్జీలు పెంచుకుంటూ పోతుందని, ఈ విధంగా పెంచుకుంటూ పోతే సామాన్యుడు కరెంటు బిల్లులు ముట్టుకుంటే షాక్ కొట్టె పరిస్థితి ఏర్పడిందని, ఈ కష్టాల నుండి గట్టేక్కాలంటే సైకో పోవాలని, సైకిల్ ప్రభుత్వం రావాలని నినాదాలు చేసారు.

## పేద, బడుగు వర్గాల ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న వైసిపి



పామూరులో వై.సి.పి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సుమారు 7సార్లు విద్యుత్ చార్జీలను పెంచడం ద్వారా పేద, బడుగు వర్గాల ప్రజలు అనేక ఇబ్బందులకు గురవు తున్నారని రాష్ట్ర టీడీపీ ఆదేశాలమేరకు కనిగిరి నియోజక వర్గ టిడిపి ఇంచార్జ్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి సూచనతో స్థానిక సి.యస్.పురం రోడ్డు వద్దగల విద్యుత్ సబ్ స్టేషన్ దగ్గర పామూరు మండల టిడిపి అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో టిడిపి మండల శ్రేణులు, నాయకులు, నిరసన తెలిపి వెంటనే కరెంట్ చార్జీలను తగ్గించాలని నినాదాలతో పామూరు విద్యుత్ అసిస్టెంట్ ఇంజనీర్‌కి వినతిపత్రం సమర్పించారు.

## లూటీ కోసమే వినియోగదారులపై విద్యుత్ చార్జీల మోత : ఘంటా మురళి



విద్యుత్ వినియోగదారులపై వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంది ఏడుసార్లు విద్యుత్ ఛార్జీలు పెంచినందుకు నిరసనగా కామవరపు కోట మండల టిడిపి ఆధ్వర్యంలో కామవరపుకోట 32 కెవి సబ్ స్టేషన్ వద్ద ధర్నా చింతలపూడి మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళి నిర్వహించారు. అనంతరం ప్లకార్డులు ప్రదర్శిస్తూ రోడ్డుపై బైఠాయించి విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని, వ్యవసాయ మోటార్లకు మీటర్‌లు బిగించొద్దని నినాదాలు చేశారు. అనంతరం ఎలక్ట్రికల్ ఏ డి ఈ శ్రీనివాస్ కు వినతిపత్రం ఇచ్చారు. నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## లూటీ కోసమే వినియోగదారులపై విద్యుత్ చార్జీల మోత



జగన్ ప్రభుత్వంలో లూటీ కోసమే వినియోగదారులపై అక్రమ మార్గంలో విద్యుత్ చార్జీలు భారం మోపుతున్నారని నిరసన తెలియజేస్తూ ఉప్పలగుప్తం మండలం ఉప్పలగుప్తం విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద ఉప్పలగుప్తం మండల టీడిపి అధ్యక్షులు అరిగెల నానాజీ, తెలుగుదేశం పార్టీ నాయకులు ర్యాలీ నిర్వహించారు . కార్యకర్తలు ఆధ్వర్యంలో నానాజీ మాట్లాడుతూ విద్యుత్ చార్జీలు అప్పులు బాదుడు రూపాయలు 57,188 కోట్లు , టారిఫ్‌ల కుదింపు, స్లాబ్ మార్పు , ఫిక్స్‌డ్ చార్జీలు అదనపు డిపాజిట్లు రూపంలో 7 సార్లు విద్యుత్ చార్జీల భారం ప్రజలపై మోపారని, జగన్ రెడ్డి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత దాదాపు రూ. 31 వేల కోట్లు డిస్కాంలకు బకాయిలు చెల్లించాలని, రైతుల మోటార్లకు మీటర్లు ఏర్పాటు చేయుట ద్వారా రైతుల మెడకు ఉరితాల్లుగా మోపాలని, స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేయడం ద్వారా 6 వేల కోట్ల కుంభకోణానికి తెరటీసారని, రూ. 61 వేల విలువ చేసే ట్రాన్స్ఫార్మర్ విలువను రూ.1.30 లక్షలకు పెంచి కొన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## విద్యుత్ చార్జీల మోతతో లూటీ చేస్తున్న జగన్



భీమవరం నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో జగన్ సర్కార్ విద్యుత్ చార్జీల పెంపుపై భీమవరం ఇండస్ట్రియల్ ఎస్టేట్లోని సబ్ స్టేషన్ వద్ద పశ్చిమ గోదావరి జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షురాలు, భీమవరం నియోజకవర్గ ఇన్చార్జ్ తోట సీతారామలక్ష్మీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. తోట సీతారామలక్ష్మీ మాట్లాడుతూ జగన్ తన పాదయాత్రలో తాను అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలు పెంచబోనని అధికారంలోకి వచ్చాక ఏడుసార్లు విద్యుత్ చార్జీలను పెంచి 57,188 కోట్ల రూపాయలు లూటీ చేసి రాష్ట్ర ప్రజలను మోసగించారని విమర్శించారు.

## ముమ్మిడివరం పవర్ స్టేషన్ వద్ద టిడిపి నాయకుల ధర్నా



ముమ్మిడివరం పవర్ సబ్ స్టేషన్ దగ్గర, ముమ్మిడివరం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు ఆధ్వర్యంలో కరెంట్ బిల్లు పెంపుపై ప్రభుత్వం చేస్తున్న వ్యతిరేక విధానాలు ప్రజల తరఫున పోరాటం చేయడానికి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు పవర్ సబ్ స్టేషన్ దగ్గర ధర్నా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



జంగారెడ్డిగూడెం పట్టణ టిడిపి ఆధ్వర్యంలో పట్టణ అధ్యక్షులు రావూరి కృష్ణ అధ్యక్షతన స్థానిక అశ్వరావుపేట రోడ్లో గల సబ్‌స్టేషన్ వద్ద నిరసన తెలియజేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి తూటికుంట రాము, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

అమరావతి

చైతన్యరథం

https://www.telugudesam.org/

రైతులకు అండగా నిలబడాల్సిన ప్రభుత్వం నేడు ఆర్థిక క్రమశిక్షణ లేని జగన్ రెడ్డి పరిపాలన వలన రాష్ట్రంలో విద్యుత్ చార్జీలను పెంచి, రైతుల మీద పెనుభారం మోపింది.

— కొనకళ్ల నారాయణరావు, మాజీ ఎంపీ



# విద్యుత్ ఛార్జీల పెంపునకు వ్యతిరేకంగా నిరసనలు




ఆంధ్ర రాష్ట్ర ప్రజలపై రూ. 57 వేల కోట్ల రూపాయల విద్యుత్ భారాన్ని మోపిన జగన్ రెడ్డిని ఎందుకు నమ్మాలి అంటూ అవనిగడ్డ నియోజకవర్గంలో మాజీ పార్లమెంటు సభ్యులు కొనకాళ్ళ నారాయణరావు, మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు కొల్లు రవీంద్ర, మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ ల ఆధ్వర్యంలో అవనిగడ్డ ప్రధాన కూడలిలో నిరసన ర్యాలీ చేపట్టారు. అవనిగడ్డ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి రాజీవ్ చౌక్ వరకు సాగిన ఈ ర్యాలీలో మాజీ పార్లమెంటు సభ్యులు కొనకళ్ల నారాయణరావు మాట్లాడుతూ రైతులకు అండగా నిలబడాల్సిన ప్రభుత్వం నేడు ఆర్థిక క్రమశిక్షణ లేని జగన్ రెడ్డి పరిపాలన వలన రాష్ట్రంలో విద్యుత్ చార్జీలను పెంచి, రైతులమీద పెనుభారం మోపి రైతులను కోలుకోలేని విధంగా ఇబ్బందులు పెడుతున్నారన్నారు చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో ఆక్వా రైతులను ఆదుకునేందుకు విద్యుత్ చార్జీలను తగ్గించి వారికి అండగా నిలబడితే జగన్ రెడ్డి ప్రభుత్వంలో విద్యుత్ చార్జీలను పెంచాడని అన్నారు. పొలిట్ బ్యూరో సభ్యులు కొల్లు రవీంద్ర మాట్లాడుతూ జగన్ రెడ్డి రాష్ట్రంలో ధరలు పెంచి సామాన్య ప్రజలకు భారం అయ్యేలా చేశాడని, గడిచిన నాలుగేళ్లలో పదిసార్లు విద్యుత్ చార్జీలు పెంచి, దాదాపు 57 వేల కోట్ల రూపాయలు దోపిడీ చేశాడని, మరలా స్మార్ట్ మీటర్ల పేరుతో దాదాపు 6 కోట్ల రూపాయలు దోపిడీకి మరోసారి శ్రీకారం చుట్టారన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కొనకళ్ల జగన్నాధరావు (బుల్లయ్య), తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మండలి వెంకట్రామ్, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

**రాజుపాలెం మండలంలో..**

ప్రజలను పీడించుకు తింటున్న జగన్ రెడ్డి.నియంత్రలేని కరెంటు చార్జీలు ప్రజలపై విపరీతమైన భారం. పెరిగిన కరెంటు చార్జీలు వెంటనే తగ్గించాలి అని రాజుపాలెం మండలం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో విద్యుత్ స్టేషన్ ఎదురుగా నిరసన కార్యక్రమం చేయడం జరిగినది.. కార్యక్రమంలో . సత్తెనపల్లి నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు చిన్నబోయిన రాఘవరావు యాదవ్.మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లపాటి పెద్దిరాజు.. నరసరావుపేట పార్లమెంటు తెలుగు యువత అధికార



ప్రతినిధి అల్లాబక్షు.క్లస్టర్ ఇంచార్జీలు లంకా వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

**పొన్నూరు రోడ్ విద్యుత్ ఎస్సీ కార్యాలయం వద్ద ..**



విద్యుత్ ఛార్జీల పెంపును నిరసిస్తూ గుంటూరు తూర్పు నియోజకవర్గం ఇంచార్జ్, టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి మహమ్మద్ నసీర్ అహ్మద్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమము జరిగింది.

**నరసరావుపేటలో..**



విద్యుత్ బాదుడుకు వ్యతిరేకంగా నరసరావుపేట నియోజకవర్గ వ్యాప్తంగా టీడీపీ నిరసనలు. నరసరావుపేట నియోజకవర్గంలో జొన్నలగడ్డ,రొంపిచర్ల విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డాక్టర్ చదలవాడ అరవింద బాబు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా టీడీపీ నాయకులు, కార్యకర్తలు నినాదాలు చేశారు.




ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్ ఛార్జీల పెంపును నిరసిస్తూ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాలు మేరకు పెంచిన చార్జీలు వెంటనే తగ్గించాలి అని ఈరోజు గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలోని గుజ్జనగుండ్ల సబ్ స్టేషన్ వద్ద నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలతో కలిసి ధర్నా నిర్వహించిన గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర(నాని).



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు కృష్ణాజిల్లాలో పర్యటనలో భాగంగా 12వ తారీఖున మచిలీపట్నం నియోజవర్గంలో హిందూ కాలేజీ గ్రౌండ్స్‌లో జరగనున్న భారీ బహిరంగ సభ ముగిసిన అనంతరం అన్న నందమూరి తారక రామారావు స్వగ్రామమైన నిమ్మకూరులో రాత్రికి బస చేసి మరుసటి రోజు ఉదయం స్థానిక నాయకులతోటి మరియు పార్టీ సినియర్ నాయకులకు సన్మానం చేయనున్న సభ స్థలాన్ని పరిశీలించి. ఏర్పాట్లను పర్యవేక్షణ చేసిన కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మరియు మాజీ పార్లమెంట్ సభ్యులు శ్రీ కొనకళ్ళ నారాయణ రావు వారి సోదరులు తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి శ్రీ కొనకళ్ళ జగన్నాధరావు (బుల్లయ్య )

**ముఖ్యగమనిక**

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

# దక్షిణ కోస్తా

చైతన్యరథం
https://www.telugudesam.org/



"వైసీపీ అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలు పెంచకుండా రైతులకు ఉచిత విద్యుత్ ఇస్తామంది. కానీ దొంగ హామీలు ఇచ్చి తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత మాట తప్పి మడమ తిప్పిన నాయకుడు జగన్మోహన్ రెడ్డి.

- వేగేశన నరేంద్ర వర్మ, బాపట్ల నియోజకవర్గ పార్టీ ఇన్‌ఛార్జ్

## పెంచిన విద్యుత్ చార్జీలు వెంటనే తగ్గించాలి

**సబ్ స్టేషన్ ఎదుట నిరసన వ్యక్తం చేసిన టిడిపి నాయకులు**



పెంచిన విద్యుత్ చార్జీలు వెంటనే తగ్గించాలని ఒంటిమిట్ట తెలుగుదేశం పార్టీ నాయకులు అన్నారు సోమవారం ఒంటమిట్టలోని రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్న సబ్ స్టేషన్ వద్ద రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు రాజంపేట వర్గ ఇన్చార్జ్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చెంగల్ రాయుడు ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు స్థానిక సబ్ స్టేషన్ వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెంచిన విద్యుత్ చార్జీలు వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. అలాగే రాష్ట్రంలో అధికంగా ఆరుసార్లు విద్యుత్ ఛార్జీలు పెంచిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు సైకో పోవాలి బాబు రావాలి అంటూ నినాదాలు చేశారు. రాష్ట్రంలో విపరీతంగా విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలపై అధిక భారాన్ని జగన్ ప్రభుత్వం మోపిందన్నారు అందుకే జగన్ ప్రభుత్వం పోయి తెలుగుదేశం ప్రభుత్వం రావాలని ప్రజలు కోరుకుంటున్నారని రాష్ట్రంలో ఎప్పుడు ఎలక్షన్లు జరిగిన తెలుగుదేశం ప్రభుత్వం రావడం నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావడం ఖాయం అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పెంచిన విద్యుత్ చార్జీలకు నిరసనగా విద్యుత్ సబ్ స్టేషన్ల వద్ద తెలుగు తమ్ముళ్ల నిరసన



రాష్ట్ర తెలుగుదేశం పార్టీ. మార్కాపురం మాజీ శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు పెంచిన విద్యుత్ చార్జీలకు నిరసనగా మార్కాపురం పట్టణం లోని ఏఎంసి మార్కెట్ యార్డ్ వద్ద ఉన్న 33 కెవి విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద పట్టణ తెలుగుదేశం పార్టీ శ్రేణులు నిరసన తెలియజేశారు. అదేవిధంగా పొదిలి పట్టణ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పొదిలి పట్టణంలోని 33 కెవి సబ్ స్టేషన్ వద్ద తమ నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సబ్ స్టేషన్ ల వద్ద నాయకులు మాట్లాడుతూ విద్యుత్ చార్జీలు పెంచనని ఎన్నికల ముందు మాట ఇచ్చి అధికారంలోకి వచ్చిన జగన్ ఇప్పటివరకు ఏడుసార్లు విద్యుత్ ఛార్జీలు పెంచారని సుమారు 50 వేల కోట్ల భారం ప్రజలపై మోపారని ఇప్పుడు రైతుల పొలాలకు స్మార్ట్ మీటర్లు బిగించడానికి కంకణం కట్టుకున్నారని భవిష్యత్తులో రైతుల పాలిట ఉరితాళ్లు గా మారబోతున్నాయని పెంచిన విద్యుత్ ఛార్జీలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సామాన్యుడి నడ్డి విరిచిన జగన్ ప్రభుత్వం : ఇంటూరి



జగన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ నాలుగేళ్లలో 8సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి సామాన్యుడి నడ్డి విరచడాన్ని నిరసిస్తూ నియోజకవర్గ కేంద్రం కందుకూరు పట్టణం లోని కోవూరు రోడ్డు నందు గల 33కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భం గా నియోజకవర్గ ఇన్చార్జి మాట్లాడుతూ సామాన్యుడి ప్రభుత్వముగా గొప్పలు చెప్పుకునే జగన్ రెడ్డి ప్రభుత్వం నాలుగేళ్లలో ఎనిమిది సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి గృహ అవసరాలకు సైతం విద్యుత్ వాడుకునే వినియోగదారులపై పెనుబారం మోపాడు రైతు బాంధవుడుగా గొప్పలు చెప్పుకునే జగన్ రెడ్డి విద్యుత్తు మోటార్లకు మీటర్లు బిగించి రైతుల నడ్డి విరిచాడు. భారత దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా పవర్ హాలిడే ప్రకటించి రాష్ట్రంలో ఉండే పారిశ్రామికవేత్తలను సైతం పారిపోయే విధంగా చేసిన ఘనత జగన్ రెడ్డికే దక్కుతుంది అని అన్నారు జగన్ రెడ్డి తీసుకునే నిర్ణయాల వల్ల ప్రజలు ఈ రాష్ట్రంలో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, రాష్ట్ర బీసీ సెల్ కార్య నిర్వాహ కార్యదర్శి చిలకపాటి మధు, నెల్లూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి గోచిపోతల మోషే, సీనియర్ నాయకులు సుబ్బారావు మరియు రాష్ట్ర .పార్లమెంట్, నియోజకవర్గ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## యువగళం పాదయాత్రకు సంఘీభావం తెలిపిన నాయకులు



తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రలో 66వరోజు అనంతపురం జిల్లా శింగనమాల నియోజక వర్గంలోని పెద్ద మట్లగుంజి గ్రామం నుండి సంఘీభావంగా తెలుగుదేశం పార్టీ ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులు డాక్టర్ నూకసాని బాలాజీ, ఒంగోలు మాజీ శాసనసభ్యులు, దామచర్ల జనార్దన్ రావు, సంతనూతలపాడు తెలుగుదేశం పార్టీ ఇన్ చార్జి, బి.ఎన్. విజయ్ కుమార్, ప్రజానీకం, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



పెరిగిన విద్యుత్ చార్జీలపై హనుమంతునిపాడు మండలం తిమ్మారెడ్డిపల్లి సబ్ స్టేషన్ వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్న తెలుగు తమ్ముళ్లు



నెల్లూరు రూరల్ నియోజకవర్గం అబ్దుల్ అజీజ్ ఆధ్వర్యంలో స్థానిక విద్యుత్ కేంద్రం వద్ద నిరసన కార్యక్రమం.

## రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలపై నిరసన



వెంకటగిరి పట్టణంలోని పాలకేంద్రం వద్ద కరెంట్ సబ్ స్టేషన్ ముందు రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలపై నిరసనగా మాజీ శాసన సభ్యులు, నియోజకవర్గ ఇంఛార్జ్ కురుగొండ్ల రామకృష్ణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటగిరి పట్టణ, రూరల్ అధ్యక్షులు., తిరుపతి పార్లమెంట్ కమిటీ సభ్యులు, అనుబంధ కమిటీ సభ్యులు, రాష్ట్ర అనుబంధ కమిటీ సభ్యులు, టౌన్,మండల కమిటీ సభ్యులు, అనుబంధ కమిటీ సభ్యులు, నియోజకవర్గ అనుబంధ కమిటీ సభ్యులు, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

## ప్రజలపై మోపిన పెనుభారంను తగ్గించాలంటూ నిరసన : వేగేశన

రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజల పై పెనుభారం మోపుతూ జరిగిన విద్యుత్ చార్జీల పెంపును నిరసిస్తూ బాపట్ల నియోజకవర్గ పార్టీ ఇన్‌ఛార్జ్ వేగేశన నరేంద్ర వర్మ పిలుపునిచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా టీడీపి ఇచ్చిన పిలుపు మేరకు బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో చీరాల రోడ్డులో గల విలియం బూత్ కాలేజ్ ఎదురుగా ఉన్న విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద నిరసన కార్యక్రమాలలో పాల్గొన్న వేగేశన మాట్లాడుతూ తక్షణమే మోటర్ లకు స్మార్ట్ మీటర్ల బిగించాలని 2022 లో ఉత్తర్వులు జారీ చేసి రైతుల గొంతు కోయలని చూసారు.కానీ ప్రతిపక్ష పార్టీగా తెలుగుదేశం పార్టీ చేసిన పోరాటం వలన ఆ ప్రయత్నం విరమించారు.ఈ ప్రభుత్వం తక్షణమే స్పందించి ఇప్పటివరకు వివిధ రూపాలలో పెంచిన



విద్యుత్ ధరలను తగ్గించి ప్రజలకు ఉపశమనం కలిగించాలని నరేంద్ర వర్మ డిమాండ్ చేశారు.

చైతన్యరథం

https://www.telugudesam.org/



బహిరంగ కొనుగోళ్లకు రూ.12.200 కోట్లు ఖర్చు చేసారు. ఈ వేసవి కాలములో ప్రజలకు విద్యుత్ అంతరాయము లేకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలి. దానికి తోడు ట్రాన్స్ఫార్మర్లు కాలిపోతే 24 గంటలలోపు వాటిని పునరుద్ధరణ చేయాలి. - బికె పార్ధసారథి, మాజీ ఎమ్మెల్యే

# విద్యుత్ ఛార్జీల పెంపును నిరసిస్తూ ఆందోళనలు



ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్ ఛార్జీల పెంపును నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలకు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ పిలుపునిచ్చింది. సత్యసాయి జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే, పెనుకొండ నియోజకవర్గ ఇంచార్జ్ బి కే పార్ధసారథి ఆధ్వర్యంలో పెనుకొండ పట్టణం, బిటీఆర్ కాలనీ వద్ద ఉన్న విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బికే పార్ధసారథి మాట్లాడుతూ 2014వ సంవత్సరము ముందు లోటు 1.2 మిలియన్ యూనిట్లు లోటు ఉండేది. 2019వ సంవత్సరము నాటికి నారా చంద్రబాబు నాయుడు లోటు నుండి మిగులు విద్యుత్ తెచ్చిన ఘనత మా నాయకుడిది అని తెలిపారు. 2019వ సంవత్సరము నుండి జగన్ ప్రభుత్వం ఇప్పటివరకు 7 సార్లు విద్యుత్ చార్జీలు పెంచి ప్రజల నడ్డివిరుస్తున్నారని తెలిపారు. మోటర్లకు మీటర్లు బిగిస్తే వాటిని పగులకొడతామని బికె పార్ధసారథి హెచ్చరించారు.

### అనంతపురం రూరల్ మండల పరిధిలో



ఈ రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం , ఏడు సార్లు విద్యుత్ ఛార్జీల పెంపును నిరసిస్తూ టీడీపీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా తెలిపిన నిరసనలలో భాగంగా అనంతపురం రూరల్ మండల పరిధిలోని బళ్లారి రోడ్డులో ఉన్న విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద స్థానిక మండల తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి ర్యాలీ గా వెళ్లి నిరసన తెలియజేసిన పరిటాల సునీతమ్మ.

### కురబ్లకోట మండలం ముదివేడు లో..



రాష్ట్రంలో విద్యుత్ చార్జీల పెంపును నిరసిస్తూ మండల కన్వీనర్ వైజి సురేంద్ర ఆధ్వర్యంలో కురబ్లకోట మండలం ముదివేడు లోని సబ్ స్టేషన్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రోజునుండి అనేక సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచడం జరిగిందని దీనిని వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు.

### అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం లో..



రాష్ట్రంలో తీవ్ర విద్యుత్ సమస్యతో రైతంగంతో పాటు అన్ని వర్గాల ప్రజలు పొట్ట ముట్టాడుతున్నారని అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గం ఇంచార్జి ఉమా మహేశ్వర నాయుడు పేర్కొన్నారు. కళ్యాణదుర్గం ఎన్టీఆర్ భవన్ నుంచి ర్యాలీగా 132 కెవిఎ సబ్ స్టేషన్ వరకు ఉమా మహేశ్వర్ నాయుడు ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం సబ్ స్టేషన్ ముందు బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. తర్వాత డిఇ కార్యాలయం ముందు కాసేపు నిరసన చేయగా అధికారి వచ్చి తెదేపా డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందుకున్నారు.

### శ్రీకాళహస్తి నియోజకవర్గంలో..



తొట్టంబేడు మండలం, చియ్యవరం సబ్ స్టేషన్ వద్ద మండల పార్టీ అధ్యక్షులు గాలి మురళీ నాయుడు ఆధ్వర్యంలో నిరసన తెలియజేస్తూ పెరిగినటువంటి కరెంటు చార్జీలను వెంటనే తగ్గించాలని, మోటార్లకు మీటర్లు అనే కార్యక్రమాన్ని రద్దు చేయాలని నినాదాలు చేశారు. ఆనంతరం మండల పార్టీ అధ్యక్షులు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పాదయాత్ర చేస్తూ, రైతే రాజు, రైతు లేనిదే రాజ్యం లేదు, దేశానికి రైతే వెన్నెముక అని కల్లబొల్లి వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన తరువాత అంచెలు అంచెలుగా కరెంటు చార్జీలు పెంచుకుంటూ చరిత్రలో ఎక్కడా లేని విధంగా మోటార్లకు మీటర్లు పేరుతో రైతుల నడ్డి విరిచిన చరిత్ర జగన్ రెడ్డికే దక్కుతుందని గాలి మురళి నాయుడు ఆవేదన వ్యక్తపరిచారు.



### టి సుండుపల్లె మండలంలో..

విద్యుత్ ఛార్జీల పెంపును నిరసిస్తూ సోమవారం నాడు ఉదయం టి సుండుపల్లె మండలం లోని ఉన్న విద్యుత్ సబ్ స్టేషన్ దగ్గర పెంచిన కరెంటు చార్జీలను వెంటనే తగ్గించాలని, వ్యవసాయ రైతులకు మీటర్లు కూడా తొలగించాలని, 57 వేల కోట్లు కరెంటు భారం తగ్గించాలని, 10 లక్షల కోట్లు భూకబ్జాలను వెలికి తీయాలని, సబ్స్టేషన్ ఎదుట నిరసన వ్యక్తం చేశారు.



### ప్రొద్దుటూరు నియోజకవర్గం లో..

ప్రొద్దుటూరు నియోజకవర్గ టిడిపి ఇంచార్జి డా. జి. వి. ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో జగన్ రెడ్డి ప్రభుత్వం లో విద్యుత్ చార్జీల పెంపుదలపై నిరసనగా ప్రొద్దుటూరు నియోజకవర్గం రాజుపాలెం మండలం రాజుపాలెం గ్రామం లో సబ్ స్టేషన్ వద్ద ధర్నా చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, నందమూరి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### ట్రూ ఆఫ్ ఛార్జీల వసూలు నిలిపివేయాలి

ట్రూ ఆఫ్ రూపంలో విద్యుత్తు చార్జీలు ప్రజల నుండి వసూలు చేయడం ఆపాలని జిల్లా తెలుగు దేశం పార్టీ మైనార్టీ కమిటీ అధికార ప్రతినిధి పి. తూముచెర్ల బాబా ఫక్రుద్దీన్ వలి ఒక ప్రకటన లో తెలిపారు. ట్రూ ఆఫ్ ఛార్జీలు ప్రభుత్వమే విద్యుత్తు సంస్థలు కు చెల్లించాలని బాబా ఫక్రుద్దీన్ వలి డిమాండ్ చేశారు.

## భూ కబ్జాలకు పాల్పడిన వారు ఎంతటి వారైనా శిక్షించాలి



తంబళ్లపల్లె ఎమ్మెల్యే ద్వారకనాథ్ రెడ్డి అతని బావమరిది భాను ప్రకాష్ రెడ్డి కిషోర్ రెడ్డి ప్రవీణ్ రెడ్డి డాబా సూరి డాబా అమర్నాథ్ రెడ్డి స్థానిక సర్పంచ్ చెన్నకేశవులు రెడ్డప్ప వెంకటరమణ శేఖర్ ప్రసాద్ వీళ్ళందరూ కలిసి భూకబ్జాలు చేయడం మొదలుపెట్టారు.వాళ్లు వాళ్ల పొలంలో పనులు చేసుకుంటూ ఉంటే అక్కడికి రాళ్లు కత్తులు తీసుకెళ్లి భయభ్రాంతులకు గురిచేసి ముసలి వాళ్లు ఆడవాళ్లు అని చూడకుండా కొట్టి ఆ భూమిని లాక్కోవాలని చూశారు. వాళ్లు ఏమి చేయాలో తెలియక ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని బి కొత్తకోట పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఫిర్యాదు చేయడం జరిగింది... అలాగే తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి అయిన జి శంకర్ యాదవ్‌కి కూడా తెలియజేయడం జరిగింది ఆయన వెంటనే కలగజేసుకుని బి.కొత్తకోట ఎస్సై రామ్మోహన్‌తో మాట్లాడి భూ కబ్జాలకు పాల్పడిన వారు ఎంతటి వారైనా శిక్ష పడాలని వారికి సూచిస్తూ వత్తిడి తెస్తూ ఎప్పటికప్పుడు బి కొత్తకోట ఎస్సై గారితో జి శంకర యాదవ్ గారు మాట్లాడుతూ వారిని అరెస్టు చేసేలా చేయడం జరిగింది.



మైదుకూరు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ శ్రీ పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశాల మేరకు ఖాజపేట మండలం రావులపల్లె పంచాయతీ పాటిమీదపల్లెలో ఇదేం ఖర్మ - మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల కన్వీనర్ లక్ష్మిరెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ సుబ్బయ్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

వైసీపీ నేతల మెప్పు కోసం తప్పుడు కేసులు బనాయిస్తూ, మహిళలని చూడకుండా వేధిస్తున్న ప్రతీ ఒక్కరూ చట్టం ముందు నిలబడే రోజు దగ్గరలోనే ఉంది. కళ్యాణి గారికి టిడిపి అండగా ఉంది. మీకెవరు మద్దతు వస్తారో చూస్తాం.

- నారా లోకేశ్, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి



## కక్ష సాధింపుతోనే రామోజీరావుపై కేసులు: బండారు



అసమర్థపాలన ఆఖరి అంకానికి చేరినా జగన్మోహన్ రెడ్డి పైశాచికత్వం ఇంకా తగ్గలేదని, ఇసుక, మద్యం, ఖనిజాలు, ఇతర సహజ వనరులన్నీ దోచుకుంటూ లక్షలకోట్లు కొల్లగొడుతున్న జగన్, అతని ప్రభుత్వం సిగ్గు, శరంలేకకుండా భారతదేశం గర్వించదగ్గ ప్రముఖుడైన రామోజీరావుని తప్పుపట్టడం చూస్తుంటే ఏనుగువెళ్తుంటే, కుక్కలు అరిచినట్టుగా ఉందని టీడీపీ సీనియర్ నేత, మాజీమంత్రి బండారుసత్యనారాయణమూర్తి ఎద్దేవాచేశారు. రామోజీరావు కంపెనీలు, వ్యాపారాలు జగన్ కంపెనీలు వ్యాపారాల్లా అవినీతిసొమ్ముతో రాత్రికిరాత్రి పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చినవి కావాన్నారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ....

"రామోజీరావుకి దేశంలోనే మంచిపేరుంది. వ్యాపారవేత్తగా, సినీనిర్మాతగా, ఈనాడు, మార్గదర్శి, రామోజీఫిల్మ్ సిటీ నిర్వాహకుడిగా ఎంతో గొప్పపేరు ప్రఖ్యాతులు గడించారు. మార్గదర్శి సంస్థను ఎన్నోఏళ్ల నుంచి సమర్థవంతంగా చిన్న ఫిర్యాదులేకుండా నిర్వహిస్తూ, రూ.2లక్షలమంది వినియోగదారుల మన్ననలతో రూ.3వేలకోట్లకు పైగా డిపాజిట్లు సేకరించారు. రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కూడా రామోజీరావుని, ఆయన వ్యాపారాల్ని తప్పుపట్టారు. కానీ చివరకు ఏమీ సాధించలేకపోయారు. కేవలం కక్షసాధింపులు, తనఅవినీతిని, అరాచకాలను బయటపెడుతున్నాడనే జగన్ రామోజీరావుపై, ఆయన సంస్థలపై తప్పుడుకేసులు పెట్టించాడు. మార్గదర్శి వినియోగదారులకు ఆసంస్థ చెల్లించాల్సింది రూ.1450కోట్లు అయితే, డిపాజిట్లుతాలూకా సొమ్ము రూ.2,750కోట్లు ఉంది. అదనంగా నిల్వసొమ్ముఉంటే కావాలనే చెల్లింపులు ఎగ్గొడుతున్నట్టు జగన్ అతనిప్రభుత్వం రామోజీరావుపై, ఆయనమార్గదర్శి సంస్థపై బురదజల్లుతోంది. ఒక్కరోజు కూడా ఆలస్యం చేయకుండా డిపాజిట్ దారులకు మార్గదర్శిసొమ్ము చెల్లిస్తుంది. మార్గదర్శిలో చిట్ కట్టిన సభ్యుడిగా ఆసంస్థకు వచ్చేలాభాల్లో కొంతభాగాన్ని తాను పొందాను. రామోజీరావు వ్యాపా రాలు జగన్ మాదిరి దొంగవ్యాపారాలు కావు. రామోజీరావు కంపెనీలు, సంస్థలు జగన్ కంపె నీల్లా సూట్ కేస్ కంపెనీలు, అవినీతిసొమ్ముతో పుట్టగొడుగుల్లా రాత్రికిరాత్రి పుట్టుకొచ్చినవి కావాన్నారు.

## అక్కసుతోనే మార్గదర్శిపై తప్పుడు కేసులు: పత్తిపాటి



జగన్ పుట్టకముందే మార్గదర్శి సంస్థ ప్రారంభమైందని, తన అవినీతి, అక్రమాలు, దోపిడీని రామోజీరావు బయటపెడుతున్నాడన్న అక్కసుతోనే జగన్ మార్గదర్శిపై తప్పుడుకేసులు పెట్టించారని మాజీ మంత్రి పత్తిపాటి పుల్లారావు ఆరోపించారు. మంగళగిరిలో ఆయన మీడియాతో మాట్లాడుతూ... " జగన్ మాటలు నమ్మేపరిస్థితిలో ప్రజలులేరు. జగన్ పుట్టకముందే మార్గదర్శి సంస్థ ప్రారంభమైంది. ప్రభుత్వంచేస్తున్న దుర్మార్గాలు, అరాచకాలు, జగన్ అవినీతిని బయటపెడుతూ ప్రజల్ని చైతన్యవంతుల్ని చేస్తున్నారన్న అక్కసుతోనే రామోజీరావుపై, మార్గదర్శిపై తప్పుడుకేసులుపెట్టారు. దేశవ్యాప్తంగా మార్గదర్శి సంస్థ కార్యకలాపాలు సాగుతున్నాయి. దానిలో తప్పులు జరుగుతున్నట్టు జగన్ ప్రభుత్వానికి ఎక్కడైనా ఒక్కఫిర్యాదు అందిందా? తాను జైలుకువెళ్లివచ్చాడు కాబట్టే, జగన్ రామోజీరావులాంటి వ్యక్తిని కూడా దోషిగా చూపాలని చూస్తున్నాడు. రామోజీరావు మార్గదర్శకత్వంలో, శైలజాకిరణ్ మార్గదర్శి సంస్థను సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు. మార్గదర్శిని నమ్మిన ఖాతాదారులకు ఏనాడూ ఎలాంటి ఇబ్బందిలేకుండా సదరుసంస్థ కార్యకలాపాలు సాగుతున్నాయి. జగన్‌కు రోజులు దగ్గర పడ్డాయికాబట్టే ఇలాంటి దుర్మార్గపు ఆలోచనలకు తెగబడుతున్నాడు. రాజశేఖర్ రెడ్డి హయాంలోకూడా ఉండవల్లి అరుణ్ కుమార్‌ని అడ్డంపెట్టుకొని, మార్గదర్శిపై తప్పుడు ఆరోపణలు చేశారు. కానీ చివరకు దేనిని నిరూపించలేక చేతులేత్తేశారు. ఇప్పుడు జగన్ కూడా చివరకు పరాభవం మూటకట్టుకోకతప్పదు. జగన్‌కు, అతని ప్రభుత్వానికి పతనం ప్రారంభమైంది కాబట్టే రామోజీరావు లాంటి గొప్పవ్యక్తితో పెట్టుకున్నాడు. తాను తీసుకున్నగోతిలో జగన్మోహన్ రెడ్డే పడబోతున్నాడు. రామోజీరావు సామాజికవర్గంపై జగన్ కక్షసాధింపులకు పాల్పడుతున్నాడు అనడానికి మరోనిదర్శనం అమర్ రాజాసంస్థను రాష్ట్రంనుంచి తరిమి కొట్టడమే. రాష్ట్రప్రజలు జగన్మోహన్ రెడ్డిని ఎప్పుడు ఇంటికి పంపిద్దామా..రాక్షసపాలన నుం చి రాష్ట్రానికి ఎప్పుడు విముక్తి కలిగిద్దామా అని ప్రజలు ఎదురుచూస్తున్నారు." అని ఆయన అన్నారు.

## కల్యాణి అక్రమ అరెస్ట్ రాష్ట్రంలో రాక్షస పాలనకు నిదర్శనం- కె.అచ్చెన్నాయుడు



మూల్పూరి కల్యాణి అక్రమ అరెస్టు రాష్ట్రంలో రాక్షస పాలనకు నిదర్శనమని టిడిని రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు ప్రతికా ప్రకటన విడుదల చేశారు." తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మూల్పూరి సాయి కల్యాణి అక్రమ అరెస్ట్‌ను ఆయన తీవ్రంగా ఖండించారు. జగన్ అవినీతి, రాక్షస పాలనను ప్రశ్నిస్తే.. మహిళ అని కూడా చూడకుండా అక్రమంగా హత్యాయత్నం కేసు నమోదం చేయడం దుర్మార్గం. బెడ్ రూంలోకి చొరబడి ఉగ్రవాదిలా అరెస్ట్ చేయడం రాజారెడ్డి రాజ్యాంగానికి నిదర్శనం. జగన్ మెప్పు కోసం పోలీసులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. వైసీపీ నేతల అవినీతి, దమనకాండ రోజురోజుకూ పెరిగిపోతోంది. ప్రశ్నించిన ప్రతిపక్ష నేతలనే లక్ష్యంగా చేసుకుని అణచివేతకు పాల్పడుతున్నారు. అక్రమంగా అరెస్ట్ చేసిన మూల్పూరి సాయి కల్యాణిని తక్షణమే విడుదల చేయాలి. అక్రమ కేసులను ఉపసంహరించుకోవాలి. లేనిపక్షంలో మహిళలు తగిన బుద్ధి చెబుతారని" ప్రకటనలో పేర్కొన్నారు.

# కార్మిక దీక్ష దినం గా మేడే





టీ యన్ టీ యు సి రాష్ట్ర విస్తృతస్థాయి సమావేశం తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో కార్మిక దీక్ష దినంగా మేడేను రాష్ట్ర వ్యాప్తంగా జరపాలని తీర్మానించారు. అందుకు తగ్గ ఏర్పాట్లు చేయాలన్నారు. పలువురు టిడిపి నేతలు ప్రసంగించారు. ఈ సమావేశానికి టీ యన్ టీ యటీ రాష్ట్ర అధ్యక్షులు గొట్టుముక్కల రఘురామరాజు అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధులు గా ఎమ్మెల్సీ అశోక్ బాబు, నాలెడ్జ్ సెంటర్ ఇంచార్జి మాల్యాద్రి, పార్టీ అధికార ప్రతినిధి సయ్యద్ రఫీ, టి యన్ టి యు సి గౌరవ అధ్యక్షులు శేషగిరిరావు హాజరయ్యారు.

ఈ సందర్భంగా అశోక బాబు మాట్లాడుతూ టి యన్ టి యు సి ని నియోజకవర్గం నుండి రాష్ట్ర స్థాయి వరకు పటిష్టం చేయాలన్నారు. అన్ని ప్రాంతాలలో టి యన్ టి యు సి సదస్సులు, వర్క్ షాపులు నిర్వహించి నాయకులకు, కార్యకర్తలకు శిక్షణ ఇస్తామన్నారు. వచ్చే ఎన్నికల్లో జగన్ ప్రభుత్వాన్ని ఓడించటంలో టి యన్ టి యు సి కీలక పాత్ర పోషించాలన్నారు.

టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి, టీడీపీ నాలెడ్జి సెంటర్ ఇంచార్జి గురజాల మాల్యాద్రి మాట్లాడుతూ జగన్ దేశంలోనే అత్యంత పెద్ద సంపన్నుడని, నేను పేద వాడనని అబద్దాలు చెపుతున్నాడని, ఎన్నికలకు ముందు కూడా ఇలాగే అబద్దాలు చెప్పి ప్రజలను నమ్మించి అధికారం లోకి వచ్చాడని, ఇసుకలో, మద్యం లో, మైనింగ్ లో అవినీతికి పాల్పడి లక్షల కోట్లు దోచుకున్నాడని, చంద్రబాబు కార్మికుల సంక్షేమం కోసం అమలు చేసిన పథకాలను రద్దు చేసి కార్మిక ద్రోహి అని ఆయన ఆరోపించారు.

టీడీపీ అధికార ప్రతినిధి సయ్యద్ రఫీ మాట్లాడుతూ జగన్ రెడ్డి అధికారంలోకి రావటం కార్మికరంగానికి ఒక శాపం మారిందన్నారు. ఇసుకను ఆపేసి భవన నిర్మాణ కార్మికుల జీవితాలను కష్టాల్లోకి నెట్టాడని అన్నారు. చంద్రన్న భీమాను ఆపేసి కార్మికులకు అన్యాయం చేసాడని అన్నారు. వచ్చే ఎన్నికలల్లో జగన్ చిత్తు చిత్తూ ప్రజలు ఓడిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

శేషగిరిరావు మాట్లాడుతూ కార్మిక నాయకులు అందరూ యూనియన్ల నిర్మాణం చెయ్యాలి అన్నారు. కార్మిక వర్గం మొత్తం ఏకమై జగన్‌ను ఓడించాలన్నారు.

రఘురామరాజు ఆయన మాట్లాడుతూ నాలుగు సంవత్సరాల జగన్మోహన్ రెడ్డి పరిపాలన కార్మికులను కార్మికుల కుటుంబాలను రోడ్డులో పడే వేసిన విధంగా కొనసాగిందని, అన్ని రకాల కార్మికులు అనేక రకాలుగా జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఎన్నికల సమయంలో నేనున్నాను నేను విన్నాను అన్న అధికారంలోకి వచ్చిన తర్వాత జగన్మోహన్ రెడ్డి కార్మికుల జీవితాలతో ఆటలాడుకున్నాడన్నారు. జీవో నెంబర్ 1 ద్వారా కార్మికుల గొంతు నొక్కాలని ఈ రాష్ట్ర ప్రభుత్వం చూస్తుందని అందుకోసమే జీవో నెంబర్ ఒకటి కి వ్యతిరేకంగా టీ యన్ టి యు సి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అందువలన కార్యక్రమం నిర్వహించామని ఆయన తెలిపారు కార్మిక దీక్ష దినం మేడేను పెద్ద ఎత్తున టీ యన్ టీ యు సి ఆధ్వర్యంలో నిర్వహించాలని రాష్ట్రవ్యాప్తంగా దానికి సంబంధించిన ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ సమావేశంలో టి యన్ టి యు సి రాష్ట్ర కమిటీ సభ్యులు, పార్లమెంటు అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి లు అసెంబ్లీ కమిటీల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి లు పాల్గొన్నారు

# సంపాదకీయం

పార్టీ పాటలు

## సర్పంచులు ఉత్సవ విగ్రహాలు

వైసిపి పాలనలో అన్ని వ్యవస్థల మాదిరిగానే పంచాయతీరాజ్ సంస్థలు కూడా చిన్న భిన్నమయ్యాయి. ముఖ్యంగా జగన్ ప్రభుత్వం గ్రామపంచాయతీలను నిలువునా మంచేసింది. స్థానిక సంస్థలకు వచ్చిన నిధులను ఇతర అవసరాలకు వాడుకోవడంతో గ్రామపంచాయతీలు వట్టి పోయాయి. రాష్ట్రంలోని గ్రామ పంచాయతీలో ఆర్థిక సంఘం నిధులు ఖర్చు చేయకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వం యూసీలు సమర్పించలేకపోయింది. దీనితో 2022-23 సంవత్సరానికి రావాల్సిన ఆర్థిక సంఘం నిధులు రూ.2010 కోట్లు ఇవ్వకుండా నిలిపి వేసారు. ఈ నిధులు నెలాఖరులోపు రాకపోతే ఇక ఆశ వదులుకోవాల్సిందేనని అధికార యంత్రాంగం అంటున్నది. గ్రామపంచాయతీలకు 2019-20 సంవత్సరానికి రూ. 2118 కోట్లు. 2020-21 సంవత్సరానికి రూ. 1837 కోట్లు, 2022 సంవత్సరానికి రూ.1917 కోట్లు రాష్ట్ర సర్కార్ వాడేసుకోవడం వల్ల పంచాయతీలు కేంద్రం దృష్టిలో బ్లాక్ లిస్టులో పడ్డాయని అంటున్నారు. దీంతో పాటు మరొక ఆర్థిక సంఘాన్ని ఏర్పాటు చేయకపోవడంతో కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది నిధులు విడుదలకు మెలిక పెట్టిందని చెబుతున్నారు. ఆర్థిక సంఘాన్ని ఏర్పాటు చేసేదాకా నిధులు ఇవ్వబోమని కేంద్ర అధికారులు చెప్పినట్లు సమాచారం. దీనితో సర్పంచ్‌ల మీద బండ పడింది. తాగునీటి అవసరాలకు సైతం తమ జేబులో నుంచి డబ్బు ఖర్చు చేయాల్సిన వస్తుందని సర్పంచ్‌లు లబోదిబోమంటున్నారు. గ్రామ పంచాయతీల నిధులు పంచాయతీలకు ఇవ్వాలని రాష్ట్రవ్యాప్తంగా సర్పంచ్ లు పార్టీలకతీతంగా పోరు బాట పెట్టారు. సొంత పార్టీ సర్పంచ్‌లే నిరసనలు తెలిపిన జగన్ సర్కార్ పట్టించుకోలేదు. రాష్ట్రంలో పోరాటాలు చేసి అవమానాల పాలైన సర్పంచులు కేంద్రం గడప తొక్కి తమ వేదనను వెళ్ళ గక్కారు అయినా వైసీపీ సర్కార్ స్పందించకపోవడంతో కొంత మంది సర్పంచులు హైకోర్టును కూడా ఆశ్రయించారు. అధికారపక్షం, ప్రతిపక్షాలకు చెందిన సర్పంచ్‌లు వేరు వేరు సంఘాలు పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వంతో పోరాటాలకు దిగారు. ఇక్కడ కూడా వైసిపి పెద్దలు విభజించు పాలించు విధానాన్ని తెరపైకి తెచ్చింది. 175 నియోజకవర్గాల నుంచి ఒక్కొక్క సర్పంచ్‌ని పిలిపించుకొని వైసీపీకి అనుబంధంగా మరో సర్పంచ్‌ల సంఘాన్ని ఏర్పాటు చేశారు. దీనితో వైసిపిపై సానుభూతితో ఉన్న సర్పంచ్‌లు సైతం మండిపడుతున్నారు. ఇప్పటి వరకు ఈ సర్కారుకు వంత పాడమని, ఇక నుంచి గ్రామాల్లో తడాఖా ఏమిటో చూపిస్తామని హెచ్చరిస్తున్నారు. గ్రామ పంచాయతీల నిధులు సర్కార్ నుంచి రాబట్టే వరకు వెనుకాడేది లేదని సర్పంచ్‌ల సంఘాలు పట్టుదలతో ఉన్నాయి. గ్రామపంచాయతీల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఒక్క పైసా విడుదల చేయకపోగా కేంద్రం నుంచి వచ్చిన ఆర్థిక సంఘం నిధులను యధేచ్ఛగా వాడేసుకుంటుంది. ఆర్థిక సంఘం నిధులు తమకు అందడమే లేదని సర్పంచ్ లు గగ్గోలు పెడుతున్నారు. ఈ నాలుగేళ్లలో ఏపీలోని గ్రామపంచాయతీలకు రూ. 76 59 కోట్ల రూపాయలు ఇచ్చినట్టు కేంద్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి రాజ్యసభ సాక్షిగా ఇటీవల చెప్పారు. అయితే పంచాయతీ ఖాతాలో మాత్రం ఆ డబ్బులు కనిపించడం లేదని, సిఎఫ్ఎంఎస్ అకౌంట్లో జీరో బ్యాలెన్స్ చూపెడుతున్నాయని సర్పంచ్‌లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అంటే ఈ నిధులను రాష్ట్ర ప్రభుత్వం వాడేసుకుందన్న విషయం అక్షరాల సత్యమన్న మాట.

## రెండో వారం కూడా హుషారుగా స్టాక్ మార్కెట్లు


చెరుకూరి కుటుంబరావు

ఆర్బిఐ వడ్డీరేట్లు 6.4 శాతం నుంచి 6.5% పెంచి ఆర్థిక పురోగమనలో ఆశ్చర్యంగా ముందడుగు వేయడం. తయారీ, సేవా రంగంలో ఆశించిన దానికంటే పురోగతి కనిపించడం, ఆటో రంగం లో నెలవారి అమ్మకాల జోరు, బ్యాంకులు, బ్యాంకింగేతర ఆర్థిక సంస్థల నాలుగో త్రైమాసిక ఫలితాలు ఉత్సాహంగా ఉండడంతో స్టాక్ మార్కెట్లు రెండో వారంలో కూడా లాభాల బాటలో పయనించాయి. సెన్సెక్స్ 841 పాయింట్లు లేదా ఒకటి 1.4% పెరిగి 59,833 పాయింట్లకు ఎగబాగింది. అలాగే నిఫ్టీ 239 పాయింట్లు లేదా 1.4%, 17,559కి చేరింది. విస్తృత పరిధి కలిగిన మార్కెట్లలో నిఫ్టీ, మిడ్ క్యాప్ స్మాల్ క్యాప్ సూచిలు వరుసగా ఒకటి, రెండు శాతం పెరిగాయి. అమెరికన్ డాలర్స్ సూచీలు ఆశాజనకంగా లేకపోవడం అమెరికన్ డాలర్ తో పోల్చుకుంటే రూపాయి మారకపు విలువ 81.84 సాయికి చేరటంతో విదేశీ మదుపరులు అంతకుముందు వారంలో పెట్టిన పెట్టుబడులు రూ.2,243 కోట్లుగా ఉంటే గత వారంలో మరో రూ.1, 600 కోట్లకు కొత్తగా పెట్టుబడులు తరలించారు. స్టాక్ మార్కెట్లలో మదుపరులు దృష్టి నాలుగవ త్రైమాసిక ఫలితాలు పై కేంద్రీకృతమై ఉంది. నాలుగవ త్రీమాసిక ఫలితాలు ఆశాజనకంగా ఉంటాయా లేదా అని మదుపరులు తీవ్రంగా ఆలోచిస్తున్నారు. ఆర్బీఐ విధానపరమైన ఆర్.బి.ఐ విధానపరమైన సమావేశంలో గవర్నర్ మాట్లాడుతూ 2023బి 24 ఆర్థిక సంవత్సరంలో ద్రవ్యోల్బణం ఒక మాదిరిగా ఉండవచ్చునని సూచించారు. దానిని అరికట్టడానికి కేంద్ర ప్రభుత్వం సర్వశక్తుల కృషి చేస్తుందని ఆయన అన్నారు. రష్యా తో సహా చమురు ఎగుమతి దేశాల సమాఖ్య, దాని మిత్రదేశాలు ఉత్పత్తిలో కోత విధించాలని నిర్ణయించడంతో అంతర్జాతీయ క్రూడ్ ఆయిల్ ధరలు వీపరీతంగా పెరిగాయి. ఆయిల్ ధరలతో పాటు బంగారం ధరల సంవత్సరంలో అత్యధిక స్థాయికి చేరటం గమనించదగ్గ విషయం. దక్షిణ చైనా సముద్ర తీర ప్రాంతంలో తైవాన్ చుట్టూ చైనా సైనిక విన్యాసాలతో ఉక్రెయిన్ వంటి పరిస్థితులు నెలకొన్న వచ్చునని భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. తైవాన్ లో వచ్చే సంవత్సరం జరిగే అధ్యక్ష ఎన్నికలపై చైనా కన్నేసిందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. చైనాతో స్నేహ సంబంధాలు కొనసాగించే కుయోమిటాంగ్ లేదా నేషనల్ లిస్ట్ పార్టీల అభ్యర్థులకు ఉతం ఇవ్వాలని చైనా భావిస్తోంది. స్టాక్ మార్కెట్లలో మరో స్వ ల్ప పమైన వారం రాబోతున్నది. శుక్రవారం నాడు అంబేద్కర్ జయంతి కావడంతో మార్కెట్లకు సెలవు దినం. ఆ ప్రభావం నాలుగవ త్రైమాసిక ఫలితాలపై పడవచ్చునని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. గత ఆరేళ్లలో బంగారం ధరలు బాగా పెరిగాయి. గత వారంలో అయితే బంగారు ధరలు మరింతగా పెరిగి తారస్థాయికి చేరాయని చెప్పవచ్చు. ఈ సంవత్సరంలో స్టాక్ మార్కెట్లలో షేర్ల ధరలు స్థిరంగా ఉంటే బంగారం ధరలు మాత్రం 10 గ్రాములు రూ.54,790 నుంచి రూ. 62, 820 రూపాయలకు పెరిగింది బంగారం మదుపరులను ఊరిస్తూ ఉంటుంది. బంగారం చౌక ధరలకు దొరుకుతుందని మదుపరులు ఎప్పుడూ భావిస్తూ ఉంటారు.ఈ తొందరపాటులోనే బంగారంపై ఎక్కువ పెట్టుబడులు పెడుతుంటారు. అయితే ఇక్కడ గమనించవలసిన విషయం ఏమిటంటే ఏ కారణాల వల్ల బంగారం ధరలు పెరుగుతున్నాయి అన్నది బాగా ఆలోచించవలసిన విషయం.

## రాజకీయాలలో రాణించేందుకు పంచ సూత్రాలు !

రాజకీయాలు సమాజాన్ని అత్యంత ప్రభావితం చేస్తాయి. సమాజాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తాయి. అధికారంలో ఉన్న నాయకున్ని బట్టి పురోగమనం జరుగుతుంది. స్వార్థ పరులకు అధికారం వస్తే తిరోగమనం తప్పదు.అందుకే సమాజ శ్రేయస్సును కాంక్షించే వారు ప్రత్యక్షంగానో, పరోక్షంగానో రాజాకీయాలలో పాల్గొనాలి. సమాజానికి సేవ చేయాలని భావించే వారు రాజకీయ పార్టీలలో చేరి తమ వంతు కృషి చేయాలని భావిస్తుంటారు. కొందరు రాజకీయాల పట్ల అభిరుచి పెంచుకుంటారు. అయితే కేవలం ఆలోచన ఉంటేనే సరిపోదు. కొన్ని లక్షణాలను సంతరించుకుని, సూత్రాలు పాటిస్తే తప్ప రాజకీయాలలో రాణించడం కష్టం. రాజకీయాలలో అనుకున్న లక్ష్యాన్ని సాధించడానికి పంచ సూత్రాలు దోహదపడుతాయి.వాటిని పాటిస్తేనే మంచి ఫలితాలు సిద్ధిస్తాయి.లెక్కల్లో సూత్రాలు ఉన్నట్టే రాజకీయాల్లోనూ కొన్ని సూత్రాలు ఉన్నాయి. వాటిని విజయానికి పంచసూత్రాలు అంటారు. అందులో మొదటిది వ్యూహం రచన. వ్యూహంలో లక్ష్యం, ప్రణాళిక, సాధన మార్గం ప్రదానం. వ్యూహం లేని రాజకీయం గురిలేని బాణం లాంటిది. నాయకుడు, కార్యకర్త అన్న తేడా లేకుండా ప్రతి స్థాయిలోనూ వ్యూహాత్మకంగా వ్యవహరించాలి. అవగాహన, సామాజిక స్పృహ, అనుభవం, సిద్ధాంతం, శాస్త్రీయత తోడయినప్పుడే వ్యూహం పరిపుష్టం అవుతుంది. అయితే వ్యూహ రచనలో చాలా అంశాలను పరిగణలోకి తీసుకోవాలి. రాగ ద్వేషాలకు స్వార్థ ప్రయోజనాలకు అతీతంగా వాస్తవికంగా ఆలోచించాలి.రెండవ సూత్రం సమాచార సేకరణ. తగిన సమాచారం ఉన్నప్పుడే మనకు తగిన వ్యూహం, మార్గాలు స్ఫురిస్తాయి. సమాచారం లేకుండా రాజకీయం చేయడం గుడ్డెద్దు చేలో పడినట్టు ఉంటుంది. చాలా మంది నాయకులు, కార్యకర్తలు సమాచార లోపం వల్ల చతికిల పడుతుంటారు. సమగ్రమైన సమాచారం సేకరించి విశ్లేషించి నపుడే మాత్రమే మార్గం కనిపిస్తుంది. అయితే మన దృష్టికి వచ్చిన ప్రతి సమాచారం నిజం అనుకోవడానికి వీలు లేదు.దానిని జల్లెడ పట్టి, గాలించి వాస్తవాలను గ్రహించాలి. మూడవ సూత్రం ప్రచారం. రాజకీయాలలో ప్రచారానికి అత్యంత ప్రాదాన్యత ఉంది. ఒక విధంగా చెప్పాలంటే ప్రచారమే ఆయుధం. మనకు అనుకూలంగా భావ నిర్మాణం చేయడానికి ప్రచారమే చక్కని మార్గం. దీనికి రకరకాల మాధ్యమాలు తోడ్పడుతాయి. సాంకేతిక ప్రగతి సాధించిన ప్రస్తుత తరుణంలో సోషియల్ మీడియా అరిచేతిలో అణుబాంబు లాగ ఉపయోగ పడుతుంది. అయితే దీనికి సాంకేతిక పరిజ్ఞానంతో పాటు భాషపై పట్టు, రాయడంలో నేర్పు, మాటలల్లో చతురత నైపుణ్యం అవసరం. నాలుగవది నిర్మాణం. నాయకుడు అయినా, కార్యకర్త అయినా ఒకరే అన్నీ చేయడం సాధ్యం కాదు. బృందనిర్మాణం చాలా అవసరం. దీనినే క్యాడర్ నిర్మాణం అని ఎక్కువగా అంటుంటారు . కార్యకర్తల బృందం బలంగా ఉన్నప్పుడే పార్టీ అన్ని ఆటుపోట్లు తట్టుకుని నిలబడుతుంది. కార్యకర్తల నిర్మాణం విస్మరించిన పార్టీలు లేదా నాయకులు ఎక్కువగా నష్టపోతున్నారు. కాబట్టి సమర్థవంతమైన కార్యకర్తల నిర్మాణం పై అన్ని స్థాయిల్లో దృష్టి పెట్టాలి. ఆఖరిది పోరాటం. అంగట్లో అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని అన్నట్టు అన్ని వసరులు, అవకాశాలు ఉన్నప్పటికీ పోరాటంలో వెనుక బడితే ఓటమి వెంట బడుతుంది. కాబట్టి నాయకులు, కార్యకర్తలు నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడాలి. ప్రజల మధ్య ఉన్న వారికే మద్దతు లభిస్తుంది. కొందరు పోరాటం మాని ప్రలోభాలను నమ్ముకుని అదే రాజకీయం అనుకుంటారు.ఇలాంటి వారు తాత్కాలికంగా లాభ పడినప్పటికీ దీర్ఘకాలం రాజకీయాలలో మన లేరు. విశ్వసనీయత, నిజాయితీ కల నాయకులనే ప్రజలు ఎక్కువగా ఆదరిస్తారు. కాబట్టి పైరవీలు చేసి, ఫోటోలకు పోజులు ఇచ్చి పార్టీని, ప్రజలను మభ్యపెట్టి మంచిది కాదు.


డాక్టర్ ఎన్ బి సుధాకర్‌రెడ్డి,
రాష్ట్ర అధికార ప్రతినిధి

ప్రజావాణి

చైతన్యరథం

https://www.telugudesam.org/



"జగన్ పాలనలో ఈ రాష్ట్రంలో మహిళలపై ఎన్నో అఘాయిత్యాలు, అత్యాచారాలు జరిగాయి. జగన్ పాలనతో మహిళలకు రక్షణ కరువైంది. మహిళల ఓట్లతో అధికారంలోకి వచ్చిన జగన్, మహిళలకు రక్షణ లేకుండా చేశారు. - పీతల సుజాత, మాజీ మంత్రి

# విద్యుత్ స్థితిగతులపై శ్వేతపత్రం విడుదల చేయాలి: కన్నా

రాష్ట్ర విద్యుత్ రంగం స్థితిగతులు, విద్యుత్ కొనుగోళ్లు, ప్రజలపై పడిన భారంపై పూర్తివాస్తవాలతో వైసీపీప్రభుత్వం తక్షణమే శ్వేతపత్రం విడుదలచేయాలని టిడిపి నేత కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. విద్యుత్ రంగాన్ని అడ్డుపెట్టుకొని ముఖ్యమంత్రి సాగించిన దోపిడీ ప్రజలకు తెలియాలంటే, తక్షణమే సీబీఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ప్రతిపక్షనేతగా ఉన్నప్పుడు ప్రజల్ని తప్పుడు హామీలతో నమ్మించిన జగన్మోహన్ రెడ్డి, అధికారంలోకి వచ్చాక రాష్ట్రాన్ని సర్వనాశనం చేశాడని, రాష్ట్ర విద్యుత్ రంగాన్ని కోలుకోలేని విధంగా దెబ్బతీశాడని, చంద్రబాబు 2014లో ముఖ్యమంత్రి అయ్యేనాటికి రాష్ట్ర విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 9529 మెగావాట్లుగా ఉంటే, 2019నాటికి దాన్ని19,080 మెగావాట్లకు పెంచి, ఏపీని మిగులు విద్యుత్ రాష్ట్రంగా మార్చారని ఆయన తెలిపారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ....

"చంద్రబాబు మిగులు విద్యుత్ రాష్ట్రాన్ని అప్పగిస్తే, ఈ నాలుగేళ్లలో జగన్ విద్యుత్ రంగాన్ని సర్వనాశనం చేశాడు. చంద్రబాబు విద్యుత్ ఛార్జీలుపెంచకుండా, ప్రజలపై డిస్కంలపై భారం లేకుండా చేశారు. కానీ జగన్మోహన్ రెడ్డి 4ఏళ్లల్లో ఒక్కమెగావాట్ విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం పెంచకుండా, 7సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి, రూ.17,093 కోట్ల భారాన్ని ప్రజలపై, పారిశ్రామిక వేత్తలపై మోపాడు. తన అవినీతికోసం విద్యుత్ డిస్కంలకు రూ.34,776కోట్ల బకాయిల భారం మోపాడు. పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా తెచ్చిన అప్పులు, హిందుజా సంస్థకు చెల్లించేందుకు



చేసిన అప్పులు రూ.37,495కోట్లు. తన కమీషన్లు, అక్రమార్జన కోసమే జగన్ ఈ విధంగా విద్యుత్ రంగాన్ని ఛిన్నాభిన్నం చేశాడు.

కేంద్ర ప్రభుత్వ సంస్థల నుంచి యూనిట్ విద్యుత్ రూ.5లకు లభిస్తుంటే, వాటినికాదని జగన్ ప్రైవేట్ సంస్థలనుంచి యూనిట్ విద్యుత్ రూ.9లకు కొంటూ రూ.6వేలకోట్ల కమీషన్లు దండు కున్నాడు. 2014కు ముందు రూ.61వేలు ఉండే ట్రాన్స్ ఫార్మర్ ధరను జగన్ రూ.1,30,00 0లకు పెంచాడు. దానివల్ల జగన్ తన బినామీ కంపెనీ అయిన షిర్డిసాయి ఎలక్ట్రికల్స్‌కు లబ్ధి చేకూర్చాడు. వ్యవసాయ విద్యుత్ వినియోగాన్ని రైతులకు అందుబాటులో ఉంచకుండా, మీటర్లకు స్మార్ట్ మీటర్లు పెట్టేందుకు జగన్ ప్రభుత్వం సిద్ధమైంది. అలానే తనకేసుల మాఫీ కోసం రాష్ట్రంలోని సోలార్ విద్యుత్ కాంట్రాక్టలను గంపగుత్తగా అదానీకంపెనీకి అప్పచెప్పారు.

జగన్ ప్రభుత్వం ఇప్పటికే రూ.9లక్షలకోట్ల అప్పులుచేసింది. 4ఏళ్లల్లో మూడు బడ్జెట్లు ప్రవేశ పెట్టిన వైసీపీ ప్రభుత్వం ఆ మొత్తాన్ని రూ.7లక్షల కోట్లుగా చూపింది. అప్పులు, బడ్జెట్ కేటాయింపులు కలిపి మొత్తంగా రూ.16లక్షలకోట్లు. ప్రజలసంక్షేమానికి ఇప్పటివరకు రూ. 2లక్షలకోట్లు ఖర్చుపెట్టినట్టు చెబుతున్న జగన్మోహన్ రెడ్డి, వైసీపీనేతలు, మిగిలిన రూ.14ల లక్షలకోట్లను ఎటు దారి మళ్లించారో చెప్పాలని డిమాండ్ చేస్తున్నాం. రాష్ట్రభవిష్యత్, ప్రజల నమ్మకం తానేనని ప్రచారంచేసుకుంటున్న జగన్మో హన్ రెడ్డికి ఒక్కరోజు కూడా ముఖ్యమంత్రిగా కొనసాగే అర్హతలేదు. జగన్ ఒక్కరోజు సీఎం పదవిలోఉన్నా అదిప్రజలకు శాపమే." అవుతుందని ఆయన అన్నారు.

పరువునష్టం దావాకేసులు వేయడం.. తప్పుడుకేసులు పెట్టడం వైసీపీప్రభుత్వానికి పరిపాటిగా మారిందన్నారు. రాష్ట్ర విద్యుత్ రంగం దుస్థితిపై, ప్రజలపై జగన్ వేసిన భారం, అప్పులపై సీబీఐ విచారణకు ఆదేశిస్తేనే ప్రజలకు వాస్తవాలు తెలుస్తాయన్నారు. ప్రభుత్వ విద్యు త్ ఉత్పత్తి సంస్థలనుంచి విద్యుత్ కొనకుండా, ప్రైవేట్ సంస్థలనుంచి కొనడం.. సోలార్ విద్యు త్ కాంట్రాక్టులు, రైతుల మోటార్లకు మీటర్లు బిగించేకాంట్రాక్ట్ లు, డిస్కంలపై పడిన అప్పుల భారం ఇలా అన్నివ్యవహారాలపై జగన్ తక్షణమే సీబీఐ విచారణ జరిపించాల్సిందే అని డిమాండ్ చేశారు. గతప్రభుత్వం కంటే విద్యుత్ రేట్లు తగ్గించారా? గత ప్రభుత్వం కంటే అదనంగా విద్యుత్ ఉత్పత్తి చేశారా? రైతులకు 9గంటల నాణ్యమైన విద్యుత్ ఇచ్చారా? ఏంచేశారో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

## కల్యాణిని వెంటనే విడుదల చేయాలి: అనిత



మూల్పూరి కల్యాణిని వెంటనే విడుదల చేయాలని తెలుగుమహిళ విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు వంగలపూడి అనిత డిమాండ్ చేశారు. ఆమె విలేకరులతో మాట్లాడుతూ...

మూల్పూరి కల్యాణి అరెస్టు జగన్మోహన్ రెడ్డి పైశాచిక పాలనకు, సైకోయిజానికి పరాకాష్ట నిదర్శనమన్నారు. ఫిబ్రవరి 20 గన్నవరం టీడీపీ కార్యాలయంపై వైసీపీగూండాలు దాడిచేసిన ఘటనలో రెండుకేసుల్లో పోలీసులు కల్యాణిని నిందితురాలిగా చేర్చారన్నారు. ఆ ఘటన జరిగిననాడు పోలీసులు, ఆమెను భయభ్రాంతులకు గురిచేశారన్నారు. జగన్మోహన్ రెడ్డి వైఫల్యాలు, అతనిప్రభుత్వ అవినీతి, దుర్మార్గాలను ఎత్తిచూపుతున్నందుకే కల్యాణిపై పోలీసులు, వైసీపీ కక్షకట్టిందని మండిపడ్డారు. కల్యాణిని నేడు అరెస్ట్ చేసినవిధానం సభ్యసమాజానికే తలవంపులు తెచ్చే విధాంగా ఉందన్నారు. ఆమె బట్టలు మార్చుకోవడానికి కూడా వీల్లేకుండా, ఆమెఎలాఉందో అలానే తమతో రమ్మని మహిళా పోలీసులు చెప్పడం నిజంగా మహిళాలోకానికే అవమానకరమన్నారు. కల్యాణీ ముద్దాయి అయినంత మాత్రాన ఆమెఎలా ఉందో అలానే తీసుకెళ్లమని ఏ చట్టంచెప్పిందని ప్రశ్నించారు. కల్యాణిని బట్టలు కూడా మార్చుకోనీయకుండా పోలీసులు మరీఇంతగా దిగజారిపోయి అధికార పార్టీకి తొత్తులుగా వ్యవహరించాలా అని సూటిగా ప్రశ్నించారు. కల్యాణీ గంజాయి, డ్రగ్స్ కేసుల్లో నిందితురాలా? లేక ఆమెఏమైనా ఖూనీకోరా? అని నిలదీశారు. బాబాయ్‌ని చంపినవారిని పక్కనపెట్టుకొని ముఖ్యమంత్రి ఢిల్లీ పర్యటనలు చేస్తుంటే, ప్రతిపక్షానికి చెందిన మహిళానేతల్ని మాత్రం దేశద్రోహుల్లా పోలీసులు చూడటాన్ని తీవ్రంగా ఖండించారు.

## జగన్ పాలనకు దళితులు బలైపోతున్నారు: ఎమ్మెస్ రాజు



జగన్ దుర్మార్గపు పాలనకు దళితులు బలైపోతున్నారని టీడీపీ ఎస్సీసెల్ రాష్ట్ర అధ్యక్షులు ఎం.ఎస్.రాజు అన్నారు. దళితులుకు అన్యాయం జరుగుతుంటే ఎమ్మెల్యే పద్మావతి నోరువిప్పలేదని ఆయన మండిపడ్డారు. వైసిపి ఎమ్మెల్యే అవినీతి, అక్రమార్జనపై చర్చకు రావాలని సవాల్ విసిరారు. యువగళం పాదయాత్రలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ... "రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా, అభివృద్ధిపరంగా అన్నివిధాల తెలుగుదేశంపార్టీ, చంద్రబాబునాయుడు దళితుల్ని ప్రోత్సహిస్తున్నారు. వైసీపీ, జగన్మోహన్ రెడ్డి ఓట్లకోసం దళితుల్ని వినియోగించుకుంటుంటే, చంద్రబాబు దళితులువారికాళ్లపై వారు నిలబడి, గౌరవంగా తలెత్తుకు జీవించేలా వారికి అన్నివిధాలా అండగా ఉంటున్నారు. చంద్రబాబు దళితుల్ని ప్రోత్సహించి వారి ఎదుగుదలకు కృషిచేస్తారు అనడానికి నాలాంటి నాయకులే నిదర్శనం. శింగనమల నియోజకవర్గ ఇన్ ఛార్జ్ బండారు శ్రావణికి టీడీపీ నాయకత్వం స్వేచ్ఛగా నిర్ణయాలు తీసుకునే అవకాశం, అధికారం ఇచ్చింది. కానీ అదే నియోజకవర్గ వైసీపీఎమ్మెల్యేకి మాత్రం ఎలాంటి అధికారం లేదు. జగన్ ఆమెపై పెత్తనంచేసే బాధ్యతను రెడ్లకే అప్పగించారు. పార్టీ కమిటీల్లో ప్రభుత్వ పదవుల్లో ముఖ్యమంత్ర ఎందరు దళితులకు అవకాశమిస్తున్నారు. ఎందరికి స్వేచ్ఛగా నిర్ణయాలు తీసుకునే వెసులుబాటు కల్పిస్తున్నారు. శింగనమల నియోజకవర్గంలో స్థాని కఎమ్మెల్యే ఎంతమంది దళితులుకు పదవులిచ్చారు. ఎన్ని దళితకుటుంబాలను, ఆర్థికంగా సామాజికంగా ఆదుకున్నారు? శింగనమల నియోజకవర్గంలో అధికారపార్టీనేతలు దళితులపై దురాగతాలకు పాల్పడు తున్నా ఎమ్మెల్యే పద్మావతి ఏనాడూ నోరెత్తిందిలేదు. రాష్ట్రంలో జగన్ జమానాలో దళితులపై జరిగిన అఘాయిత్యాలు, దారుణాలపై ఆమె ఏనాడు పెదవి విప్పిందిలేదు. దళితుడైన డ్రైవర్ సుబ్రహ్మణ్యాన్ని దారుణంగా చంపి, అతని శవాన్ని వైసీపీ ఎమ్మెల్సీ డోర్ డెలివరీచేస్తే, దళితఎమ్మెల్యే పద్మావతి ఆ పాశవికచర్యను ఖండించ లేదు. ఒక్క ఎస్సీరైతుకి, ఎస్సీ యువకుడికి కూడా ఆమె పైసా రుణం ఇప్పించింది లేదు. జొన్నలగడ్డ పద్మావతిని గెలిపించిన దళితులతోపాటు, పేదవాళ్లైన రెడ్లకు కూడా ఆమె ప్రాధాన్యత ఇవ్వడంలేదు. చాలామంది రెడ్డివర్గానికి చెందిన పేదలే ఎమ్మెల్యే ఇంటిముందు చేతులుకట్టుకొని నిలబడుతున్నారని వైసీపీవారే చెబుతున్నారు. వైసీపీ కుట్రలో భాగస్వాములై, టీడీపీలోని దళితులకు, దళితనేతలకు ఏదో అన్యాయం జరుగుతున్నట్టు ఆపార్టీలోని దళితనేతలు మాట్లాడాల్సిన అవసరంలేదు. మాపార్టీలో దళితుల్ని వంచించడం, వారికి అన్యాయం చేయడం, స్వార్థరాజకీయాలకు వారిని బలిచేయడం జరగదు." అని అన్నారు.

టీడీపీ ప్రశ్నించాకే ఎమ్మెల్యే పద్మావతి లెటర్ హెడ్‌పై సాంబశివారెడ్డి ఫోన్ నెంబర్ తొలగించారన్నారు. పేరుకే పద్మావతి ఎమ్మెల్యే, కానీ ఆమెను కలిసి, సమస్యలు చెప్పుకునే అవకాశం ఎవరికీ లేదని మండిపడ్డారు. దళితమహిళ శాసనసభ్యత్వాన్ని, ఆమెఅధికారాన్ని, రెడ్లే అనుభవిస్తున్నారన్నారు. ఆమె పై పెత్తనానికి 7గురు రెడ్లు ఉన్నారు. అధికారఫలాలు అనుభవించేది రెడ్లు అయితే, టీడీపీలోని దళితనేతల్ని ప్రశ్నించడానికి వైసీపీ దళితుల్ని ఉపయోగిస్తోందన్నారు. వైసీపీలోని దళిత నేతలు, కార్యకర్తలు ఒక్కసారి వారికి జరుగుతున్న అన్యాయాలు, అవమానాలపై ఆత్మ విమర్శ చేసుకోవాలన్నారు. స్థానిక ఎమ్మెల్యే ఆమెను అడ్డంపెట్టుకొని కొందరు చేస్తున్న అవినీతిపై లోకేశ్ చెప్పినవన్నీ నిజాలే అన్నారు. ఎమ్మెల్యే ఇసుక అక్రమ రవాణా, మట్టి అక్రమరవాణాపై అన్నీ వాస్తవాలే. ఎమ్మెల్యే పద్మావతి అక్రమార్జనపై ఆధారాలతో సహా చర్చకు సిద్ధమన్నారు. లోకేశ్ లేవనెత్తిన దానిపై సమాధానంచెప్పకుండా ఉడతఊపులు ఊపితే ఇక్కడ ఎవరూ భయపడరు. నాలుకకోస్తామంటున్న వాడు ఒకు దగ్గరపెట్టుకొని మాట్లాడాలన్నారు. స్థానిక ఎమ్మెల్యే అక్రమార్జనపై టీడీపీతో ఎవరు చర్చకు వస్తారో రావచ్చు, సమయం, స్థలం చెబితే మేం రావడానికి సిద్ధమన్నారు.

జాతీయం

చైతన్యరథం

https://www.telugudesam.org/



దేశంలో 50 ఏళ్ల క్రితం ప్రారంభించిన ప్రాజెక్టు టైగర్ కేవలం భారత్‌కే కాకుండా ప్రపంచానికే గర్వకారణం. ఆదివారం కర్ణాటకలోని మైసూర్‌లో స్వర్ణోత్సవాలు ప్రారంభమయ్యాయి.

- నరేంద్రమోదీ, ప్రధానమంత్రి

# భటిండాలో భద్రత కట్టుదిట్టం

## అమృత్‌పాల్ పిలుపుతో అప్రమత్తం



బటిండాలో భద్రతా ఏర్పాట్లు, బాసిక్ వేడుకల నేపథ్యంలో రాష్ట్రంలో భద్రతా ఏర్పాట్లను పెంచారు. ఖలిస్తానీ బోధకుడు, వారిస్ పంజాబ్ డి చీఫ్ అమృత్‌పాల్ సింగ్ వీడియోను అనుసరించి, సిక్కు సమాజం ముందు సమస్యలను చర్చించడానికి బైసాఖిలో పెద్ద సమ్మేళనం కోసం ప్రచారం చేయమని అనుచరులను కోరారు. పంజాబ్‌లో పరిస్థితి సాధారణంగానే ఉందనడానికి భద్రతా ఏర్పాట్లు సానుకూల సందేశమని అదనపు డీజీపీ సురీందర్ పాల్ సింగ్ పర్మార్ అన్నారు. "మేము విస్తృతమైన భద్రతా ఏర్పాట్లు చేసాము. ప్రజల సౌకర్యార్థం మేం ఇక్కడ ఉన్నాం. బైశాఖి రోజున ఎక్కువ మంది ప్రజలు రాష్ట్రాన్ని సందర్శించాలని మేము కోరుకుంటున్నాము. పంజాబ్‌లో పరిస్థితి సాధారణంగా ఉందని సానుకూల సందేశాన్ని పంపుతుంది. ఎటువంటి ఆంక్షలు విధించలేదు." అని ఏడీజీపీ ఏప్రిల్ 14న బైసాఖీ వేడుకలకు ముందు భటిండాలో భద్రతా ఏర్పాట్లపై చెప్పారు. అంతకుముందు, ఏప్రిల్ 2న, పరారీలో ఉన్న అమృతపాల్ గోల్డెన్ టెంపుల్‌లో లొంగిపోయే అవకాశం ఉందన్న ఊహాగానాల మధ్య డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (శాంతిభద్రతలు ) ఖలిస్తాన్ నాయకుడు లొంగిపోవాలని కోరుకుంటే, చట్ట ప్రకారం లొంగిపోవడానికి వారు అతనికి సహాయం చేస్తారని పర్మిందర్ సింగ్ భండాల్ చెప్పారు. అంతకుముందు ఏప్రిల్ 2న, వారిస్ పంజాబ్ డి చీఫ్ అమృత్‌సర్‌లోని గోల్డెన్ టెంపుల్‌లో లొంగిపోతాడనే ఊహాగానాల మధ్య, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్, లా అండ్ ఆర్డర్, పర్మిందర్ సింగ్ భండాల్, ఖలిస్థాన్ నాయకుడు లొంగిపోవాలనుకుంటే, అతనికి సహాయం చేస్తామని చెప్పారు. "మేము అమృత్‌సర్‌లో ప్రజల భద్రత మరియు భద్రత కోసం నిరంతరం కృషి చేస్తున్నాము. ప్రస్తుతం, బైసాఖి మూలలో ఉన్నందున మేము ట్రాఫిక్ నిర్వహణపై ఎక్కువ దృష్టి సారించాము. అమృతపాల్ లొంగిపోవాలనుకుంటే, మేము చట్ట ప్రకారం మా వంతు కృషి చేస్తాము. ." అన్నారాయన. అంతకుముందు, పారిపోయిన ఖలిస్తాన్ నాయకుడు ఒక కొత్త వీడియోలో కనిపించాడు, అతను "పరారీ" కాదని, త్వరలో "ప్రపంచం ముందు కనిపిస్తాడు" అని ప్రకటించాడు. త్వరలో నేను ప్రపంచం ముందు ప్రత్యక్షమవుతాను.. విదేశాలకు వెళ్లి వీడియోలు పెట్టే వ్యక్తిని కాను.. అంటూ.. "నేను జుట్టు కత్తిరించుకున్నానని చాలా మంది చెప్పారు. కత్తిరించండి, నేను నా తల కత్తిరించుకుంటాను." మార్చి 18న పంజాబ్ పోలీసులు అతని కోసం భారీ వేట ప్రారంభించిన రోజు నుంచి అమృతపాల్ పరారీలో ఉన్నాడు. ఫిబ్రవరి 23న అమృత్‌పాల్ మద్దతుదారులు అతని సన్నిహితులలో ఒకరైన లవ్‌ప్రీత్ తూఫాన్‌ను విడుదల చేయాలని కోరుతూ అమృత్‌సర్‌లోని అజ్నాలా పోలీస్ స్టేషన్‌పై దాడి చేసిన దాదాపు మూడు వారాల తర్వాత అణిచివేత జరిగింది.

## 'అగ్నిపథ్'పై ఢిల్లీ హైకోర్టు తీర్పు సవాలు : ఎస్సీ కొట్టివేత

సాయుధ దళాల్లోకి రిక్రూట్‌మెంట్ కోసం కేంద్రం ప్రవేశపెట్టిన అగ్నిపథ్ పథకాన్ని సమర్థిస్తూ ఢిల్లీ హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ దాఖలైన రెండు పిటిషన్లను సుప్రీంకోర్టు సోమవారం కొట్టివేసింది. అగ్నిపథ్ పథకాన్ని ప్రవేశపెట్టే ముందు రక్షణ దళాలకు ర్యాలీలు, శారీరక, వైద్య పరీక్షలు వంటి రిక్రూట్‌మెంట్ ప్రక్రియల ద్వారా ఎంపికైన అభ్యర్థులకు నియామకం చేసే హక్కు లేదని చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్, న్యాయమూర్తులు జస్టిస్ పీఎస్ నరసింహ, జస్టిస్ జేబీ పార్దివాలాలతో కూడిన ధర్మాసనం పేర్కొంది. అయితే, ఏప్రిల్ 17న విచారణ కోసం అగ్నిపథ్ పథకాన్ని ప్రారంభించే ముందు బెంచ్ ఇండియన్ ఎయిర్ ఫోర్స్ (ఐఏఎఫ్)లో రిక్రూట్‌మెంట్‌కు సంబంధించిన మూడో తాజా పిటిషన్‌ను పోస్ట్ చేసింది.ఐఏఎఫ్‌లో రిక్రూట్‌మెంట్‌కు సంబంధించి మూడో పిటిషన్‌పై తన స్పందనను దాఖలు చేయాలని కేంద్రాన్ని కోరింది. సాయుధ దళాల్లోకి రిక్రూట్‌మెంట్ కోసం కేంద్రం అమలు చేస్తున్న పథకాన్ని సమర్థిస్తూ ఢిల్లీ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై దాఖలైన పిటిషన్లను విచారించేందుకు మార్చి 27న అత్యున్నత న్యాయస్థానం అంగీకరించింది. జాతీయ భద్రతను కాపాడే ప్రశంసనీయమైన లక్ష్యంతో జాతీయ ప్రయోజనాల కోసం అగ్నిపథ్ పథకాన్ని రూపొందించినట్లు ఫిబ్రవరి 27న హైకోర్టు పేర్కొంది.

## అమృతపాల్ సింగ్ సహాయకుడు అరెస్టు



పరారీలో ఉన్న రాడికల్ సిక్కు బోధకుడు అమృతపాల్ సింగ్ సన్నిహితుడు పప్ప ల్‌ప్రీత్ సింగ్‌ను పంజాబ్‌లోని హెూషి యార్‌పూర్‌లో పంజాబ్ పోలీసుల కౌంటర్ ఇంటెలిజెన్స్ యూనిట్ సోమ వారం అరెస్టు చేసింది. గత నెలలో జలంధర్‌లో పోలీసుల వల నుంచి నాటకీయంగా తప్పించుకున్న తర్వాత ఇద్దరూ నిరంతరం కలిసి ఉండేవారు. హెూషియార్‌పూర్ చేరుకున్న తర్వాత వారు తప్పించుకోవడానికి వివిధ మార్గాల్లో వెళ్లారు. పంజాబ్ పోలీసులు, ఢిల్లీ పోలీసుల ప్రత్యేక విభాగం సంయుక్త ఆపరేషన్‌లో భాగంగా ఈ అరెస్టు జరిగింది. ఇప్పటివరకు అరెస్టును తప్పిం చుకున్న అమృతపాల్ సింగ్, ఈ నెలాఖ రులో సిక్కుల సమావేశాన్ని కోరాడు. ఆ తర్వాత పంజాబ్ పోలీసులు ఏప్రిల్ 14న బైశాఖి వేడుకల వరకు రాష్ట్రంలోని పోలీసులందరి సెలవులను రద్దు చేశారు.

## అసోం-మేఘాలయ సరిహద్దుపై జూలైలో విచారణ

అసోం, మేఘాలయ రాష్ట్రాల ముఖ్యమంత్రులు తమ సరిహద్దు వివాదాన్ని పరిష్కరించుకునేందుకు సంతకం చేసిన అవగాహన ఒప్పందాన్ని (ఎంఓయు) నిలిపి వేస్తూ హైకోర్టు ఇచ్చిన నిర్ణయాన్ని సవాలు చేస్తూ మేఘాలయ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ను జూలైలో విచారిస్తామని సుప్రీంకోర్టు సోమవారం తెలిపింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్, న్యాయమూర్తులు జస్టిస్ పిఎస్ నరసింహ, జస్టిస్ జెబి పార్దివాలాతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌ను సుప్రీం కోర్టు రిజిస్ట్రీ సోమ వారం తప్పుగా జాబితా చేసిందని పేర్కొంది. సరిహద్దు వివాదాన్ని పరిష్కరించేందుకు అసోం, మేఘాలయ ముఖ్యమంత్రులు సంతకం చేసిన అవగాహన ఒప్పందాన్ని నిలిపివేస్తూ మేఘాలయ హైకోర్టు గత డిసెంబర్ 8 నాటి ఉత్తర్వులను రాష్ట్ర ప్రభుత్వం సవాలు చేసింది. రాష్ట్రాల మధ్య సరిహద్దులను గుర్తించడం వంటి సార్వభౌమాధికార విధులకు సంబంధిం చిన అంశంలో పిటిషనర్‌ను కోరినంత మాత్రాన మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేమని హైకోర్టు మెచ్చుకోవడంలో విఫల మైందని మేఘాలయ ప్రభుత్వం అత్యున్నత న్యాయస్థానంలో తన పిటిషన్‌లో పేర్కొంది.

## గవర్నర్‌కు గడువు విధించండి : టీఎన్ అసెంబ్లీ

బిల్లులను ఆమోదించడానికి గవర్నర్లకు గడువును నిర్ణయించాలని కేంద్రాన్ని కోరుతూ తమిళనాడు అసెంబ్లీ తీర్మానాన్ని ఆమోదించింది. ఆయా సభలు ఆమోదించిన బిల్లులను రాష్ట్ర గవర్నర్లు ఆమోదించేందుకు గడువును నిర్ణయించాలని కేంద్రాన్ని, రాష్ట్రపతిని కోరుతూ తమిళనాడు అసెంబ్లీ సోమవారం తీర్మానాన్ని ఆమోదించి ంది. రాష్ట్ర అసెంబ్లీ ఆమోదించిన బిల్లులకు గడువులోగా ఆమోదం తెలిపేలా తమిళనాడు గవర్నర్ ఆర్.ఎన్.రవికి 'సలహా' ఇవ్వాలని ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ సభ ఆమోదించిన తీర్మానం రాష్ట్రపతి, కేంద్రాన్ని కోరింది. నీట్ పరిధి నుంచి తమిళనాడుకు మినహాయింపు ఇవ్వాలని, గవర్నర్ ఆమోదం కోసం రాజ్ భవన్‌లో పెండి ంగ్‌లో ఉన్న ఆన్‌లైన్ గ్యాంబ్లింగ్‌ను నిషేధించే బిల్లులతో సహా బిల్లుల నేపథ్యంలో ప్రభుత్వం ఈ చర్య తీసుకుంది.

## దలైలామా క్షమాపణ

తన నాలుకను చప్పరించమని కోరుతున్నట్లు చూపుతున్న వీడియో క్లిప్‌తో దలైలామా సోమవారం "తన మాటలు కొలితమందికి బాధకలిగించి ఉంటే టిబెటన్ ఆధ్యాత్మిక అధిపతి దలైలామా క్షమాపణలు చెప్పారు. రెండు నిమిషాల ఐదు సెకన్ల వీడియోలో, దలైలామా పిల్లలను "శాంతి, ఆనందాన్ని సృష్టించే మంచి మానవులను చూడమని, ఇతరులను చంపేవారిని అనుసరించవద్దు" అని కూడా కోరారు. సోమవారం విడుదల చేసిన ప్రకటన 'ఇటీవలి సమావేశంలో ఒక యువకుడు దలైలామాను కౌగిలించు కోగలవా అని అడిగాడు. అతని పవిత్రత గమనించి బాలుడికి, అతని కుటుంబ సభ్యులకు క్షమాపణలు చెప్పాలని కోరుతున్నట్లు ఒక వీడియో క్లిప్ ప్రసారమైంది.

## సిసోడియా అరెస్టుకు నిరసనగా 10 లక్షల సంతకాలు : ఆప్

ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు మనీష్ సిసోడియా, సత్యేందర్ జైన్‌ల అరెస్టులకు వ్యతిరేకంగా ఇంటింటికి ప్రచారం నిర్వహించి 10 లక్షలకు పైగా సంతకాలు సేకరించినట్లు సోమవారం తెలిపింది. ఈ నేపథ్యంలో సిసోడియా, జైన్‌ల అరెస్టుకు నిరసనగా ప్రధాని నరేంద్ర మోదీకి లేఖ రాస్తామని ఆప్ ఢిల్లీ యూనిట్ కన్వీనర్ గోపాల్ రాయ్ తెలిపారు. ఢిల్లీలోని అన్ని వార్డుల నివాసి తుల నుంచి సంతకాల సేకరణ కోసం పార్టీ గత నెలలో ఇంటింటికీ ప్రచారం ప్రారంభించింది. 10 లక్షల సంతకాలు సేకరించడమే తమ లక్ష్యమని దివారం దానిని సాధించామని ఆప్ జిల్లా ఇంచార్జిలు, లోక్‌సభ ఇంచార్జ్‌లు, కౌన్సిలర్లు ప్రచారంలో పాల్గొన్నారని రాయ్ తెలిపారు. దేశ రాజధానిలో విద్య, ఆరోగ్య సంరక్షణ వ్యవస్థను మార్చిన వ్యక్తులు సిసోడియా, జైన్ అని అందరికీ తెలుసు, రాయ్ పేర్కొన్నారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/



"నేను అధికారంలో ఉండిఉంటే భారత్ మాదిరిగా, పాకిస్తాన్ కూడా రష్యా నుంచి చౌకధరకే ముడి చమురు దిగుమతి చేసుకొనేది. కానీ, ప్రభుత్వం కూలిపోవడంతో చేసుకోలేపోయాం. అవిశ్వాస తీర్మానం వల్ల ప్రభుత్వం కూలిపోయింది. - ఇమ్రాన్‌ఖాన్, పాకిస్తాన్, మాజీ ప్రధాని

# ఎరుపెక్కుతున్న దక్షిణ చైనా సంద్రం

## నావిగేషనల్ రైట్స్ మిషన్‌కు యుఎస్ యత్నం
## చైనా తెంపరితనంతో తైవాన్ ఆందోళన

అమెరికాకు చెందిన గైడెడ్-మిసైల్ డిస్ట్రాయర్ మిలియస్ సోమవారం స్ప్రాట్లీ దీవులకు సమీపంలోని దక్షిణ చైనా సముద్రంలో నావిగేషనల్ రైట్స్, ఫ్రీడమ్‌ల మిషన్‌ను నిర్వహించినట్లు యుఎస్ నావికాదళం తెలిపింది. ఈ ప్రాంతంలో చైనా, యుఎస్ మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతల మధ్య ద్వీపం చుట్టూ సైనిక కసరత్తుల్లో చైనా సైన్యం తైవాన్‌పై ఖచ్చితమైన దాడులను అనుకరించడంతో ఈ ప్రకటన వచ్చింది. లాస్ ఏంజిల్స్‌లో యుఎస్ హౌస్ ఆఫ్ రిప్రజెంటేటివ్ స్పీకర్ కెవిన్ మెక్‌కార్తీతో సమావేశమైన తైవాన్ అధ్యక్షుడు సాయ్ ఇంగ్ వెన్ తైపీకి తిరిగి వచ్చిన తర్వాత చైనా శనివారం మూడు రోజుల నుంచి తైవాన్ చుట్టూ కసరత్తులతో సైన్యాన్ని మోహరించింది.
ప్రజాస్వామ్యబద్ధంగా పాలిస్తున్న తైవాన్‌ను చైనా తన సొంత భూభాగంగా పేర్కొంటోంది. బీజింగ్ నియంత్రణలోకి



ద్వీపాన్ని తీసుకురావడానికి బలప్రయోగాన్నికి వెనకాడబోమని ప్రకటిస్తోంది. కాగా, దక్షిణ చైనా సముద్రంలో డిస్ట్రాయర్‌ను మోహరించిన యుఎస్ తన చర్యలను సమర్థించుకుంటోంది. తాము చేపట్టిన ఆపరేషన్ అంతర్జాతీయ చట్టాలకు అనుగుణంగా ఉందని యుఎస్ నేవీ ప్రకటించింది. గత నెలలో, పారాసెల్ దీవుల సమీపంలోని దక్షిణ చైనా సముద్రంలో తన ప్రాదేశిక జలాల్లోకి ప్రవేశించినట్లు చైనా ఆరోపించిన మిలియస్ కదలికపై యుఎస్ వాదనతో చైనా విభేదించింది.

ఫిలిప్పీన్స్‌తో సహా వివిధ దేశాల ప్రత్యేక ఆర్థిక మండలాలతో అతివ్యాప్తి చెందుతున్న ప్రాంతం విస్తారమైన భూభాగాన్ని చైనా పేర్కొంది. జలమార్గం ద్వారా ప్రతి సంవత్సరం ట్రిలియన్ డాలర్ల వాణిజ్యం కొనసాగుతుంది. జపాన్ ప్రభుత్వ అధికార ప్రతినిధి సోమవారం మాట్లాడుతూ, టోక్యో తైవాన్ చుట్టూ చైనా సైనిక కసరత్తులను జాగ్రత్తగా గమనిస్తోందని చెప్పారు. జపాన్ తన దక్షిణ ద్వీపాలు తైవాన్‌కు ఎంత దగ్గరగా ఉన్నాయో ఆ ప్రాంతంలో చైనా సైనిక కార్యకలాపాల గురించి చాలా కాలంగా ఆందోళన చెందుతోంది.
దక్షిణ జపనీస్ ద్వీపం ఒకినావా ఒక ప్రధాన యుఎస్ వైమానిక స్థావరాన్ని కలిగి ఉంది. గత ఆగస్టులో యుఎస్ పర్యటనను నిరసిస్తూ చైనా యుద్ధ క్రీడలను నిర్వహించినప్పుడు. హౌస్ స్పీకర్ నాన్సీ పెలోసి నుంచి తైపీకి చైనా క్షిపణులు జపాన్ ప్రత్యేక ఆర్థిక జోన్‌లో దిగాయి. చైనా చేస్తున్న కసరత్తులను తాము నిశితంగా గమనిస్తున్నామని అమెరికా తెలిపింది.

## తైవాన్‌పై చైనా దాడులు?

తైపీ- తైవాన్ చుట్టూ గత మూడు రోజులుగా మోహరించిన చైనా సైన్యం ఆదివారం తైవాన్‌పై దాడులకు పూనుకుందని తెలుస్తోంది. ద్వీపం రక్షణ మంత్రిత్వ శాఖ ఈ విషయాన్ని ప్రకటించింది. చైనా క్షిపణుల మోహరింపును ద్వీపం రక్షన మంత్రిత్వ శాఖ నిశితంగా పరిశీలిస్తోంది. తైవాన్ అధ్యక్షుడు సాయ్ ఇంగ్-వెన్ యునైటెడ్ స్టేట్స్ పర్యటన నుండి తిరిగి వచ్చిన మరుసటి రోజు శనివారం నుంచి ద్వీపం చుట్టూ మూడు రోజుల సైనిక విన్యాసాలను ప్రారంభించి ఆ ప్రాంతంలో ఉద్రిక్తతలకు కారణంగా నిలుస్తోంది.

## పంజాబ్ ఎన్నికల నిధుల కోసం పార్లమెంట్‌కు!

ఇస్లామాబాద్- రాజకీయంగా కీలకమైన పంజాబ్ ప్రావిన్స్‌లో మే 14న ఎన్నికల నిర్వహణ కోసం పాకిస్తాన్ ఎన్నికల కమిషన్ (ఇసిపి)కి నిధులు సమకూర్చే అంశాన్ని పార్లమెంటులో చేపట్టాలని ఆదివారం జరిగిన ఫెడరల్ క్యాబినెట్ అత్యవసర సమావేశం నిర్ణయించింది. దేశంలో ప్రస్తుత రాజకీయ. రాజ్యాంగ సంక్షోభాలను ఎదుర్కోవడానికి ప్రధాన మంత్రి షెహబాజ్ షరీఫ్ ఆదివారం క్యాబినెట్ సమావేశానికి అధ్యక్షత వహించిన తర్వాత ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఎక్స్‌ప్రెస్ ట్రిబ్యూన్ వార్తాపత్రిక నివేదించింది. పంజాబ్ అసెంబ్లీకి ఎన్నికల తేదీని పొడిగిస్తూ ఎన్నికల కమిషన్ తీసుకున్న నిర్ణయాన్ని రద్దు చేసినందున చీఫ్ జస్టిస్ ఉమర్ అటా బండియాల్ నేతృత్వంలోని సుప్రీం కోర్టు ముగ్గురు సభ్యుల ధర్మాసనం పంజాబ్ అసెంబ్లీకి ఎన్నికల కొత్త తేదీని మే 14గా నిర్ణయించింది.

## పాలస్తీనా కోసం ఏకమవుదాం: ఇరాన్ అధ్యక్షుడు



టెహ్రాన్ - పాలస్తీనియన్లకు మద్దతుగా ముస్లిం దేశాలన్నీ ఏకంకావాలని ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహీం రైసీ పిలుపునిచ్చారు. ముస్లిం దేశాల సహకారంతో పాలస్తీనా ఇజ్రాయెల్‌ల నుండి విముక్తి పొందుతుందని' ఆశిస్తున్నట్లు అల్జీరియా అధ్యక్షుడు అన్నారు. ఉక్రెయిన్ సంక్షోభాన్ని అంతం చేయడానికి ఇరాన్ సిద్ధంగా ఉందని అధ్యక్షుడు రైసీ చెప్పారు. పాలస్తీనియన్లకు మద్దతు ఇవ్వడానికి ముస్లిం దేశాల మధ్య 'యునైటెడ్ ఫ్రంట్' కోసం పిలుపునిచ్చారు. అల్జీరియా అధ్యక్షుడు అబ్దెల్‌మాడ్‌జిద్ టెబ్బౌన్‌తో ఫోన్ సంభాషణలో రైసీ మాట్లాడుతూ. ప్రాంతీయ. అంతర్జాతీయ వ్యవహారాలపై. ముఖ్యంగా పాలస్తీనా సమస్య పాలస్తీనియన్ల హక్కుల పరిరక్షణపై ఇరాన్. అల్జీరియా ఉమ్మడి వైఖరిని పంచుకున్నాయని జిన్హువా వార్తా సంస్థ వెబ్‌సైట్‌లో పోస్ట్ చేసిన ప్రకటనను ఉటంకిస్తూ నివేదించింది.

## ఉద్రిక్తతల నివారణకు చైనా, జపాన్ చర్చలు

టోక్యో - చైనా- తైవాన్ చుట్టూ యుద్ధ క్రీడలను నిర్వహిస్తున్నందున తూర్పు చైనా సముద్రంలో వివాదాస్పద జలాల్లో సముద్ర సంబంధిత సమస్యలు చర్చించడానికి సీనియర్ జపాన్. చైనా ప్రభుత్వ అధికారులు సోమవారం సమావేశమయ్యారు. ఈ చర్చలు 2012లో ప్రారంభమైన సముద్ర వ్యవహారాలపై సాధారణ రౌండ్ సంప్రదింపులలో భాగంగా, ద్వీపం అధ్యక్షుడు సాయ్ ఇంగ్-వెన్ యునైటెడ్ స్టేట్స్‌ను సందర్శించిన తర్వాత చైనా యుద్ధ విమానాలు, యుద్ధనౌకలు తైవాన్‌పై దాడులను అనుకరించాయి. చర్చల ప్రారంభానికి ముందు. జపాన్ ప్రభుత్వ అధికార ప్రతినిధి మాట్లాడుతూ, తైవాన్ చుట్టూ చైనా సైనిక కసరత్తులు జపాన్



స్థిరంగా , చాలా ఆసక్తితో అనుసరిస్తోందని తెలిపారు. 'తైవాన్ జలసంధిలో శాంతి, స్థిరత్వం ప్రాముఖ్యత జపాన్ భద్రతకు మాత్రమే కాదు. మొత్తం అంతర్జాతీయ సమాజం స్థిరత్వానికి కూడా ముఖ్యమైనదని చీఫ్ క్యాబినెట్ సెక్రటరీ హిరోకాజు మట్సునో విలేకరులతో అన్నారు.

## హిమపాతానికి పలువురు మృతి



ఫ్రాన్స్ - మోంట్ బ్లాంక్ సమీపంలో హిమపాతం కారణంగా పలువురు మరణించారు. రెస్క్యూ టీమ్‌లు రంగంలోకి దిగాయని అధ్యక్షుడు మాక్రాన్ చెప్పారు. హిమపాతం ఎత్తైన ఆల్ప్ పర్వతం, మోంట్ బ్లాంక్ సమీపంలో తాకింది. ఫ్రెంచ్ ఆల్ప్స్‌లో హిమపాతం కారణంగా కనీసం నలుగురు మరణించారని, మరో తొమ్మిది మంది గాయపడ్డారని అంతర్గత మంత్రి గెరాల్డ్ దర్మానిన్ ఆదివారం తెలిపారు. హిమపాతంలో చిక్కుకున్న నలుగురు పర్వతాలలో బ్యాక్‌కంట్రీ స్కీయింగ్ చేస్తున్నారు వారి జాద తెలియరాలేదు. రెస్క్యూ వర్కర్లు మరింత క్షతగాత్రుల కోసం అన్వేషణ కొనసాగిస్తున్నారని ఫ్రెంచ్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయెల్ మాక్రాన్ ట్విట్టర్‌లో రాశారు. సుమారు 3,500 మీటర్ల (11,500 అడుగులు) ఎత్తులో అర్మాన్‌సెట్ హిమానీనదం వద్ద ఈ సంఘటన జరిగింది. చమోనిక్స్‌కు నైరుతి దిశలో 30 కిలోమీటర్ల (దాదాపు 20 మైళ్లు) దూరంలో ఉన్న హాట్-సావోయి ప్రాంతంలో హిమానీనదం ఉంది. వాతావరణ మార్పుల కారణంగా రాబోయే సంవత్సరాల్లో హిమపాతం కార్యకలాపాలు పెరుగుతాయని నిపుణులు అంటున్నారు.

## టెర్రరిస్టుల దాడుల్లో 44 మంది మృతి



బుర్కినా ఫాసోలో 'అనాగరిక' దాడుల్లో 44 మంది పౌరులు చనిపోయారు. నైజర్ సరిహద్దుకు సమీపంలోని ఈశాన్య బుర్కినా ఫాసోలోని రెండు గ్రామాలపై 'సాయుధ ఉగ్రవాద గ్రూపులు' శని, ఆదివారాల్లో దాడికి పాల్పడ్డాయి. ఈ విషయాన్ని ప్రాంతీయ గవర్నర్ తెలిపారు. గురువారం రాత్రి కౌరకౌ, టోండోబి గ్రామాలను లక్ష్యంగా చేసుకున్న ఈ జుగుప్సాకరమైన అనాగరిక దాడుల్లో సంఖ్య 44గా ఆయన పేర్కొన్నారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశముందని ప్రాంతీయ గవర్నర్ సోర్గో తెలిపారు. కౌరకౌలో 31 మంది, టోండోబిలో 13 మంది మరణించారని సోర్గో చెప్పారు. అల్-ఖైదా, ఇస్లామిక్ స్టేట్‌తో సంబంధం ఉన్న జిహాదీల ఏడేళ్ల ప్రచారంతో పేద సాహెల్ దేశం పోరాడుతోంది.

చైతన్యరథం
https://www.telugudesam.org/

సాధారణంగా నెలలు నిండుతున్న గర్భిణీలకు ఆహార కోరికలు పెరుగుతాయి. ఇది చలికాలం. సరైన ఆహారం తీసుకోవడం చాలా ముఖ్యం కాబట్టి గర్భిణీ స్త్రీలు ఈ చలికాలంలో మంచి పోషకాలు ఉన్న ఆహారాన్ని తీసుకోవాలి.



# గుండె ఆరోగ్యానికి అద్భుతమైన చిట్కాలు

రోజూ పోషకాలు నిండిన ఆహారం తీసుకోవడం, తగినంత వ్యాయామం చేయడం తప్పనిసరి. అప్పుడే మనం ఆరోగ్యంగా ఉంటాం'- ఈ విషయం మనందరికీ తెలుసు. కానీ చాలామంది ఈ విషయాన్ని విస్మరిస్తూ ఉంటారు. ఫాస్ట్ ఫుడ్, ప్రోసెస్డ్ ఫుడ్ ఎక్కువగా తింటూ ఉంటారు. వ్యాయామం చేయడాన్ని కూడా అంత సీరియస్ గా తీసుకోరు. దీని కారణంగా దీర్ఘకాలంలో ఆరోగ్యంపై ప్రభావం పడుతుంది. అందుకే మన శరీరం, గుండె ఆరోగ్యం విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి. ఈ క్రమంలో అసలు మనం ఆరోగ్యంగా ఎందుకుండాలి? దాని వల్ల మన శరీరానికి ఎలాంటి ప్రయోజనాలు కలుగుతాయి? ఈ విషయాలన్నీ తెలుసుకొందాం. నవ్వడం వల్ల శరీరంలో ఒత్తిడిని కలిగించే హార్మోన్లు తక్కువగా విడుదలవుతాయి. దీని వల్ల గుండె కండరాలపై కలిగే ఒత్తిడి తగ్గుతుంది. ఫలితంగా గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. కాబట్టి.. నవ్వడానికి వచ్చిన ప్రతి అవకాశాన్ని వినియోగించుకోండి. ఆరోగ్యాన్ని కాపాడుకోవడం కోసం కూడా సంగీతం వినాల్సి ఉంటుంది. ఎందుకంటే మనసుకి నచ్చిన మ్యూజిక్ మెదడుపై పడే ఒత్తిడి ప్రభావాన్ని తగ్గిస్తుంది. అంటే మన ఆరోగ్యాన్ని రక్షిస్తున్నట్టే కదా. చేపల్లో ఉండే ఒమెగా 3 ఫ్యాటీ ఆమ్లాలు శరీర ఆరోగ్యాన్ని, గుండె ఆరోగ్యాన్ని కాపాడతాయి. సాల్మన్, ట్యునా, సార్డిన్స్, హెర్రింగ్ వంటి చేపల్లో ఈ ఒమెగా 3 ఫ్యాటీ ఆమ్లాలు అధికంగా ఉంటాయి. ఈ చేపలను వారంలో కనీసం రెండుసార్లు తినడానికి ప్రయత్నించండి. చాక్లెట్లో గుండె ఆరోగ్యాన్ని మెరుగు పరిచే ఫ్లేవనాయిడ్స్ ఉంటాయి. ఇవి గుండెకు సంబంధించిన వ్యాధులు రాకుండా చేస్తాయి. దీనిలో ఉన్న పోషకాలు గుండె ఆరోగ్యాన్ని కాపాడతాయి. చాక్లెట్ గుండె ఆరోగ్యం కాపాడుతుంది కదా అని చెప్పి ఎక్కువ తింటే కోరి అనారోగ్యాన్ని కొనితెచ్చుకొన్నట్టే. కాబట్టి రోజుకి రెండు మూడు బైట్స్‌కు మించి ఎక్కువ తినకపోవడమే మంచిది. బాదం, వాల్ నట్ వంటి గింజల్లో గుండెకు మేలు చేసే కొవ్వులు, పీచు పదార్థం, ప్రొటీన్లు ఉంటాయి. వీటిని రోజూ ఆహారంలో భాగంగా చేసుకోవడం ద్వారా గుండెకు సంబంధించిన వ్యాధులు వచ్చే అవకాశం తగ్గుతుంది.



## ఆరోగ్య చిట్కాలు

1 శరీరం కొవ్వుతో నిండి పోయి బరువు పెరిగేవారు అవిసె గింజలకి ప్రాధాన్యం ఇవ్వాలి. వీటిలో ఆరోగ్యకరమైన కొవ్వులని పంచే ఒమెగా త్రీ ఫ్యాటీ ఆమ్లాలు ఉంటాయి.



2 పెరుగే కదా అని తక్కువ అంచనా వేయొద్దు. జీర్ణశక్తి పెరగాలన్నా, బరువు తగ్గాలన్నా, ప్రొటీన్ అందాలన్నా పెరుగు తినడమే మేలైన మార్గం. ఆరోగ్యానికి ఎంతో మేలు కూడా.



3 వేసవి వేడి నుంచి ఉపశమనం పొందడం కోసం ఉసిరి రసం తాగడం మంచిది. ఉసిరి రసం కేవలం దాహాన్ని తీర్చడమే కాకుండా ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుందని చెబుతున్నారు వైద్యులు.



## హెల్ప్ డెస్క్

### కీళ్ల నొప్పుల్ని తగ్గించే ఫైబర్ ఫుడ్



ఫైబర్ ఎక్కువగా ఉండే తాజా ఆకుకూరలు, కూరగాయలు, ఆపిల్, గింజలు, ఓట్స్, లాంటి ఆహారాన్ని తీసుకోకపోవటం వల్ల మోకాళ్ల నొప్పులు వస్తాయి. టఫ్స్ యూనివర్శిటీ ఇన్ బోస్టన్ వారు తాజాగా ఓ సర్వే చేశారు. యాభై ఏళ్లు పైబడిన 4,796 మందిపై పరిశోధన చేశారు. వీరిలో స్త్రీ పురుషులిద్దరూ ఉన్నారు. ఫైబర్ కంటెంట్ తక్కువగా తీసుకున్నవారిలో కీళ్లనొప్పులతో బాధపడుతున్నారని తేలింది. మొత్తానికి యాభై ఏళ్లకు పైబడిన మహిళలు ప్రతిరోజూ 22.4 గ్రాములు ఫైబర్‌ని తీసుకోవాలి. పురుషులైతే 28 గ్రాములు తీసుకోవాలని ఆ పరిశోధకులు చెబుతున్నారు.

# అధిక బరువుకు చెక్ పెట్టే రాజ్మా చావల్



రుచిలో మేటి..ఆరోగ్యానికి సాటిరాని రాజ్మా చావల్‌ను అందరూ ఎంతో ఇష్టంగా తీసుకుంటారు. ఈ ఫేమస్ పంజాబీ డిష్‌ను పిల్లలు, పెద్దలు అమితంగా ఇష్టపడతారు. రోటీలో ఈ డిష్‌ను ప్రత్యేకంగా భావిస్తుంటారు. ఈ వంటకంలో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. రాజ్మా లేదా కిడ్నీ బీన్స్ ప్రొటీన్‌కు పవర్ హౌస్ కాకుండా వీటిలో మినరల్స్, విటమిన్స్, ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండటంతో అధిక బరువును నియంత్రించడంతో పాటు ఆరోగ్యానికి మేలు చేస్తాయి. అధిక బరువు, ఊబకాయం ఎన్నో అనారోగ్యాలకు దారితీస్తాయి. రాజ్మాలో ఉండే డైటరీ ఫైబర్ కడుపు నిండిన భావన కలుగుచేయడంతో అదేపనిగా తినడం నిలిపివేస్తారు. దీంతో పాటు బీన్స్ త్వరగా అరగడంతో జీవక్రియల వేగం పెరిగి బరుగు తగ్గుతారు. రాజ్మాలో పుష్కలంగా ఉండే పొటాషియంతో కడుపుబ్బరం, వికారం వంటి ఇబ్బందులనూ అధిగమించవచ్చు. రాజ్మా ఇతర బీన్స్ రకాలు తరచూ తీసుకుంటే క్యాన్సర్ ముప్పునూ తగ్గించవచ్చని పలు అధ్యయనాలు వెల్లడించాయి. రాజ్మాతో పాటు బీన్స్‌లో ఉండే పోషకాలు, ఫైబర్లు క్యాన్సర్ వ్యతిరేక కారకాలుగా పనిచేస్తాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

## చిత్రం



సినిమాలకు, వెబ్‌సిరీస్‌లకు నటన విషయంలో పెద్ద తేడా ఉండదు. షూటింగ్ వాతావరణం కూడా ఒకేలా అనిపిస్తుంది. అ యితే సినిమాల్లో నటిస్తే వచ్చే కిక్ వేరు. పెద్ద తెరపై మనల్ని మనం చూసుకోవడం గొప్ప అనుభూతి. అందుకే నా తొలి ప్రాధాన్యత సినిమాలకే. - రాశీఖన్నా



2

వకీల్‌సాబ్ 2 స్క్రిప్ట్ వర్క్ కొనసాగుతుందని సర్‌ప్రైజ్ వార్త అందించాడు డైరెక్టర్ వేణుశ్రీరామ్. త్వరలోనే సినిమా ఉంటోందని సర్‌ప్రైజ్ వార్త చెప్పాడు.



### రెయిన్ బో చిత్రీకరణ ప్రారంభం

రష్మిక ఇటీవలే తన తొలి నాయికా ప్రాధాన్య చిత్రం 'రెయిన్‌బో'ను పట్టాలెక్కించిన సంగతి తెలిసిందే. డ్రీమ్ వారియర్ పిక్చర్స్ సంస్థ నిర్మిస్తున్న ఈ సినిమాతో శాంతరూబన్ అనే దర్శకుడు తెరకు పరిచయమవుతున్నారు. ఇప్పటికే పూజా కార్యక్రమాలతో లాంఛనంగా మొదలైన ఈ సినిమా తాజాగా రెగ్యులర్ చిత్రీకరణ ప్రారంభించుకుంది. ఈ విషయాన్ని రష్మిక సామాజిక మాధ్యమాల ద్వారా వెల్లడిస్తూ.. సెట్లోకి అడుగు పెట్టిన వీడియోను పంచుకుంది. ఈరోజు చేసిన ప్రతి బిట్‌ను ఆస్వాదించాను" అంటూ ఆ పోస్టుకు ఓ వ్యాఖ్యను కూడా జత చేసింది. ఫాంటసీ రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతోన్న ఈ చిత్రంలో దేవ్ మోహన్ ముఖ్య పాత్ర పోషిస్తున్నారు. జస్టిన్ ప్రభాకరన్ సంగీతమందిస్తున్నారు. కె.ఎం.భాస్కరన్ ఛాయాగ్రాహకుడు.



### తెలుగు సినిమా కీర్తి విశ్వవ్యాప్తమైంది

"సమష్టికృషి ఫలితమే ఆస్కార్ పురస్కారం. ఈ విజయాన్ని సమష్టిగానే మెచ్చుకుంటూ పరిశ్రమ తరఫున సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించడం సంతోషకరం" అన్నారు ప్రముఖ సంగీత దర్శకుడు ఎం.ఎం.కీరవాణి. 'ఆర్‌ఆర్‌ఆర్' స్వరకర్తగా అందులోని నాటు నాటు... పాటకిగానూ ఆయన, రచయిత చంద్రబోస్ ఇటీవల ఆస్కార్ అవార్డు అందుకున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా తెలుగు చలనచిత్ర పరిశ్రమ ఆదివారం రాత్రి హైదరాబాద్‌లోని శిల్పకళావేదికలో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించింది. తెలంగాణ రాష్ట్ర మంత్రులు తలసాని శ్రీనివాస్‌యాదవ్, వి.శ్రీనివాస్‌గౌడ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఆయా రాష్ట్ర ప్రభుత్వాల తరఫున ఆస్కార్ విజేతలకి శాలువా కప్పి, జ్ఞాపికలు అందజేసి సత్కరించారు. తెలుగు చలన చిత్ర పరిశ్రమ తరఫున పలువురు సినీ ప్రముఖులు సన్మానం చేశారు.

## క్రీడలు

ఇండియన్ ప్రీమియర్ లీగ్ మే 28 వరకు జరగనుంది.



### ఆటగాళ్ల అలవెన్సులపై బీసీసీఐ కీలక నిర్ణయాలు

క్రికెటర్ల భత్యాలకు సంబంధించి భారత క్రికెట్ నియంత్రణ మండలి కీలక నిర్ణయాలు తీసుకుంది. విదేశీ పర్యటనలకు వెళ్లే ఆటగాళ్ల భత్యాలను పెంచింది. అలాగే ఫస్ట్‌క్లాస్ టికెట్‌తో ప్రయాణించేందుకు అనుమతినిచ్చింది. రోజువారీ అలవెన్స్‌ను 1000 డాలర్లకు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. తాజాగా అపెక్స్ కౌన్సిల్ భేటీలో బీసీసీఐ ప్రతిపాదించినప్పటికీ.. ఇలాంటి సౌకర్యాలను గతేడాది అక్టోబర్ నుంచే అమల్లోకి తీసుకొచ్చింది. దాదాపు ఏడేళ్ల తర్వాత రోజువారీ అలవెన్స్‌లో మార్పులు చేస్తూ బీసీసీఐ నిర్ణయం తీసుకుంది. ఇంతకుముందు 750 డాలర్లుగా ఉండే అలవెన్స్‌ను వెయ్యికి పెంచేసింది.

### ఐపీఎల్‌లో నేటి మ్యాచ్‌లు

ఢిల్లీ x ముంబై
ఢిల్లీ- రా.7.30

# 6,6,6,6,6
## రింకు సింగ్ ధనాధన్ ఇన్నింగ్స్



గుజరాత్ తో జరిగిన పోరులో చివరి ఓవర్‌లో ఐదు సిక్సర్లు కొట్టి కోల్‌కతాకు చిరస్మరణీయ విజయాన్ని అందించాడు రింకు సింగ్. కోల్‌కతా ఓటమి ఖరారైన తరుణంలో చివరి ఓవర్‌లో 29 పరుగులు అవసరం కాగా రింకు సింగ్ అద్భుతమే చేశాడు. అతడి జోరుతో కోల్‌కతా చివరి బాల్‌కు విజయాన్ని అందుకున్నది. చివరి ఓవర్‌లో 31 పరుగులు చేసిన రింకు సింగ్ పలు రికార్డులను తిరగరాశాడు. టీ20 క్రికెట్‌లో లాస్ట్ ఓవర్‌లో ఓ టీమ్ ఛేదించిన అత్యధిక టార్గెట్ ఇదే కావడం గమనార్హం. గతంలో దక్కన్ ఛార్జర్స్ 2009లో కోల్‌కతాపై చివరి ఓవర్‌లో 21 పరుగులు అవసరం కాగా 26 పరుగులు చేసి చివరి ఓవర్‌లో విజయాన్ని అందుకున్నది. ఆ రికార్డ్‌ను గుజరాత్‌తో మ్యాచ్ ద్వారా కోల్‌కతా ఛేదించింది. అంతే కాకుండా చివరి ఓవర్‌లో ఛేజింగ్‌లో 30కిపైగా పరుగులు చేసిన రెండో జట్టుగా కోల్‌కతా నిలిచింది. గతంలో కెంట్ టీమ్‌పై సోమర్‌సెట్ చివరి ఓవర్‌లో 34 పరుగులు చేసింది. అంతే కాకుండా చివరి రెండు ఓవర్లలో అత్యధిక పరుగులు చేసిన నాలుగో బ్యాట్స్‌మెన్స్‌గా రింకు సింగ్ నిలిచాడు. ఈ జాబితాలో జడేజా, కోహ్లి 44 పరుగులతో ఫస్ట్, సెకండ్ ప్లేస్‌లో ఉండగా 42 రన్స్‌తో రాహుల్ మూడో స్థానంలో ఉన్నాడు. 41 పరుగులతో రింకు సింగ్, విజయ్ శంకర్ నాలుగు, ఐదో స్థానాల్లో నిలిచారు. రింకు దెబ్బకు చివరి ఓవర్ వేసిన గుజరాత్ బౌలర్ యశ్ దయాల్ ఖాతాలో చెత్త రికార్డ్ చేరింది. ఐపీఎల్‌లో నాలుగు ఓవర్లు వేసి అత్యధిక పరుగులు (69 రన్స్) సమర్పించుకున్న రెండో బౌలర్‌గా నిలిచాడు. ఈ జాబితాలో బాసిల్ థంపీ 70 పరుగులతో టాప్ ప్లేస్‌లో ఉన్నాడు.

చైతన్యరథం

# 12న తెలుగుదేశం పార్టీ శంఖారావ సభను విజయవంతం చేయండి

## టీడీపీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకుడు వంచ శ్రీనివాస్ రెడ్డి



జిల్లా కేంద్రంలోని పద్మనాయక(మెయిన్) కళ్యాణ మండలంలో ఈనెల 12న భారీగా నిర్వహించనున్న తెలుగుదేశం పార్టీ"శంఖారావ సభ " విజయవంతం చేయాలని ఆ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అబ్జర్వర్ వంచ శ్రీనివాస్ రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సోమవారం పార్టీ పార్లమెంట్ కార్యాలయంలో నియోజవర్గ కో-ఆర్డినేటర్లతో కలిసి ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వంచ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడంతోపాటు నైరాశ్యంలో ఉన్న పార్టీ నాయకులు,కార్యకర్తల్లో నూతనోత్సహాన్ని నింపేందుకే ఈనెల 12న టీడీపీ శంఖారావ సభ నిర్వహిస్తున్నట్లు వివరించారు. శంఖారావ సభకు ముఖ్యఅతిథిగా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్, విశిష్ట. అతిథులుగా పార్టీ రాష్ట్ర పరిశీలకుడు కంభంపాటి రామ్మోహన్ రావు,పొలిట్ బ్యూరో సభ్యులు రావుల చంద్రశేఖర్రెడ్డి, బక్కని నర్సింహులు,అరవింద్ కుమార్ గౌడ్, పార్టీ జాతీయ అధికార ప్రతినిధులు నన్నూరి నర్సిరెడ్డి, తిరునగరి జ్యోత్స్న, నందమూరి సుహాసినితోపాటు రాష్ట్ర, జాతీయ పార్టీ నాయకులు పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకులు, రాష్ట్ర అనుబంధ సంఘాల అధ్యక్షులు, నియోజకవర్గాల కోఆర్డినేటర్లు, పార్టీముఖ్య నాయకులు పాల్గొంటారని ఆయన తెలిపారు. 12వ తేదీ ఉదయం 11.00 గంటలకు మానేరు బ్రిడ్జివద్ద గల ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం అక్కడి నుండి పద్మనాయిక కళ్యాణ మండపం వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహిస్తామన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా తెలుగుదేశం పార్టీకి కంచుకోట అని, పార్టీకి పూర్వవైభవం తేవాలనే సంకల్పంతో కరీంనగర్ సభ నుండే శంఖారావం పూరించాలనే ఉద్దేశంతో ఇక్కడ సభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ శంఖారావ సభను విజయవంతం చేసేందుకు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు,కార్యకర్తలు, నాయకులు భారీగా తరలి రావాలని శ్రీనివాస్ రెడ్డి కోరారు. ఈ సభలో టీఆర్ఎస్,బీజేపీ ఇతర పార్టీల నుండి దాదాపుగా 1000 మంది తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ కాసాని జ్ఞానేశ్వర్ గారి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరుతున్నారని శ్రీనివాసరెడ్డి తెలిపారు.ఇంకా చాలా మంది పార్టీలో చేరుటకు ఉత్సాహం చూపుతున్నారని, వారందరినీ పార్టీలో చేర్చుకుంటామన్నారు.

# ఇంటింటికి తెలుగుదేశం



కోరుట్ల నియోజకవర్గంలోని మల్లాపూర్ పట్టణంలో ఇంటింటా తెలుగుదేశం పార్టీ కార్యక్రమంలో నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ మానక ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది.ఈ సందర్భం గా మానుక ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం వస్తుందని ముఖ్యంగా చంద్రబాబు చేసిన అభివృద్ధి టిడిపికి ఎన్నో దీవెనలు అని, అలాగే తెలంగాణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీకి మళ్ళీ మంచి రోజులు వస్తున్నాయని, తిరిగి తెలుగుదేశం పార్టీ కోరుట్ల నియోజకవర్గంలోని మాజీ టిడిపి ప్రజా ప్రతినిధులు సొంతగూటికి వస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఇంటింటా తెలుగుదేశం పార్టీ కార్యక్రమంలో నియోజక వర్గంలో ఎంతో విజయవంతం అయిందని అలాగే భవిష్యత్తులో అవుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మల్లాపూర్ పట్టణ అధ్యక్షులు మల్లారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ఎండి సదుల్లా, ముత్యంపేట్ వెంకటేష్, గజ్జల రాజ గణేష్ తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్ర టిడిపి అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ఆదేశం మేరకు నాగర్ కర్నూల్ పార్లమెంట్ అచ్చంపేట నియోజకవర్గం ఇన్చార్జి డాక్టర్ టి. మోపతయ్య గారి ఆధ్వర్యంలో అచ్చంపేట నియోజకవర్గం అచ్చంపేట మండలం లోని కోరతాండ మరియు బొమ్మనపల్లి గ్రామాలలో ఇంటికి తెలుగుదేశం కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా ఇంటి ఇంటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఇంటి ఇంటికి తిరుగుతూ తెలుగుదేశం హయాంలో చేసిన అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు తెలియజేసారు



తెలుగు దేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గారి ఆదేశాల మేరకు మహబూబ్నగర్ పార్లమెంట్ అధ్యక్షులు మెట్టు కాడి శ్రీనివాస్ పర్యవేక్షణలో సోమవారం దౌల్తాబాద్ మండలం లో కొడంగల్ నియోజకవర్గ కోఆర్డినేటర్ డాక్టర్ సామల వెంకటప్రసాద్ ఆధ్వర్యంలో ఇంటింటికి తెలుగుదేశ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పలు గ్రామాలలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పార్టీ పూర్వ వైభవం కోసం పనిచేస్తామని స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారు.



నల్గొండ అసెంబ్లీ నియోజకవర్గం అఖిల పక్ష పార్టీల ఆధ్వర్యంలో రైతు సమస్యల పైన నల్గొండ కలెక్టర్ కార్యాలయం దగ్గర ధర్నా నిర్వహించడం జరిగింది. వరి ధాన్యం కోసి రోడ్డు మీద కుప్పలు పోసి ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఐకేపీ కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని వెంటనే ఐకేపీ కేంద్రాలు ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోలు చేయాలని. రైతులకు ఇచ్చిన లక్ష రూపాయల రుణమాఫీ హామీని వెంటనే అమలు పరచాలని డిమాండ్ చేశారు.



రాష్ట్ర టిడిపి అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ఆదేశం మేరకు మెదక్ నియోజకవర్గ కోఆర్డినేటర్ ఏ.కే గంగాధర్ రావు పిలుపు మేరకు మెదక్ నియోజక వర్గములోని మెదక్ మండలం లో తిమ్మానగర్ గ్రామంలో ఇంటి ఇంటికి తెలుగుదేశం కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా ఇంటి ఇంటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు.



కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలంలోని కర్కాల్ పహాడ్ గ్రామంలో ఇంటింటి తెలుగుదేశం పార్టీ కార్యక్రమం నిర్వహించారు. కల్వకుర్తి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కో ఆర్డినేటర్ అండేకార్ యదిలాల్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు రహీమ్, శ్రీనాథ్ ఇంటింటి టిడిపి కార్యక్రమంలో పాల్గొన్నారు.



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని 17 సంవత్సరాలు పరిపాలించి ప్రజలకు సుపరిపాలన అందించి, తెలంగాణ ప్రజలకు పటేల్ పట్వారీ వ్యవస్థ నుంచి విముక్తి కలిగించి తెలంగాణ అభివృద్ధికి నాంది పలికిన పార్టీ తెలుగుదేశం పార్టీ. తెలంగాణ ఏర్పడిన తర్వాత నూతన జిల్లాల ఏర్పాటులో భాగంగా మన యాదాద్రి జిల్లా ఏర్పాటుచేయడం సంతోషకరం. నూతన జిల్లా కేంద్రంలో పార్టీ కి కార్యాలయం నిర్మాణం కోసం స్థలం కేటాయించడం గురించి జిల్లా కలెక్టర్‌కి విన్నవించటం జరిగింది.